
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
40 పై
26-3-71



"[illegible]" [illegible]



తప్పక చూడండి!
జి.ఆర్ ప్రొడక్షన్స్
రహస్యం
దర్శకత్వం: బి.విఠలాచార్య
నిర్మాత: యం.కె. గంగరాజు
నిర్వహణ: డి.జగన్నాథ్
రాజకోట రహస్యం పాటల పాకెట్ పుస్తకం

ఆంధ్రసచిత్రవారపత్రిక

ఉగాది ప్రత్యేక సంచిక!

పై వారమే!

2-4-1971 తేదీగల ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఉగాది ప్రత్యేక సంచికగా వెలువడుతుంది! (26-3-1971 సంచికని ఉగాది సంచికగా వెలువరిద్దామని అనుకున్నాము కాని కొన్ని కారణాలవల్ల పయిమార్పు చెయ్యావలసి వచ్చింది!)

ఉగాది సంచికలో కొన్ని ఆకర్షణలు

★ సినిమా బాలట్ ఫలితాలు

★ వనితాలోకం వ్యాసరచన పోటీ ఫలితాలు

(పయిన చెప్పిన మార్పువల్ల ఈ సంచికలో పడవలసిన ఫలితాలు నచ్చే సంచికలో వేస్తున్నాము.)

★ సినిమా తారల వ్యాసాలు

ఇంకా ఇతర ఆకర్షణలు

సంపాదకుడు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఉత్తరాలు

ఈ ఉత్తరం వ్రాసే కాలానికి లోకసభ ఎన్నికల ఫలితాలు పూర్తిగా రాకపోయినా ధోరణిమాత్రం స్పష్టంగా ఉంది! కొత్తకాంగ్రెసు అనబడే పార్టీ ఎంతో పెద్ద విజయం సాధించింది. ఆంధ్రప్రాంతంలో ఇంచుమించు పూర్తిగా గెలిచింది.

ఈ సందర్భంలో కొన్ని విషయాలు గమనించాలి గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో నాలుగుపార్టీల కూటమి కొంత కాకపోతే కొంత నిలబడ గలిగింది ఇక మదరాసులో ద్రావిడ మున్నేట్ర కజగమ్‌ని కాదని స్వంతగా నిలబడటానికి కొత్తకాంగ్రెసు ప్రయత్నించనే లేదు కుడి కమ్యూనిస్టుపార్టీ దేశంలో అంతా కొత్తకాంగ్రెసు మీద ఆధారపడినట్లే, తమిళనాడులో కొత్తకాంగ్రెసు ద్రా. ము. క.మీద ఆధారపడింది.

ద్రా ము క వలెనే తెలంగాణా ప్రజాసమితి కూడా ప్రాంతీయాభిమానం ప్రధానమయిన విధానంగా కల పార్టీ ఎంత ఇందిరా అభిమానం ప్రకటించినా ఈ పార్టీ తమ ప్రాంతంలో ఆమె నాయకత్వాన్ని స్వీకరించిన కొత్తకాంగ్రెసుని ఎదిరించి గెలువగలిగారు. దీని అర్థాన్ని గురించి ఆలోచించవలసి ఉంటుంది ..

ఈ రెండు తీరులూ ఇలా ఉండగా కామరాజ్, మొరార్జీదేశాయి వంటి పెద్ద నాయకులు కొత్త కాంగ్రెసు వరదలో కొట్టుకు పోలేదు. వీరి వ్యక్తిగతమయిన కీర్తి నిలబడగలిగింది.

కొత్తకాంగ్రెసు ఘనవిజయం ఇంతకి మునుపు కనబడని, వినబడని విజయం కూడా కాదు. జవహర్ లాల్ నెహ్రూ వంటి వారి కిందనేకాక, కామరాజు, సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి— వీరి నాయకత్వాల కిందకూడా పెద్ద గెలుపులే అప్పటి రోజులలో వచ్చాయి. అంతేకాదు, కామరాజ్, సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి— ఈ ముగ్గురు నాయకులూ అధికారంలోకి వచ్చినప్పుడు అనుసరించిన విధానాలు కొంతకాలంగా శ్రీమతి ఇందిరాగాంధి అనుసరిస్తూ వచ్చిన విధానాలకి అంత విభిన్నమయినవి కావు తమకి వ్యతిరేకంగా ఉన్నవారిని పూర్తిగా నాశనం చెయ్యటం, తమపార్టీలోనే ఉన్నవారిని చాటుగా ఓడించటం, వ్యక్తిపూజని పెంపొందించటానికి దోహదాలు కల్పించటం, బలం ఉన్న వారందరిని మంత్రి వర్గాలలో నుంచి వెలివెయ్యటం మొదలయిన విధానాలు! పయి నాయకులందరూ నీరజాక్షులు కాకపోయినా వారు నేర్పినవిద్యమాత్రం వృథా కాలేదనిపిస్తుంది ...

ఒక చదువరి [మదరాసు]

కథలు

సాధారణంగా కాలేజిల్లో జరిగే సంఘటనలతో ప్రారంభించ బడ్డ మాయిద్దరికథ నిజంగా జరిగిన కథయే అని అనిపించకపోదు కాని ముగింపుమాత్రం ఇదీఒక కథే అని తెలియచేస్తుంది. సుఖాంతమైతే ఉబ్బ కానీ, అంతటి సంతోషం భరించడంకూడా కష్టమే!

సి యస్ వినాయక్ (చిత్తూరు)

* * *

19—2—71 పత్రికలో వడ్డ (నగ్న) దిగంబర సత్యం కథ ఒక ఆణిముత్యం. కథ చివరనున్న హోరి ధనాంధకారి అన్న స్వగతము నిజంగా నగ్న సత్యం. స్వతంత్రం వచ్చాక లక్షాధిపతులు దరిద్రులను దోచి కోటీశ్వరులైనా వాళ్ళ ధనతృష్ణ తగ్గలేదు కనీసం తమమీద ఆధారపడున్న వాళ్ళకి కూడా ఎటువంటి సహాయం చెయ్యకుండా వాళ్ళని కష్టపెడుతున్న ధనిక వర్గానికి చెప్పుదెబ్బ ఇటువంటి కథలు ప్రచురించి సమాజపు కళ్ళు తెరిపించే బాధ్యత మీమీద వుంది.

ఎస్. లలిత. [హైదరాబాదు]

ముఖచిత్రం

జ్యోతిలక్ష్మి ముఖచిత్రంతో వెలువడిన 12—3—71 సంచిక చాలా బాగుందనుటలో అతిశయోక్తి లేదు అందులో మాయిద్దరి కథ బాగుంది రచయితకు అభినందనలు. ఉత్తర లక్ష్యం

ఉత్తరాలు

సీరియల్ చాలా బాగుంది రఘుపాత్ర, అతని యొక్క మనో నిగ్రహం మరువరానివి

కుమారి చి హేమలత. (పార్వతీపురం)

సీరియల్

మీరు ప్రచురిస్తున్న మల్లెలు గులాబీలులో రోజా పాత్ర చదువుతున్నంతసేపు మీమీద, రచయితమీద, ఎంత కసిగా వుంటుందో చెప్పలేను.

ఏం! ఏదైనా కథలో ఒక చెడ్డ పాత్రను సృష్టించాలంటే, వీళ్ళకు క్రిష్టియన్ అమ్మాయిలు తప్ప, ఇంకెవరు దొరకరా ??????!!!!! ఏం క్రిష్టియన్లు అంటే, హద్దూ పద్దూ లేక, హిందూ కుర్రాళ్ళవెంట తిరిగే చవక బారు సరుకు అనుకుంటున్నారా?

చెడ్డవాళ్ళు హిందూ కన్యలలో లేరని రచయిత అభిప్రాయమా? లేక ఉండకూడదని అలడి తాపత్రయమా?

ఇలాంటి రచనలు చేసి ఇతర కమ్యూనిటీ ముందు క్రిష్టియన్ కమ్యూనిటీని బాహాటంగా కించ పరుస్తున్నారు మీ రచయిత! అలాంటి కథలను ప్రచురిస్తున్నమీరు కూడా సత్పురుషులు, ఉన్నతులు, అని అనుకోలేక పోతున్నాను.

మంచికీ మానవతకూ నిదర్శనంగా మా క్రిష్టియన్ ఆడపిల్లలు అన్ని రంగాలలో ముఖ్యంగా వైద్య, విద్యా రంగాలలో మానవాళికి గణనీయమైన సేవ చేస్తున్నారు పవిత్రతకు మారు పేరు మా ఆడపిల్లలు స్త్రీజాతి యావత్తూలో, పురుషులతో సమానంగా ఎదిగి హక్కులు - బాధ్యతలు పురుషులతోపాటుగా సమానంగా పంచుకుంటున్న వీరమహిళా రత్నాలు మా ఆడపిల్లలు, అని మీరు, మీ రచయిత గుర్తించితే మంచిది'— కాదంటే, ఇతర ఆడపిల్లలు ఎదుర్కొంటున్నట్టే, మా ఆడ పిలలు కూడా కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు! అంతే కాని. మంచివారిని పెడత్రోవలు పట్టించే రోజా వంటి అమ్మాయిలు కారు మా అమ్మాయిలు! అలాంటి ప్రచారం మీ పత్రికద్వారా సాగడం, మీకు మీ పత్రికకీ మహా దురదృష్టం.

—జె పురుషోత్తంరావు [కంకుట్ల]

ముగ్గురు మూర్ఖులు

26—2—71 పత్రికలో మహేష్‌గారు షావుకారు కథలో బంట్రోతు స్నేహితులను అరబ్బు గెరిల్లాల సంస్థ అల్‌ఫటాతో పోల్చియున్నారు కాని అరబ్బు గెరిల్లాలకు పాకిస్తానీయులకు యెలాంటి స్నేహంలేదు. సాటి ప్రజాస్వామ్య దేశ ప్రజలు (అరబ్బులు) దురాక్రమణకు గురికాగ, వారిని సమర్థించడంతో భారతప్రభుత్వం తప్పు చేయలేదు.

మహేష్‌గారు సమానదృష్టితో విమర్శించదగిన వారందరిని విమర్శించిన, ఆ విమర్శ పత్రికకు మాణిక్యముగా ప్రకాశించును. లేదా మచ్చగా యుండి పోవును.— జి. అబ్దుల్‌వహీద్ [కర్నూలు]

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం 26 3—'71
శ్రీసాధారణనామ సం॥ ఫాల్గుణమాసం॥ బ॥ అమావాస్య
సంపుటము : 64 సంచిక ; 29

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

విడి ప్రతి వెల 40 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	26 00
6 మాసముల చందా	13 00
3 మాసముల చందా	6 50

విషయానుక్రమణిక

ముఖచిత్రం నటి పద్మిని
[చిత్రకారుడు శ్రీ ఎం ఆర్. ఎస్ ప్రసాదరావు]

కథలు :


యజ్ఞసమిధలు — 17
సముద్రపు ఒడ్డున ఇసుకగూడు — 40

సీరియల్ నవలలు:

మల్లెలు-ఎర్రగులాబీలు — 24
అతని లక్ష్యం — 36

వ్యాసాలు, శీర్షికలు సినిమా:

ఉత్తరాలు—2, ఉమెన్ కార్నర్ — 5, రాజధానిలో ఎలక్ట్రానిక్ లేక విస్ఫోటాలు—8, ముగ్గురు మూర్ఖులు — 12, ఎన్నికల కార్టూన్లు—32, వారఫలం— 34, ధర్మసందేహం-48, ఒకవారం విపరీతం — 52, పద్మావళి — 54, చిత్రసమీక్ష — 55, సినిమా, — 56, సినిమా డైరీ—58, మీకు తెలుసా ?— 60, లవ్ ఇష్ — 62, పుస్తకాలు, పిచ్చాపాటీ — 63.


ఇదిగో వాటిని నిర్మూలించడానికి ఆయుధం
పేద ప్రజానీకం
అల్లర్లు
నిరుద్యోగం
దారిద్ర్యం
పంచేద్దాం! ఇందిరాగాంధీ ఇకమన మీద ఆధారపడదు!
ఈ ఓటమిని స్పోర్టింగ్‌గా తీసుకుంటాం
పాక్ సైనిక పరిపాలన
తూర్పు పాకిస్తాన్

రాజకీయ పరిశీలకుల ఊహలకి అందని మధ్యంతర ఎన్నికల ఫలితాలు!

మధ్యంతరంగా లోక్‌సభకు జరిగిన ఎన్నికఫలితాలు దేశంలో ఇతర భాగాల్లోవలెనే మన రాష్ట్రంలో కూడా అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించాయి. కాని అందరికంటే హెచ్చుగా విస్మయం చెందినవారు ఆంధ్రప్రదేశ్ అధికార కాంగ్రెస్ నాయకులు. పోలింగుకు ఐదారు రోజులు పూర్వం వరకు కూడా తమ పార్టీకి 20 లేక 22 స్థానాలకు మించి ఆంధ్రప్రాంతంలో లభ్యం కాకపోవచ్చునని వీరు అనుకొన్నారు. వచ్చిన ఫలితాలు రాజకీయ పరిశీలకుల ఊహకు కూడా అందకుండా పోయాయి.

ప్రజలు ఇంత పెద్ద ఎత్తున అధికార కాంగ్రెసు లేక శ్రీమతి ఇందిరాగాంధి పార్టీని సమర్థించడానికి కారణం, సత్వర రాజకీయార్థిక అభ్యున్నతికోసం, మార్పుకోసం ప్రజల్లో ఉన్న గాఢమైన అభిలాషని చెప్పవచ్చు. కాని ఆంధ్రప్రాంతంలో కూడా ప్రజలు శ్రీమతి గాంధిగారి పార్టీనే అత్యధికంగా సమర్థించడంటే వీరికి జవహర్లాల్ నెహ్రూ పుత్రికపైన ఉన్న ప్రగాఢమైన విశ్వాసమే కారణమని చెప్పవలసిఉంటుంది. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక విషయంలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారిదే పైచేయని వేరే చెప్ప నక్కరలేదు. వీరు ఎంపిక చేసిన అభ్యర్థుల్లో పలువురు సోషలిస్టు ఆశయాదర్శాలకు మైళ్ల దూరం లోనివారు. ఐనా వారికి వోట్లు లక్షల సంఖ్యలో పడ్డాయంటే ప్రజలకు శ్రీమతి గాంధి నాయకత్వంపట్ల ఉదంచలమైన విశ్వాసం, అంతకు మించి స్థానిక పెత్తందార్ల, సామాజిక పెద్దల పెత్తనానికి ఎదురు తిరగాలనే వారి కృతనిశ్చయం ద్యోతకమవుతున్నాయి.

ప్రజాసమితి లేకపోతే...

తెలంగాణాలో కూడా ప్రజాసమితి అవతరించి ఉండకపోతే, అధికార కాంగ్రెసుకే నూటికి 95 పాళ్లు విజయం లభించి ఉండేదనడంలో సందేహంలేదు. ప్రజాసమితి టికెట్లుపై పోటీచేసి గెలిచిన పదుగురు ఎం. పీ. ల్లో కూడా ఒక రిద్దరు మినహా అందరూ శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన్ని సమర్థించేవారే. కనుక అఖిలభారత రాజకీయాల దృష్టితో చూస్తే తెలంగాణాలో కూడా శ్రీమతి గాంధిగారిదే విజయం.

ఖైరతాబాదు, సిద్దిపేట నియోజకవర్గాల్లో రాష్ట్ర శాసనసభకు ఉప ఎన్నికలు జరిగిన వెంటనే లోక్‌సభ మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. ఈ రెండు ఉప ఎన్నికల్లోను అధికార కాంగ్రెసు ఘోరమైన పరాజయాన్ని పొందింది. బహుశా ఇందుకేనేమో తెలంగాణాలో లోక్‌సభ ఎన్నికల గూర్చి అధికార కాంగ్రెసు నాయకత్వం అంతగా పట్టించుకోలేదు. అన్నింటిలో కాకపోయినా అధికమైన స్థానాల్లో ఓటమి తథ్యమనే నమ్మకంతో రంగంలోకి దిగారీ పార్టీవారు. మొదటినుంచీ వారికి ఖమ్మం, నల్లగొండ, నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాల్లోనే విజయావకాశాలు కనిపించాయి. పైగా ఖమ్మం, నల్లగొండ, ఆదిలాబాదు జిల్లాలనుంచి ఇద్దరేసి మంత్రివర్గంలో నున్నారు. ఈ మంత్రులు కూడా తమ జిల్లాలు ప్రజాసమితి హస్తగతం కాకుండా ఉండాలనే కృత నిశ్చయంతో పని చేశారు. ప్రజా సమితి నాయకత్వం కూడా ఈ జిల్లాల్లో విజయం తమ ప్రతిష్ఠకు సంబంధించిందిగా భావించి తమ ప్రచారాన్ని అక్కడ కేంద్రీకరించారు. ఖమ్మం, మిర్యాలగూడా, ఆదిలాబాదు స్థానాల్లో ప్రజాసమితి అపజయం చెందినప్పటికీ, సమితి అభ్యర్థులకు వోట్లు బాగా వచ్చాయి. పదివేలనుంచి ఇరవై వేల వోట్ల తేడాతోనే వోడిపోయారు. ప్రత్యేక రాష్ట్రవాదుల్లో అనైక్యత లేకపోయినట్లయితే మరో రెండు స్థానాలనైనా గెలుచుకోగలిగేవారు. ఐతే కాంగ్రెసువాదులు ఆత్మ విశ్వాసంతో, సాధారణంగా అధికారపార్టీకి ఉన్న అన్ని హంగులను శ్రద్ధ సక్తులతో సమీకరించి పోటీ చేసినట్లయితే మరో రెండు మూడు స్థానాలను, మెదక్, మహబూబు నగర్, సికిందరాబాదులాంటివి గెలుచుకోగలిగేవారు. ఆయా అభ్యర్థులు ఈ నియోజకవర్గాలలో పొందిన వోట్లనుబట్టి ఈ విషయం స్పష్టమవుతున్నది.


ఓడినవోట్లు కూడా ప్రజాసమితి బలం

ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మకు 1,37,830 వోట్లు వస్తే, ప్రజాసమితి అభ్యర్థి చేకూరి కాశయ్యగారికి 1,21,369 వోట్లు వచ్చాయి. ఆదిలాబాదులో కాంగ్రెసు అభ్యర్థి గంగారెడ్డిగారికి 1,51,482 వోట్లు వస్తే ప్రజాసమితి అభ్యర్థి కిషన్‌రావుగారికి 1,36,532 మంది తమ వోట్లను వేశారు. మిర్యాలగూడాలో గెలిచిన మార్క్సిస్టు కమ్యూనిస్టు భీంరెడ్డి నరసింహారెడ్డిగారికిని ప్రజాసమితి అభ్యర్థి జితేంద్రరెడ్డికిని వోట్ల తేడా సుమారు 15,000 మాత్రమే.

ఇక సికిందరాబాదులో ప్రజాసమితి అభ్యర్థి ఎం. ఎం. హాషింగారు 98,626 వోట్లు పొందారు. వోడిపోయిన కాంగ్రెసు అభ్యర్థి లక్ష్మీనారాయణ



శ్రీ కొత్త రఘురామయ్య



శ్రీ చెన్నారెడ్డి



శ్రీ కరుణానిధి



శ్రీమతి ఇందిరాగాంధి



శ్రీ బ్రహ్మానందరెడ్డి



శ్రీ జగ్‌జీవన్‌రాం

యాదవ్‌గారు 74,977 వోట్లు పొందారు. నల్లగొండలో విజయం పొందిన ప్రజాసమితి అభ్యర్థి కె. రామకృష్ణారెడ్డిగారికి 1,11,706 వోట్లు వస్తే, వోడిపోయిన కాంగ్రెసు అభ్యర్థి వి. నరసింహారెడ్డిగారికి 1,06,306 వోట్లు వచ్చాయి. మహబూబ్‌నగర్‌లో ప్రజాసమితి అభ్యర్థి రాజా రామేశ్వరరావుగారికి 1,27,949 వోట్లు వస్తే, కాంగ్రెసు అభ్యర్థి డి. కె. సత్యారెడ్డిగారికి 1,10,459 వోట్లు వచ్చాయి. కరీంనగర్‌లో గెలిచిన ప్రజాసమితి అభ్యర్థి ఎం. సత్యనారాయణ గారికి 1,19,869 వోట్లురాగా, కాంగ్రెసు అభ్యర్థి వి. జగపతిరావుగారికి 1,09,848 వోట్లు వచ్చాయి.

నిజామాబాదులో కాంగ్రెసు అభ్యర్థి కె. రామగోపాలరెడ్డిగారు ప్రజాసమితిపై దాదాపు 60,000 వోట్లు ఆధిక్యతతో గెలిచిన మాట నిజం. కాని నరసంగలు, సిద్దిపేట, మెదక్, పెద్దపల్లిలాంటి నియోజకవర్గాల్లో ప్రజాసమితి అభ్యర్థులు 50,000 మంచి లక్ష వోట్లదాకా ఆధిక్యత పొంది గెలిచారు.

తెలంగాణాలో కనీసం ఐదుస్థానాలు గెలుచుకుంటామని అధికార కాంగ్రెసు నాయకులు ఎన్నికలకు ముందు చెప్పారు. కాని వారికి మూడుమాత్రమే దక్కాయి. ఐతే మిర్యాలగూడెంనుంచి గెలిచిన నరసింహారెడ్డిగారు కూడా ప్రత్యేక రాష్ట్ర యేర్పాటుకు బద్ధ వ్యతిరేకులు.

వేర్పాటు వినాదానికి బలం

లోక్‌సభకు జరుగుతున్న ఎన్నికల్లో విజయం పొందకపోతే ప్రజాసమితి దుకాణానికి తాళం వేస్తామని సమితి అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డిగారు ఎన్నికలకు ముందు ప్రకటించారు. ఆయన చెప్పినట్లుగా సమితి తెలంగాణా ప్రాంతంలోనున్నమొత్తం 14 లోక్‌సభ స్థానాల్లో పదింటిని గెలుచుకున్నారు. ఇది వేర్పాటు వినాదానికి బలాన్ని చేకూర్చిన మాట నిజమే. కాని ఈ ఎన్నికల ఫలితా లాధారంగా తెలంగాణా ప్రజలు అత్యధికంగా ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నారనడానికి వీల్లేదు. తెలంగాణాలోని 14 పార్లమెంటరీ నియోజక వర్గాల్లోను మొత్తం సంభైలక్షలకుపైగా వోట్లు వేశారు. ఈ వోట్లలో ఒక లక్ష రద్దయిన వోట్లు ఉన్నాయి. మిగతా 39 లక్షల్లో ప్రజాసమితి గెలుచుకున్నవి దాదాపు 19 లక్షలు మాత్రమే. మిగతా 20 లక్షల వోట్లు ప్రత్యేక రాష్ట్రాన్ని వ్యతిరేకించేవారివే.

అంకెల ఆధారంగా ఈ విధంగా వాదించడం ప్రత్యేక రాష్ట్రం కోరేవారికి ఆగ్రహం కలిగించవచ్చును. ప్రజాసమితికి ప్రభుత్వ అంగబలం అధికార పార్టీకి కల అర్థబలం, ప్రతిష్ఠ ఉండి ఉంటే ప్రజాసమితి ఇంకా హెచ్చు స్థానాలను, వోట్లను పొందేదని చెప్పడం సబబే. ఐతే అధికార పార్టీ మరింత చైతన్యాన్ని కనపరచి ఉంటే అది కూడా హెచ్చు వోట్లను పొందగలిగేది. ఏమైనా తెలంగాణాలో విశాలాంధ్ర రాజకీయ నాయకత్వం పట్ల ఎంత అసంతృప్తి ఉందో, రాష్ట్రసమైక్యత విచ్ఛిత్తి పట్ల వ్యతిరేకత కూడా అంతే ఉందని చెప్పడమే ఈ వివరణ ఉద్దేశం.

ఈ సంచిక ముద్రణకి వెళ్లే సమయానికి లోక్‌సభలో పార్టీల బలాబలాలు ఈ కిందివిధంగా ఉన్నాయి: (మొత్తం 518 స్థానాలకి 515 స్థానాలలో వోట్లలెక్కింపుపూర్తయింది)

కొత్తకాంగ్రెస్	—	350
సంస్థాకాంగ్రెస్	—	16
స్వతంత్ర	—	8
జనసంఘం	—	22
ఎస్. ఎస్. పి.	—	3
ద్రా. ము. క.	—	23
సి. పి. ఐ.	—	23
సి. పి. ఎం.	—	25
పి. ఎస్. పి.	—	2
తె. ప్ర. స.	—	10
ఇతర పార్టీలు	—	22
ఇండిపెండెంట్లు	—	11

ఆంధ్రప్రదేశం భవిష్యత్తు

ఏమైనా ఆంధ్రప్రదేశ్ భవితవ్యం ఈ లోకసభ మధ్యంతర ఎన్నికల ద్వారా తమ తండ్రిగారి వలె ఎదురులేని రాజకీయ ప్రాబల్యాన్ని ప్రతిష్ఠను నేతృత్వాన్ని ప్రతిష్ఠించుకున్న శ్రీమతి గాంధీ మైన ఆధారపడి ఉంది. రాజకీయాలను తొలగిస్తే, తెలంగాణా సమస్య ప్రధానంగా ఆర్థిక అభ్యున్నతికి చెందినది. ఈ సమస్య దేశానికంతటికీ చెందినదే కాని తెలంగాణాలాంటి ప్రాంతాలను చారిత్రకమైన కారణాల మూలంగా ప్రత్యేకంగా చెందియుట్టది. ఐతే ఆర్థిక సమస్యలను రాజకీయాల నుంచి విడదీయడం ప్రజాస్వామిక వ్యవస్థలో ఎల్లప్పుడూ సాధ్యమైన పనికాదు. తెలంగాణా ప్రజల మనస్సుల్లోని అనుమానాలు తొలగించి విశ్వాసాన్ని కలిగించేటటువంటి రాజకీయమైన ఏర్పాట్లను కూడా, ఆర్థిక సహాయంతో పాటు కలిగించడమే సరియైన పరిష్కార మార్గం. ఈ బాధ్యతను శ్రీమతి గాంధిగారే వహించగలరు.

— వి. నాగేశ్వరరావు ●

■ పరీక్షలక్కొం చెంయొంటి కొంతకాలటి విద్యార్థు లకు [విద్యార్థినులక్కూడా] గుబులు బయల్దేరి చదువుమీదో రకమ్మైన వెఱ్ఱి ఆపేక్ష ప్రారంభమై దాంతో హోరాహోరీ చదువు ఆరంభించి కొట్టు మిట్టులాడి పోతారు. వారు పట్టిన నోమేపట్టిన దేశనాయకులకీ ఎన్నికలముందు దేశంమీద, దేశ సేవమీద మమకారం ముంచుకొచ్చేస్తుండి. దేశ విపరీతాలమీదా, అనర్థాలమీదా ఎనలేని విచారం సంతాపం, తాపం కలిగి దేశం మీద భక్తి, మక్కువ ఆశ, ఆరాటం, పెరిగిపోతూంటాయి.

ఐదేళ్ళకోసారొచ్చే యీ సంబరం, పండగ యీనాడు కాస్త పెందరాలే వచ్చింది

ఏమాత్రం నాది మోప తావిచ్చినా పాండవులు అచోటునుంచి విచ్చేటుకయినా అల్లుకుపోతారన్న భయంతో, నమ్మకంతో అసలా సూది మోపే స్థలాన్నే యివ్వేది లేదన్నాడు దుర్యోధనుడు.

దేశనాయకులు నడుం బిగించారు కాస్సేపాలో చించి, దాపేం చేయదల్చుకున్నదీ చెప్పే పక్షతివల్ల కష నిష్ఠూరాలు న్నాయని, అంతకన్నా అవతలి వాళ్ళెంత దుర్మార్గులో, వారివల్ల ప్రజాస్వామ్యానికి ఎంత కీడో ఎలుగెత్తి చాటింపు వేయడమే సర్వత్రా శ్రేయస్కరమని గ్రహించారు.

కైసేశవాతా అనుకున్నారు

జండాలు తీసుకు రంగంలో దూకేరు ఆ జెండాల మాస్ట్రలు విజృంభించాయి. వాటి చాటున కొన్ని కత్తులూ తుపాకులూ కూడా చోటు చేసుకున్నాయి.


హత్యా ప్రయత్నాలారంభ మయ్యింది.

జాంగ్రా (హర్యానాలో) ప్రదేశ్ కాంగ్రెసు వైస్ ప్రెసిడెంటు ... జయానంద చటోపాధ్యాయ ... ఎవరో అయన్ను ... సచ్చినట్టి ... ఎందులోకి యీడ్చుకు ... ఆయన పేక కత్తిరించి చంపి, పారి పోయారట

... దోడా నియోజక వర్గంలో నిలబడు ... కాంగ్రెసు వ్యక్తిని బలపరుస్తూ తన పేపరో ... సంపాదకాన్ని ఆరకం రాతం, ... జనసంఘం ప్రేరేపించిందట ... సంపాదకుడు మిస్టర్ విఁయ్ వాటిని లక్ష్య పెట్టకేదట ... ఆయన్నెవరో కత్తితో పొడిచి పారిపోయారట

సెయింట్ థామస్ మవుంటు [మద్రాసు]లో డి యం కే కు చెందిన వ్యక్తిని ఎవరో పట్టుకుని పొడిచి చంపేసేట పాత కాంగ్రెసు తరపున ప్రచారం చేస్తూ ... తిరుగుతున్న శివాజి గణేశన్ తనను డి యం కె వారు చంపడానికి కనీసం మూడు సార్లయినా తీవ్రంగా ప్రయత్నించారని ప్రకటించారట.

ఎర్లాకుళం [తిరునల్వేలి]లో పాతకాంగ్రెసు, డి యం కె తగువులాటలో ... హత్య చేసారట ... అనేచోట పత్రికావిలేఖరుల ... పాతకాంగ్రెసు వారు హరిజనులమీద ... హరిజన వోటులాపితే కొత్త కాంగ్రెసు ... ఓడిపోతుందని గ్రహిం ... కాంగ్రెసు వారు బెనిఫూరులో హరిజనులనా



పోలింగు బూతువద్దకు రమ్మంటే కాంగ్రెస్ ... లో ఆగక, బ్యాలట్ పెట్టెలు ఎత్తుకుపోవాలసిద



ప్రయత్నించారట. అక్ష్మన్ పాకలో కొత్తకాంగ్రెసుకూ, పాతకాంగ్రెసుకు తీవ్రంగా దెబ్బలాట జరిగిందట. పాతకాంగ్రెసువారు వో నాలుగు రిక్షాలకు నిప్పెట్టారట ఔరంగాబాదులో కూడా హరిజనులను వీరు వోటువెయ్యనివ్వలేదట

పాటియాలలో పాటియాల మహారాజాగారు, మహారాణిగారు ముఖ్యమయిన విషయం చర్చకు, తేనీటి విందుకు వో 500 మందికి స్వయంగా ఆహ్వానాలు పంపితే కేవలం 70 మందే హాజరయ్యారట. విందయ్యాక—మహారాణిగారు సిండికేట్ తరపున నిలబడుతున్నారని వారికి వోటు వేసి అంతా గెలిపించాలని కోరుతూ అందుకు సంబంధించిన పత్రాల మీద సంతకం చేయమని అడిగితే, వచ్చి టీ తాగిన 70 మందిలో 50 మంది సంతకాలు చేయకుండానే వెళ్ళిపోయారట

గుడికాడు అనే గ్రామంలో డి యం కె తరపున ప్రచారం చేస్తున్న కన్నయ్య అనే బియ్యే విద్యార్థిని సిండికేటువారు తలమీద బలంగా బాది, చంపేశారట వేదారణ్యం నియోజక వర్గంలో ప్రచారం చేస్తున్న డి యం కె. వ్యక్తి కాళిముత్తును పట్టుకుని, అతని నోరు విప్పదీసి, నోటో విషం కూరి మరీ చంపారట సిండికేటువారు. ఎన్నికల ప్రచారం చేస్తూ తిరుగుతున్న శివసేన చీఫ్ బాల్ ధాక్రే మీదెవరో సత్రుసి కత్తి విసిరారట

* * *

మద్రాసులో డి కె పార్టీ నిర్మాత పెరియార్ వో గొడవ తెచ్చిపెట్టారు సేలంలో ఆయన శ్రీరామచంద్రుణ్ణి చెప్పెట్టి కొట్టడంతో ఆదెబ్బ డి యం. కె ఎన్నికలకు తగిలింది డి యం కె లోనూ దైవభక్తులున్నారు వారు దేవుణ్ణి యం జి ఆర్ తో సమానంగా పూజిస్తారు వారికోపం వచ్చింది. అటువంటి లకా డి యం కె మీద కోపం వచ్చింది ఈ అదును పాత కాంగ్రెసువారూ, జనసంఘంవారూ చక్కగా వుపయోగించుకున్నారు నువ్వుగాకపితే మా అప్ప నన్ను తిట్టింది అన్న తోడేలు, గొఱ్ఱెపిల్ల కథ, నీతి బయటకి వచ్చింది శ్రీరాముణ్ణి చెప్పుతో కొట్టి, అనేక దేవుళ్ళను నగ్నంగా వూరేగించిన పెరియార్కూ తమిళనాడు ముఖ్యమంత్రి, డి యం కె. పార్టీ ప్రెసిడెంటు కరుణానిధికి సన్నిహిత సంబంధం వున్నదన్నారు. కరుణానిధికి, ఇందిరా గాంధికి పార్టీ స్నేహాలున్నట్లు, జగద్విదితమే అన్నారు కనుక ఆ పార్టీల జట్టు అంతా దైవదూషణ చేసినట్లే అన్నారు కనుక మీ వోటు మాది అన్నారు ఆస్తికులు దైవదూషణ విన్నాక బాధ పడ్డారు

... [డి యం కె ను మద్రాసు రాష్ట్రం నుంచి తొలగిస్తే ...] ... ప్రచారం ... దొరికింది

సేలం వూరేగింపు బొమ్మలు వేసిన ... పత్రిక తుగ్లక్ ... మద్రాసు ప్రభుత్వం ... దాంతో ... సంపాదకుడు ... ఆ పత్రికా సంపాదకుడు, ... [రామస్వామి] ... దేశం మూల మూలలా ... పోయింది. వూరేగింపు

ఎలెక్షానిక్స్

జరగ్గా లేంది, ఆ బొమ్మలు అచ్చు వేసిన తన పుస్తకాన్ని తమిళ ప్రభుత్వం పట్టుకోడం చోద్యం అన్నారు వా. ఆనక ఆయన ముఖ్యమంత్రి కరుణానిధిని విమర్శించి మద్రాసు రాష్ట్రంలో డి యం కె రాకూడదన్నారు. జనసంఘం మీటింగులో ఢిల్లీలో మాట్లాడుతూ ఆయన ఇందిరాగాంధి ప్రభుత్వం తనకేమీ నచ్చలేదని ఆవిడను ఆ కుర్చీలోంచి దింపాలని స్పష్టపరిచారు.

మద్రాసులో తుఫానొస్తే ఆగాలి బెంగుళూరుని పాడు చేస్తుంది బెంగళూరులోనూ అలజడి ప్రారంభమయ్యింది పెరియార్ శ్రీరాముణ్ణి చెప్పుతో కొడుతున్న బొమ్మను చిత్రించి జనసంఘంవారు ప్రజలకు నచ్చచెప్పారు. ఇట్టి పార్టీకి, ఆ పార్టీతో చేరిన పార్టీకి కూడా మీ పవిత్రమైన వోటు అని ఎద్దేవా చేశారు. బెంగళూరూ అట్టులా వుడికింది. ఇందిరాగాంధి తంతే మీ బాగు లేదనుకున్నారు కొందరు ధనికులంతా అంతకుముందే ఇందిరాగాంధి మాటలకు భయపడి జనసంఘం చాటుకు వెళ్ళి పోయారు.

నాకు ధనికులతోనూ చదువుకున్నవారితోనూ పని లేదు. నాకు బీద ప్రజలే ముఖ్యం అని బెంగుళూరు నుంచి పార్లమెంటుకు పోటీ చేస్తున్న కె. హనుమంతయ్య అనడంతో పరిస్థితి మరింతవారింది జనసంఘం తరపున గోపాలకృష్ణ ఆడిగ [వో దానేజి ప్రిన్సిపాలు] ను నిలబెట్టారు. అంతా జనసంఘం అంటే మోజు పడ్డారు బెంగుళూరులో గాంధినగరం, శ్రీరామపురం, శేషాద్రిపురం, జయనగర్, బసవంగుడి వగైరాలంతా జనసంఘమేమనసంఘమన్నాయి కంటోన్మెంటులో ముస్లిమ్ లీగు తరపున నిలబడిన వ్యక్తికి ఓటు వేయమని ప్రింటు వేసిన పోస్టరులో వోసక్కా అన్నాదురై ఫోటో వేశారు దాంతో కొందరు వోటర్లు తికమక పడ్డారు గెలుపు ఆడిగకా హనుమంతయ్యకా అన్న విషయం ఒజ్యోస్లో ఎవరూ కరారుగా అనుకోడం మానేశారు అంతా ప్రాపిరి బిగపట్టారు

తాను గెలుస్తానో లేదో అన్న అనుమానపు ముక్కల్లోంచి లేదో అన్న పదాన్ని పొంతం తీసివేయు దానికి తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి తాను నిలబడ్డ సైదాపేట నియోజక వర్గంలో తనకు వోటు వేసే వో పదివేల మంది పౌరులను వలస తెచ్చి అక్కడ వోటరు మహాశయులుగా ఎవరో చేయించి ఎసక్కనిమేలే వెంటిదాన్ అన్నారట

దేశం ఎన్నికల జాతరయిపోయె.
ఇక జాతకాలు తేలాలి

శ్రీకృష్ణునికన్నా ధృతరాష్ట్రుడు గొప్ప పొలిటీషియన్ కనుకనే ఆయన సంజయుణ్ణి పిలిచి కొట్లాడుకొడనికి కూడివున్న మామావాళ్ళా, పాండవులూ ఏం చేస్తున్నారు అనడిగాడు

ఆలాంటికిద రివిగాదా నమ్మకముంది.
ఆ సమీక్షమూ వుంది.
లవ పోలీస్

—పొలాటుడు



పుష్కలమైన పంటలకు ఫాక్టమ్‌ఫాస్

అన్ని రకముల భూములకు, పైర్లకు, అనుకూలమై తన ఆధిక్యతను నిరూపించుకున్న, అద్భుత సంకీర్ణ ఎరువు. దక్షిణ ప్రాంత రాష్ట్రముల రైతులు విరివిగా వాడు ఎరువు. భారత దేశంలో రసాయన ఎరువుల ఉత్పత్తికే పునాది వేసిన బ్రహ్మాండమైన ప్రప్రథమ ఫాక్ట్ ఎరువుల ఫాక్టరీ ప్రతిష్ఠను చాటే ఎరువు.

వరి పైరుకు శిఫారసు చేయబడ్డ ఎరువుల మోతాదులు. ఎకరాకు కిలోగ్రాములలో

	ఫాక్టమ్‌ఫాస్ 16 · 20	మ్యూరియేట్ అఫ్ పొటాష్	యూరియా
వరి:			
(ఎ) అధిక దిగుబడినిచ్చే రకాలు	180	50	58
(బి) దేశవాళీ రకాలు	135	26	12

ఫాక్ట్ కర్షక బంధు

ది ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కూర్ లిమిటెడ్, ఉద్యోగమండల్ - కేరళ

ఆంధ్రప్రదేశ్ ఏరియా ఆఫీసు. షాపూర్‌వాడి, హైదరాబాద్ - 4

ప్రాంతీయ కార్యాలయాలు:- నిజామాబాద్, వరంగల్, కర్నూలు వెల్లూరు

aries. EKM FT 152.71


ఏరియా ఆఫీసు.

5—4—5 & 6, వదం విల్లా, జవహర్‌లాల్ నెహ్రూ రోడ్, అబిడ్ సర్కిల్, హైదరాబాద్—1. (ఏ.పి.)

ముగ్గురు మూర్ఖులు

ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి!

మహేష్



[గతసంచిక తరువాయి]

'నువ్వు యెవరు ?'

'కంట్రాక్టరును!

'బహదూర్‌సింగ్ మరణానికి నీకు సంబంధం యేమిటి ?'

'బస్సులోనుంచి బహదూర్‌సింగ్ పడిపోయిన రోడ్డు నేనే వేయించాను.'

'అంతమాత్రాన బహదూర్‌సింగ్ మరణానికి నువ్వు కారణం యెలాగ కాగలవు?'

'ఇక్కడ మీరు ఒకవిషయాన్ని ఆలోచించాలి. నడుస్తున్న రైళ్ళలో నుంచి కూడా బహదూర్‌సింగ్ యెన్నోసార్లు దూకి పారిపోయాడు' అని మధ్యప్రదేశ్ ప్రభుత్వం తమకు తెలియజేసిందికదా! 'అటువంటి బహదూర్‌సింగ్ నడుస్తున్న బస్సులోనికి యెక్కలేక పడిపోయాడు' అంటే దానికి కారణం యేమిటి ?

బస్సు యెంతవేగంగా వెడుతున్నా కూడా బహదూర్‌సింగ్ బస్సు యెక్కనూగలడు; దిగనూగలడు. అందుచేత బహదూర్‌సింగ్ బస్సులోనుంచి పడిపోవడానికి కారణం ఆరోడ్డేకాని బస్సువేగం యెంతమాత్రం కాదు కాబట్టి, బస్సుకండక్టరుకు, డ్రైవరుకూ బహదూర్‌సింగ్ మరణంతో సంబంధంలేదు.

బహదూర్‌సింగ్ సరిగ్గా బస్సు తాలూకు ఊసను పట్టుకొని, లోపలకు రావడానికి ప్రయత్నించే సమయంలో బస్సు చక్రం ఒకటి రోడ్డుమీద ఉన్న గుంటలోపడింది. దానితో బస్సుకు పెద్ద కుదుపు కలిగింది. బహదూర్‌సింగ్ ఆ కుదుపుకు తట్టుకోలేక క్రిందకు పడిపోయాడు, చనిపోయాడు. అంతటికుదుపు కలగడానికి కారణం ఆరోడ్డుమీదఉన్న గుంటలే' అని మీకు నేను వేరే చెప్పవలసిన అవసరం లేదు.

పొడవునా గుంటలతో రోడ్డు అంత అధ్వాన్నంగా ఉండడానికి ఆరోడ్డు కంట్రాక్టుచేసి వేయించిన నేనే కారణం. అందుచేత బహదూర్‌సింగ్ మరణానికి నేను తప్ప మరొకరు యెంతమాత్రం కారణం కాదు. ఈ విషయాన్ని మీరు ఆలోచించి బహదూర్ సింగ్‌ను చంపినవారికి యిస్తామని ప్రకటించిన లక్షరూపాయల బహుమానాన్ని నాకే యిప్పించవలసినదిగా కోరుతున్నాను' అన్నాడు కంట్రాక్టరు.

'సరే నీ విషయంకూడా ఆలోచిస్తాము' అని ఆఫీసరు చెప్పగానే కంట్రాక్టరు వెళ్ళిపోయాడు. ఇంకో వ్యక్తి లోపలకు వచ్చాడు.

'నువ్వుయెవరు?' అని ప్రశ్నించాడు ఆఫీసరు.

'నేను దవట ప్రదేశ్ మంత్రిగారి బంట్రోతును'

'ఏం పనిమీద వచ్చావు?'

'మంత్రిగారు మిమ్మల్ని చూడడానికి వచ్చారు. కారులో ఉన్నారు.'

'లోపలకు రమ్మనమను'

'మంత్రి గదిలోపలకు రాగానే ఆఫీసరు నమస్కారం చేశాడు. మంత్రికూడా తిరిగి నమస్కారం చేశాడు.

'బహదూర్‌సింగ్ మరణానికి కారణం యెవరో నిర్ణయించేటందుకు నేను ప్రస్తుతం విచారణ—చేస్తున్నాను' అన్నాడు ఆఫీసరు

'నేనూ ఆ పనిమీదనే వచ్చాను.

'హో! అలాగా ? ఇందులో మీరు చెప్పవలసినది యేమైనా ఉన్నదా ?

'చెప్పడానికి యేముంది? అసలు బహదూర్‌సింగ్ మరణానికి నేనే కారణం.'

'ఎలాగ?'

'బస్సు కండక్టరు, డ్రైవరు. రోడ్డు కంట్రాక్టరు యీ ముగ్గురుకూడా. బహ

దూర్‌సింగ్ మరణానికి తామే కారణమని చెప్పినట్లు తెలిసింది’

‘అవును. తమ నిర్లక్ష్యంవల్లనే బహదూర్‌సింగ్ మరణించాడు. అందుచేత సదరు లక్షరూపాయల బహుమానం తమకే వస్తుంది’ అని ముగ్గురూ యెవరికివారే చెప్పారు.’

‘ఆ! వాళ్ల నిర్లక్ష్యమే బహదూర్ సింగ్ మరణానికి కారణం అని చెప్పారు కదా! వాళ్ళు అంత నిర్లక్ష్యంగా ఉండడానికి కారణం యేమిటో ఆలోచించండి.’

ఆఫీసరు రెండు నిముషాలపాటు ఆలోచించాడు కాని సరియైన కారణం యేమీ అతనికి బోధపడలేదు. ‘నాకు తెలియడం లేదు’ అన్నాడు ఆఫీసరు ఓడిపోయినట్లుగా.

‘అయితే, నేను చెబుతాను వినండి’ అని అంటూ మంత్రి చెప్పడం ప్రారంభించాడు.

‘పరిపాలన బాగ ఉంటే, దానికి కారణం మేమే’ అని మంత్రులందరూ చెబుతారు దానిని అందరూ అంగీకరిస్తారు కూడాను. అలాగే బస్సు కండక్టర్లు, డ్రైవర్లు, కంట్రాక్టర్లు మొదలైనవారు నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తుంటే దానికి కారణం యెవరు?

ఇలాగ చెప్పడంలో, మంత్రి ప్రతి కండక్టరువద్ద, డ్రైవరువద్ద కూర్చొని వాళ్ల ప్రవర్తనను తనిఖీ చెయ్యాలని నా అభిప్రాయం కాదు; కనీసం అప్పుడప్పుడయినా, ఈ డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికుల విషయంలో యెలాగ

ముగ్గురు మూర్ఖులు

ప్రవర్తిస్తున్నారు అనేవిషయాన్ని గురించి మంత్రులమయిన మేము ఆలోచించాలి కదా! కాని అటువంటి ‘చిన్న’ విషయాలను ఆలోచించడంలో మేము కాలాన్ని వ్యర్థం చేస్తున్నామా?’

‘మంత్రులమయిన మేము అప్పుడప్పుడు యీ కార్మికుల సభలో ఉపన్యసిస్తుంటాం.’ మనకు యేరంగు సోషలిజం ఉండాలి? పశ్చిమ ఆసియాలో యుద్ధానికి కారణం యేమిటి? అనే పెద్దవిషయాలను గురించే వారికి ఉపన్యసిస్తాం కాని ‘ప్రయాణికులయెడల మీరు శ్రద్ధ వహించాలి’ అని యెప్పుడైనా మాటవరసకు కూడా చెప్పలేదు. అప్పుడప్పుడైనా, ప్రయాణికుల విషయంలో చెబుతున్నట్లయితే, యీ డ్రైవర్లు, కండక్టరు యింత నిర్లక్ష్యంగా ప్రవర్తించేవారా?

డ్రైవరు, కండక్టరు చూపిన నిర్లక్ష్యంవల్ల బహదూర్‌సింగ్ చనిపోయాడు కదా! డ్రైవరు, కండక్టరుల యొక్క నిర్లక్ష్యానికి మంత్రినైన నేనే కారణం కాబట్టి బహదూర్‌సింగ్‌ను చంపినందుకుగాను రావలసిన లక్షరూపాయల బహుమానం నాకే రావలసిఉంది’ అన్నాడు మంత్రి.

‘అయితే మరి, కంట్రాక్టరు మాట యేమిటో’ అని ప్రశ్నించాడు ఆఫీసరు.

‘దానికికూడా నేనే కారణం. పోయిన యెన్నికలకు ముందు ఆ కంట్రాక్టరు రోడ్డు వేయిస్తున్నాడు. ఎన్నికలు దగ్గర పడుతున్నకొద్దీ నాకు డబ్బు అవసరం యెక్కువ అయింది. కంట్రాక్టరును డబ్బు అడిగాను. ‘ఆ రోడ్డు యింకా పూర్తి కాలేదు. అది పూర్తికాగానే, ఆ బిల్లు డబ్బులోనుంచే మీకు డబ్బు యివ్వాలి అంతవరకూ నావద్ద డబ్బు ఉండదు’ అని కంట్రాక్టరు చెప్పాడు. ‘అయితే ముందు బిల్లు డబ్బు వసూలుచేసుకో. తరువాత రోడ్డు విషయం చూసుకోవచ్చును. అని రోడ్డు పూర్తిగా వెయ్యకుండానే అతని రోడ్డుబిల్లు డబ్బు అతనికి వచ్చేలాగున చేశాను. రోడ్డుబిల్లు డబ్బు వచ్చివేసిన తరువాత అతను రోడ్డు విషయం పట్టించుకోలేదు. ఆరోడ్డు అంత అధ్వాన్నంగా ఉండడానికి యిదేకారణం. అందుచేత రోడ్డు గతుకులవల్ల యేర్పడిన కుదుపుకుకూడా నేనే కారణం కాబట్టి సదరు లక్షరూపాయల బహుమానం తప్పకుండా నాకేరావాలి’ అన్నాడు మంత్రి.


‘సరే, మీ విషయం’ అని ఆఫీసరు యేదో అనబోతుండగా, ‘మంత్రిగారికి జై’ ‘పెజాస్వామ్యం వర్ధిల్లాలి’ అని నినాదాలు యిస్తూ కొంతమంది జనం ఆఫీసరు వద్దకు సరాసరిగా వచ్చివేశారు.

‘ఎవరు మీరు? అని ప్రశ్నించాడు ఆఫీసరు.

‘మేం చవటాపురం నాయకులం’ అని జవాబుయిచ్చాడు ఆజనంలో ఒకడు.

‘మీరు వచ్చినపని యేమిటి?’

‘బహదూర్ సింగ్‌ను చంపినందుకు వచ్చే లక్షరూపాయల బహుమానం మాకే రావాలి’



'బహదూర్ సింగ్' మరణానికి మీకు సంబంధం యేమిటి?' అని ఆఫీసరు ప్రశ్నించగా 'ఆ వచ్చినవారిలో' ఒకడు చెప్పడం ప్రారంభించాడు.

"'కండక్టరు' డ్రైవరు నిర్లక్ష్యంగా ప్రవర్తించడానికి తన నిర్లక్ష్యమే కారణం' అని మంత్రిగారు అన్నారుకదా! ఇంత నిర్లక్ష్యంగల వ్యక్తి అసలు యెన్నికలో గెలవడానికి కారణం యేమిటో ఆలోచించండి.

ఈ మంత్రిగారు యీ నియోజకవర్గం నుంచే పోటీచేసి గెలిచారు. 'ఆయన చాలా

నిర్లక్ష్యంగల వ్యక్తి, ప్రజలగురించి యేమీ పట్టించుకోనడు. అందుచేత యితనికి ఓట్లు వెయ్యకూడదు' అని ప్రజలు మొదట్లో అనుకొన్నారు.

అప్పుడు యీాయన మాకు కబురు పంపించి. తనకోసం మమ్మల్ని 'వర్కు' చెయ్యమన్నారు 'డబ్బుతో పని జరిగే 'ఐకాస్లు' వోట్లు మేము చూసుకొంటాం,

ముగ్గురు మూర్ఖులు

మిగిలిన వోట్ల సంగతి మీరు చూడండి. ఏ విషయంలోను మీరు వెనుకకు జంకవద్దు' అని యీాయన గట్టిగా మాలో చెప్పారు.

దానితో మేము గుడిశ, గుడిశకు వెళ్లి మంత్రిగారి నిమిత్తం ప్రచారంచేశాం.

'మంత్రిగారికి వోట్లు వెయ్యకపోతే ఆడాళ్లకు మానాం, మగాళ్లకు ప్రాణాలు దక్కవు' అని గట్టిగా 'ప్రచారం' చేశాం. దానితో అన్ని గుడిశలవారు మంత్రిగారి పార్టీ జెండాలు కట్టేశారు. ఎన్నికల ముందు వాళ్లకూడా డబ్బు యిచ్చారు అనుకోండి. అది వేరే విషయం. మాకు అప్పటికీ నమ్మకంలేని [illegible] జనము వోటు వెయ్యనివ్వలేదు'

అంతేకాదు చనిపోయిన [illegible] వోట్లు [illegible] లేని వా[illegible] వోట్లు, [illegible] క్కళ్లం యీాదినిమిది వోటు [illegible] వేశాం. మేం యింత కష్టపడి 'వర్కు' చెయ్యబట్టే ఈ మంత్రిగారు [illegible] యమ్మెల్యే అయ్యారు. అందుచేత ఈమంత్రిగారికి రావలసిన లక్షరూపాయల బహుమానం మాకే రావాలని [illegible]. మేము సుమారు వందమంది ఉన్నాం. మీరు లక్ష రూపాయలు ఇచ్చినా, మాలో ఒక్కొక్కళ్లకు వెయ్యిరూపాయలు [illegible]. మేము చెప్పినదంట్లో అబద్ధం ఉంటేమో మంత్రిగార్ని అడగండి' [illegible] అని [illegible]డు' ఆఫీసర్‌తో చెప్పాడు

'ఇదంతా నిజమేనా?' అన్నట్టు ఆ ఆఫీసరు మంత్రివంక [illegible]. [illegible] మంత్రి ఏమీ సమాధానం యివ్వలేదు.

బహదూర్ పింగళు చాపిందువల్లను యివ్వవలసిన లక్షరూపాయల బహుమానం చవటాపురం 'నాయకులకే' చెందుతుందని ఆఫీసరు సిఫార్సుచేశాడు.

తరువాత కొద్ది రోజులకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆ లక్షరూపాయల బహుమానాన్ని చవటాపురం 'నాయకులకు' పంపించింది.

ఆ సందర్భంలో చవటాపురం 'నాయకులు' ప్రతి సన్మానం [illegible] ఒక ఊరేగింపు జరిపారు [illegible] మత్తుగా [illegible] తాగారు. ఈ [illegible] ఊరేగింపు [illegible] 'పద్దిల్లాలి' [illegible] 'వర్దిల్లాలి' అనే నినాదాలు యిచ్చారు [illegible].

'అదేమిటా! [illegible] చవటాపురంలో చూసిన ఊరేగింపు' అని [illegible] ఆశ్చర్యంతో చెప్పాడు.

'సరే ఇక [illegible]!' అని [illegible] యిచ్చాడు. అతన్ని [illegible] ●



[illegible] నుండి రాధ భర్తతోనూ పిల్లలతోనూ వస్తోందని విశ్వనాథం చెప్పగా విని చిన్నపిల్లాడిలా గెంతాడు రాజశేఖరం. పెళ్ళయి వెళ్ళిపోయిన రాధను మళ్లీ -అయిదేళ్ల తరువాత చూడగలుగుతున్నందుకు అతని ఆనందానికి అవధులు లేకపోయాయి. విశాఖపట్నంలో తాసిల్దార్ ప్రకాశరావు ఇంటిప్రక్కన ఉంటున్న విశ్వనాథం పదిహేను రోజులక్రితం వస్తూ చెప్పాడు. 'మీరాధ, ఈనెల పదమూడో తారీకున బొంబాయినుండి వస్తోందట. మా ఆవిడతో మీవదినగారు చెప్పారు. 'మా రాధమ్మ—మారాధ చెల్లాయి' అని కలవరిస్తూంటావు కదూ అందుకని చెప్పాను వస్తాను. మళ్లా రాత్రికే విశాఖపట్నం వెళ్లిపోవాలి' అని

రాధ వస్తున్న వార్తను రాజశేఖరం చెప్పగా విన్న జానకి మహదానంద పడింది పదమూడోతారీకు ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూచింది ఉన్నది చిన్నఇల్లయినా చక్కగాసర్ది ఉంచింది. ఉన్న నాలుగుచీరల్లో రెండిటిని ఇస్త్రీచేయించి పెట్లో దాచుకుంది. పిల్లలబట్టలు ఇస్త్రీ చేయించి ఉంచింది. బట్టలను మాపుకోకండని హెచ్చరించింది· ఉన్న రెండుజతల బట్టలు చిరిగిపోయాయి. కొత్త లాల్చీ, పైజమా కుట్టించుకోమని భర్తను పోరింది. రాధకు మినపసున్ని యిష్టమనిచెప్పి మంచినెయ్యి మినుములు తెప్పించి ఉంచింది. పట్నవాసంలోఉన్న రాధ అలవాట్లు ఏరకంగా ఉంటాయో అని అంచనావేస్తూ 'ఇదుగో మారాధ వచ్చేది ఈ మంగళవారమేనూ అదీ పిల్లలూ ఉన్న నాలుగురోజులు అర్ధసేరు పాలు ఎక్కువకావాలి. అప్పుడు దొరకవు అంటే కుదరదు. అందుకనే చెప్తున్నా, కాస్త ముందుగానే' అని పాలుపోసే దాన్ని హెచ్చరించింది ' 'వాళ్లున్న నాలుగురోజులు ఎలాంటి ఖర్చులౌస్తాయో ఏమిటో చేతిలో డబ్బు లేకపోతే ఎలాగ? అంటూ తన మెడలోనున్న ఒంటిపేట గొలుసును అరవై అయిదు రూపాయలకు తణఖాపెట్టించి డబ్బు తెప్పించింది 'వాళ్లు వచ్చేసిన తరువాత దుఖాణంనుండి దుఖాణానికి తిరిగితే ఏం బాగుంటుంది? అప్పుడు వ్యవధి ఉంటుందో ఉండదో టౌనుకెళ్లి రాధకీ, అతనికీ బట్టలు పట్టుకురండి' అని సలహాఇచ్చి బట్టలు తెప్పించింది జానకి. పెళ్ళయిన తరువాత రాధను తీసికుని వెళ్లిపోయేముందు రోజురాత్రి విస్తర్లో మరోరెండు అరిసెలను వేయించుకుంటూ 'అరిసెల పాకం ఎంతబాగా కుదిర్చారు అక్కయ్యగారూ!' అని చనువుగా అతను అన్నమాటలను గుర్తుకు తెచ్చుకుని అరిసెలకు పిండిదంపి ఉంచింది. 'ఆడది ముఖానికి సుతారంగా పసుపు రాసుకుని చూపుడువ్రేలు అద్దేంత కుంకుమ బొట్టుపెట్టుకుని చేతికినిండుగా ఒప్పే గాజు లేసుకుని పిల్లలతో తిరుగుతూంటే ఆ ఇంటికి అంతకన్నా సౌభాగ్యం ఇంకేమి కావాలి?' అని అనుకుంటూ సోమిదేవమ్మ ఇంటినుండి కుంకం, పసుపు కొమ్ములుతెచ్చి పసుపు మెత్తగావంచి రాధకివ్వటానికి డబ్బాలలో దాచింది. సినీమా చూచి రావటానికి స్వంతకారులో 'టౌను' వెళ్తున్న డాక్టరుగారి అమ్మాయిలకు చెప్పి రాధచేతికి అమరే ఎర్రటిగాజులు తెప్పించింది జానకి

ఇంట్లో పెళ్ళిలాంటి శుభకార్యమేదో జరగనున్నదేమో అని నలుగురికీ అనిపించే

తగా జానకి హడావుడి పడిపోతూ ఏమలతా పతమత మవుతూంటే 'రాధ ఈ ఇంటికి వస్తుందంటేనే ఈ ఇంటికి ఇంతకళ, జీవం వచ్చిందే, మరి మా రాధమ్మతల్లి వస్తే ఈ ఇంటికి ఎంత కళ, నిండుతనం వస్తాయో!' అని మురిసిపోయాడు రాజశేఖరం

పెళ్ళయిన అయిదుసంవత్సరాల కొస్తోంది రాధ. మరి ఆమధ్య పండుగులకు రమ్మని కనీసం రాధనైనా పంపమనిరాస్తే 'నాకు ఏక్షణంలో అమెరికా వెళ్ళే ప్రోగ్రాము ఏర్పాటవుతుందో ఏమిటో, అయినా నాకు పోర్టులో పని ఎక్కువగా ఉంటోంది. రాధ లేకపోతే ఇబ్బంది' అని రాసేశాడు రాధ భర్త శ్రీహరి. అయిదు సంవత్సరాల క్రితం అప్పగింతలవేళ 'అన్నయ్యా' అని అంటూ రాధ గుండెలో తలదాచుకుని ఏడిచినదృశ్యం అతని స్మృతిపథం నుండి చెరిగిపోలేదు

'నిన్నూ వదినను విడచి ఎలా ఉండగల నన్నయ్యా!,' అంటూ బావురుమంది రాధ.

తప్పమ్మా! వెళ్ళేది నీభర్తఇంటికి. అతను చాల మంచివాడు. అలా దుఃఖించకూడదు' అని ఓదార్చాడు.

ఆనాడు రైలు ఎక్కుతూ కన్నీటితో నిలబడ్డ రాధ ఇంకా గుర్తే.

ఆనాడు, మూడు నిద్రల్తై, నరావరి అతనితో రాధ బొంబాయి బయలుదేరే ముందురోజు రాధ జానకితో అన్నమాటలు జానకి తనతో అన్నమాటలు రాజశేఖరానికి గుర్తే!

రాజశేఖరం గదిలోపలికెళ్తూంటే గదిలో రాధ అంది:

'నేను చాల అదృష్టవంతురాలను వదినా! లేకపోతే అంతమంచి భర్త దొరకటం తక్కువ విషయమేమీ కాదు. రెండుమూడు నెలల్లో ఆయనజీతం. ఇంకా పెరుగుతుందట అసలు ఈయనను అమెరికా పంపాలని అనుకుంటున్నారట. చాలా పెద్దవాళ్ళు...'

రాధ అన్నమాటలను రాజశేఖరానికి చెపుతూ అంది జానకి.

'రాధ అలా చెపుతూంటే ఎంతోఆశతో చివరివరకూ విన్నాను. రాధ అంతపెద్ద ఉపన్యాసంలోనూ ఒక్కముక్క అంటుం దేమోనని ఆశించాను. అనలేదు రాధ. తాను అదృష్టవంతురాలట, తన భర్తవల్లనేనట తనకా అదృష్టం. కాని ఇంతకాలం ఎవ్వరింటి నీడలో తాను మసలిందో ఎవరివల్ల తనకా అదృష్టం లభించిందో గుర్తించలేదు రాధ. 'నే నెంత అదృష్టవంతురాల్ని; నాకింత మంచి అన్న లభించాడు!' అని ఒక్కమాట, మాటవరుసకైనా అనలేదు రాధ. తనపెళ్ళి ఎలా అయిందో, అంతడబ్బు ఎలా వచ్చిందో అంత మంచిభర్త ఎలా లభించాడో ఆలోచించే జ్ఞానమే లేకపోయింది రాధకు' అంది కన్నీళ్ళు పెట్టుకుని.

'దీనికి కన్నీళ్ళెందుకు జానకీ! అన్నకు చెల్లి కృతజ్ఞత చెప్పకోవటమా? విచిత్రం!' అంటూ తోసిపారేశాడు రాజశేఖరం.

జానకీ రాజశేఖరులు ఎదురుచూచిన పదమూడవ తారీకు రానే వచ్చింది. రాధ రాలేదు. రాజశేఖరం నిరుత్సాహపడ్డాడు. 'బొంబాయినుండి బయలుదేరిన రాధ ముందు నాదగ్గరకు రాకుండా ఇంకెక్కడి కెడుతుంది?' వితర్కించు కున్నాడు. టౌను రైలు స్టేషన్ లో పోయే ప్రతీరైలును ఉదయంనుండి ఎదురుచూడక పోవటం తనతప్పే అనిపించింది. తాను స్టేషన్‌కి రాలేదని అలిగి తిన్నగా వైజాగ్ వెళ్ళి పోయిందేమో అన్నగారింటికి అని అనుమాన పడ్డాడు. 'అసలు విశ్వనాథం నిజంచెప్పాడా లేక 'మారాధ! మారాధ!' అని కలవ రిస్తున్న తనను ఆట పట్టించడానికి ఈ ఎత్తువేశాడా' అని వితర్కంలో పడ్డాడు.

ఏమయితేనేం రాధ రాలేదు. పదమూడు వెళ్ళి వారంరోజులైంది. ఆరోజు సాయంత్రం ఆఫీసునుండివచ్చి జానకి ఇచ్చిన గుక్కెడు కాఫీత్రాగి సీతారామూర్తి గారింట పిల్లలకి ట్యూషన్ చెప్పడాని వెళ్తూంటే కనిపించాడు విశ్వనాథం రాజశేఖరానికి

రాజశేఖరం ఆపాడు విశ్వనాథాన్ని.

'నువ్వూ, నేనూ క్లాసుమేట్సుమని నన్నింత ఆట ఆడిస్తావా? రాధ వస్తుం దన్నావు. రాధ ఏది?'

విశ్వనాథం నవ్వబోయి రాజశేఖరం ముఖంలో బాధనుచూచి తమాయించుకుని 'మొన్న పదిహేనో తారీకునే విశాఖపట్నం వచ్చేసిందయ్యా! మీరాధ. నీకు ఉత్తరం రాలేదూ? అప్పుడే వాళ్ళకుమాత్రం తీరిక ఎక్కడిది? ఆమధ్య ఒకరోజు అన్నవరం వెళ్ళారు. ఆ తరువాత మరి రెండురోజులు ఆఫీసరు తాలూకెవరో సింహాచలంలో ఉన్నారని అక్కడికెళ్ళారు. ఇలాగే రోజు ఏదో ప్రోగ్రాము ఏమ్మైనా చెప్పమంటావా?' అడిగాడు విశ్వనాథం; పని తొందరలో.

'ఏమని కబురంపాలి? మీ అన్నా వదినా కళ్ళు కాయలుకాచేలా ఎదురుచూస్తున్నారనా? లేక మీఅన్న అనేవాడొకడున్నాడన్నది మరచిపోయావా? అనా కబురంపాలి. రాధ కామాత్రం తెలీదాఅని మిన్నకుండి పోవాలా?' ఆలోచనలో పడ్డాడు రాజశేఖరం.

'సరే నీవు కలిశావని నీవు ఆమె రాక కోసం ఎదురు చూస్తున్నావని చెప్తాను' అంటూ వెళ్ళిపోయాడు విశ్వనాథం.

మర్నాటిఉదయం జ్ఞాపకం వుంటుందో ఉండదో అని ప్రకాశరావుకు ఉత్తరం రాసి పడేశాడు, రాధను పంపమని.

ఆనాడు శేఖరం మతి మతిలో లేదు. 'రాధ ఎందుకిలా ప్రవర్తించింది? రాధకు తానేమీ కాడా? అసలు రాధకు శేఖరం అన్నయ్యన్న వాడు ఉన్నాడన్న విషయమే జ్ఞాపకంలేదా?' బాధపడ్డాడు రాజశేఖరం.

'లేదు రాధ మారిపోలేదు. రాధ నన్ను మరచిపోదు. రాధవస్తుంది. భర్త పిల్లలతో వస్తుంది' బహుశా ఉత్తరంకూడా రాసి ఉంటుంది. ఎడ్రస్ సరిగా రాసినా ఏళ్ళకొలది ప్రయాణంచేసిన ఉత్తరాలు ఉదాహరణకు ఎన్నిలేవు? ఉత్తరంరాసి పోస్టుచేయడం మరచినా మరచిపోవచ్చు. నేను మాత్రం మాత్రం రెండుమూడుసార్లు అలా చేయ లేదు! అయినా నాభ్రమగాని రాధ నన్ను, ఎలా మరచిపోతుంది? అసలు మరచిపో గలదా? పెళ్ళయ్యేంతవరకూ' 'అన్నయ్యా! అన్నయ్యా!' అని అంటూ తిరుగుతూ నాదగ్గర కాదూ పెరిగింది? రాధ పెళ్ళి విషయంలో ఎంతటి సాహసం చేయవలసి వచ్చిందో రాధకు తెలియదూ? రాధ ఎలా మరచిపోతుంది? మరచిపోలేదు' రాత్రి పడుకుంటూ అనుకున్నాడు రాజశేఖరం.

ఆనాడు—సుమారు అయిదు సంవత్సరాల క్రితం తల్లి ముఖంలోని ఆవేదన చూచి కరిగిపోయాడు రాజశేఖరం.

'ముగ్గురాడపిల్లల పెళ్ళిళ్ళు' చేసేసరికే ఉన్న ఆస్తంతా కరిగిపోయింది' చివరికి దీనిపెళ్ళి ఎలా అవుతుందో! అసలు కళ్యాణయోగం - ఉందో లేదో!' అంటూ

ళళ్ళ తుడుచుకుందామె.

అంతకు వారంరోజుల క్రితం శంకరం మామయ్య సంబంధం తెచ్చారు రాధకు.

'అబ్బాయి బొంబాయి హార్బరులో ఇంజినీరుగా పనిచేస్తున్నాడు. అస్థిపరుడు. అందగాడు. మంచివాడు. బాధ్యతలు అంతగా లేనివాడు. పెద్దకట్నాల ఆశలేదు ? పిల్లనిచ్చితేచాలు' అని చెప్పాడు మామయ్య.

పెళ్ళిచూపులు జరిగాయి. రాధ వచ్చింది, పెద్దకట్నాల ఆశ లేదన్నారు కాబట్టి అయిదువేలు చాలన్నారు. అందరూ గతుక్కుమన్నారు. పెద్దకొడుకు డిప్యూటీ తాసిల్దారు— ఆమాత్రం సహాయం చేయలేక పోతాడా అని పెద్దకొడుకు ప్రకాశరావు దగ్గరకెళ్ళారామె.

'పెళ్ళిఖర్చుకు వెయ్యో పదిహేనువందలో అర్థమంటే సర్దుతానుగాని అయిదువేలు ఎక్కడనుండి తేనూ!' అన్నాడతను. నిజమే వేలకువేలు ఎవరిదగ్గర మాత్రం ఉంటాయి. తాహతుకు మించిన సంబంధం కోసం అర్రులు చాచటం మంచిది కాదన్నాడు రాధకింకా వయసు మించిపోలేదు. సంబంధాలు చూద్దాం. వేచి ఉండమన్నాడు.

దిగాలుబడి పోయిందామె. ఆ సంబంధం మాత్రం విడవటం సుతరాం ఇష్టం లేక పోయిందామెకు. సంబంధాన్ని వదిలేస్తే మంచి సంబంధం దొరుకుతుందో లేదో అని అధైర్యపడింది. కాని ఈ సంబంధం అయ్యేదెలా? డిప్యూటీ తాసిల్దారు అయిన పెద్దకొడుకే చేయూత నీయలేక పోయినపుడు; గుమస్తా అయిన రాజశేఖరం ఏమాత్రం సర్దగలడు.

తల్లిముఖంలో ఆవేదనను చూశాడు రాజశేఖరం.

గవరయ్య సెట్టి అతని మనసులో మెదిలాడు.

రహస్యంగా జానకిని పిలిచి చెప్పాడు.

'మీరేదిచేసినా నే కాదంటానా? కాని రేపు మన...'


'అన్నీ ఆలోచించే ఈ నిర్ణయాని కొచ్చాను జానకీ!' అన్నాడు. సాయంత్రం గవరయ్యను కలిశాడు. విషయాన్ని వివరించాడు: 'నాకు ఆస్తిపాస్తులు లేవు. నా జీతమే నా ఆధారం. ఆ జీతాన్నే చూచి ఇమ్మంటున్నాను. ఈ అయిదువేలనూ సాధ్యమయినంత త్వరలోనే తీరుస్తాను. నెలనెలా వీలయినంత ఎక్కువ మొత్తాన్నే జమ కడతాను. ఈ విషయంలో నాకు మిమ్మల్ని మోసంచేసే ఉద్దేశ్యం 'గా వి అన్యాయం చేయాలన్న తలపుగాని లేవు. నా పిల్లలమీద ప్రమాణంచేసి చెపుతున్నాను.'

రాజశేఖరం నిజాయితీని చాలకాలంబట్టి తెలిసిఉన్న గవరయ్య కాదనలేదు.

చివరికి ఒకనిర్ణయం జరిగింది.

'నెలనెలా రాజశేఖరం నూరురూపాయలు జమకట్టేటట్టు సంవత్సరాంతమున వెయ్యి రూపాయలకు చెల్లు కట్టించుకునేందుకు తగిన పకడ్బందీ పద్ధతిలో పత్రం రాసాడు గవరయ్య.

నూటడెబ్బై అయిదు రూపాయల జీత



గాడైన రాజశేఖరం ప్రతినెలా తన జీతంలోంచి నూరురూపాయ లిచ్చేందు కంగీకరించి డబ్బు తీసికుని ఇల్లుచేరాడు.

హరికన్ లాంతర్ను వెలిగించి దీపంవెలుగులో మంగళసూత్రాన్ని కళ్ల కద్దుకుంటున్న జానకి, విజయగర్వంతో మందహాసం చేస్తూ ఇంట్లోకి ప్రవేశిస్తున్న భర్తను చూచింది.

'అమ్మేదీ?' అడిగాడు రాజశేఖరం.

'పెరటి వసారాలో ఉన్నారు. రండి' అంటూ లేచివెళ్లింది జానకి.

పెరటి వసారాలో స్థంభాన్నానుకుని దిగులుగా కూర్చుని మనసును ఎటువైపునుండో మళ్లించుకోవాలని ప్రయత్నం చేస్తున్న తల్లినిచూశాడు. ఆమెచేతిలో డబ్బునుంచుతూ' 'ఇదిగోనమ్మా! అయిదువేలు' అన్నాడు.

'ఎ.. ఎ...ఏమిటి? ఎ...ఎ...ఎక్కడిదీ?' తత్తరపాటుతో అడిగిందామె.

'రాధ పెళ్లికట్నమమ్మా! అప్పుతెచ్చాను' అన్నాడు నవ్వుతూ.

'అప్పు!. నీవు...ఎవరు? ... ఎలా?..' ఏవో సందేహాలు బాధిస్తూండగా మాటాడలేక పోయిందామె.

'ఏమిటమ్మా నీ సందేహాలు. రేపుదయమే అన దగ్గరి కెళ్దాం. పెళ్లిఖర్చు తాను భరిస్తానన్నాడు కదా! రేపే అక్కడనుండి పెళ్లివాళ్లకు కార్డురాసి పడేద్దాంలే!' అన్నాడు రాజశేఖరం.

'శేఖరం! ... నా బాబూ!' అంటూ ఆనందంగా కౌగలించుకుని బేలగా ఏడ్చేసిందామె. ఆ మర్నాటి ఉదయమే తల్లితో బయలుదేరి అనకాపల్లి వెళ్లి డబ్బు ప్రకాశరావు కందజేశాడు రాజశేఖరం.

రాధపెళ్లి అనకాపల్లిలోనే జరిగింది.

పెళ్లిలోవచ్చిన కట్నకానుకలు పోగా ప్రకాశరావు చేతినుండి ఏడెనిమిది వొందలు ఖర్చు అయింది.

ఆ నాడు తానంతటి సాహసం చేయబట్టే రాధ హాయిగా సంసారాన్ని చేసికుంటోంది. అలాంటి తన్ను రాధ మరచిపోగలదా!

ఏ రాధ సౌఖ్యంకోసం సరదాలను చంపుకుని నోరుకట్టుకుని, అహోరాత్రాలు కష్టపడి పనిచేస్తూ గవరయ్య అప్పును తీర్చటమే తన పరమావధిగా పెట్టుకున్న తననుఅందుకు దోహదం చేస్తున్న జానకిని రాధ మరచిపోగలదా?

సినిమాలకు పూర్తిగా స్వస్తిచెప్పాడు.

ఇల్లువిడిచి వెడితే హోటలుముఖం చూడకుండ నోరు కట్టుకున్నాడు.

ఆ అయిదు సంవత్సరాలు పండగనేది మరచిపోయారు.

పిల్లలకు చలిఒన్ని బట్టలు కుట్టించలేక పోయాడు. భార్యకా అయిదు సంవత్సరాల్లో మూడు చీరలకన్నా ఎక్కువ కొనలేక పోయాడు. అవైనా చవకరకంవే.

లాంగు మూడుజతల బట్టలకన్నా ఎక్కువ వాడుకోలేక పోయాడు

అప్పులపాలు కాకుండ ఉండటంకోసం ఆరురూపాయల అద్దెగల పూరింటికి సంసారాన్ని మార్చాడు

సీతారామయ్యగారింట్లో పాతిక రూపాయల ట్యూషనుకు కుదిరాడు తల్లికి కనీసం ఇరవై రూపాయలైనా నెలకి పంపాలిగా మరి.

రామస్వామిగారి నిమ్మతోటలో టిప్పుకు రూపాయిన్నర చొప్పున బస్సుకు నిమ్మకాయల బుట్టలు టంకురోడ్డు వరకూ పట్టించుకునిపోయే చిన్నఉద్యోగం సంపాదించుకున్నాడు.

ఆ స్వల్ప ఆదాయంతోనే ఎన్నోకష్టాలెదుర్కొన్నాడు. అనుకున్నట్టుగా ప్రతినెల నూరురూపాయలు చెల్లించటం సాధ్యం కాలేదు జానకి మూడో పురిటి తరువాత. అయినా ఎంతో కొంత తీర్చటం మానలేదు రాజశేఖరం.

రాధ పెళ్లయిన తరువాత భర్తతో అమెరికావెళ్లి రెండుసంవత్సరాలుండి ఇద్దరు పిల్లలతల్లి అయిందిగాని ఆమె పెళ్లికి చేసిన అప్పు తీరలేదు. వెయ్యిరూపాయల అప్పు ఇంకా మిగిలి ఉంది.

'వెయ్యిరూపాయల అప్పునెలాగైనా తీర్చి బయటపడాలి.' ప్రతిరోజూ అనుకుంటాడు రాజశేఖరం.

జానకి ఏనాడూ నోరువిడిచి ఏదీ అడగదు తనకోసం.

'సినిమాకెళ్లమని బలవంతంచేసి చేతిలో డబ్బులు పెడితే 'మీకులేని సరదా నాకెందుకు? ఆ మూడుమైళ్లు నడిచి ఎవరు వెళ్తారు? ఈ డబ్బులుంటే కూరఖర్చయినా దాటుతుంది' అంటూ తిరిగియిచ్చేస్తుంది.

అలాంటి జానకిని రాధ మరచిపోగలదా? మరచిపోలేదు. ఎన్నటికీ మరచిపోలేదు,

రాధ వస్తుంది.

కాని ఎందుకో ఆలస్యం చేస్తోంది.

ఉత్తరం రాయకుండ ఒక్కసారి ఆశ్చర్యానందాల్లో ముంచేయాలన్న ఉద్దేశ్యమో ఏమిటో? ఏమైనా రాధ గడుసుపిల్ల.

—రాధగురించి ఆలోచిస్తూ పడుకున్న రాజశేఖరానికి నిదుర రాలేదు. జానకివైపు తిరిగాడు. చిన్నది చేయబడిన బుడ్డీ దీపపు వెలుగులో ఆమె మెడలోనున్న నల్లపూసల-దండతో మెలితిరిగిన పసుపుతాడు—చిరుగు పట్టినచీర—భుజాలదగ్గర పోగులూడుతున్న జాకట్టు—ముక్కున నీరుపట్టిన ఒంటిరాయి ముక్కుపుడక—చేతికి మట్టిగాజులు—కనిపించాయి. రాజశేఖరం మనసు వికలమైపోయింది. 'రాధ సౌఖ్యంకోసం తన సౌఖ్యాన్నేకాదు జానకి సౌఖ్యాన్ని కూడ హత్యచేస్తున్నాడు—తాను హంతకుడు'—

రాధ నన్ను మరచిపోయిందా? మరచిపోగలిగిందా? లేకపోతే పిల్లపాపలతో తనింటికి రావాలని తెలియదూ రాధకి?—కన్నీళ్లొచ్చాయి రాజశేఖరానికి.

ఉదయమే ఒక నిర్ణయాని కొచ్చాడు రాజశేఖరం.

జానకి అందించిన కాఫీ తాగుతూ! 'విశాఖపట్నం వెళ్తాను జానకీ! రాధను చూచివస్తేనేగాని మనసుకు శాంతిలేదు!' జానకి ప్రశ్నవేయటానికి అవకాశాన్నీయకుండ చెప్పేశాడు.

'హో! అలాగే వెళ్లిరండి. కాని, మీరొక్కరే రావటంకాదు. రాధనూ పిల్లల్ని తీసికొనిరండి' హెచ్చరించింది జానకి.

'అలాగే!' అని చెప్పి డాక్టరుగారింటికి పంపించి రైల్వేగైడు తెప్పించాడు. ఆ ఊళ్లో డాక్టరుగారింట్లో తప్ప వేరేచోట ఆలాంటి అవసర వస్తువులు దొరకవు.

రైలుచార్జీలు చూశాడు. గుండె గతుక్కుమంది.

'రానూపోనూ ఇరవై రూపాయలే!' గుండె పట్టుకున్నాడు,

'ఈ ఇరవై ఒక పని చేర్చితే రాధకొక మంచిచీర వస్తుందే' అంటూ కుర్చీలో

కూలబడి పోయాడు రాజశేఖరం.

'అవును అదీ నిజమే!' అంగీకరించింది జానకి.

'రాధనే రమ్మని రాస్తాను. రాధకు మాత్రం నా పరిస్థితి తెలియదా?' పోస్టాఫీసుకు బయలుదేరుదా మనుకుంటూండగా గుర్తుకొచ్చింది అంతకు క్రితంరోజు సాయంత్రం రాధకు ఉత్తరంరాసినవిషయం. గుమ్మందిగిన రాజశేఖరం వెను తిరగబోతూండగా పోస్టల్ మెసెంజర్ టెలిగ్రాము అందించి సంతకం చేయించుకుని వెళ్లిపోయాడు.

భయపడుతూ గులాబిరంగు కాగితాన్ని విప్పి చదివాడు. ఇంట్లోకివస్తూ కంగారు పడుతున్న జానకినిచూచి అన్నాడు.

'మద్రాసు—హౌరా ఎక్స్‌ప్రెస్‌లో రాధ కలకత్తా వెళ్లిపోతోందట!'

'రాధ కలకత్తా వెళ్లిపోతోందా? ఇక్కడికి రాకుండానే! రాధ ఇక్కడికి రానేరాదా? అసలు మీరు సరిగా చదివారా?'

'సరిగానే చదివాను జానకీ!'

'ఇంతకీ ఎప్పుడు?'

'ఇరవై అయిదున ... ఇరవై అయిదు అంటే ..అవును ఇవ్వాళే ఇవ్వాళే... అంటే ఈ రోజు...ఈ రోజు ఉదయం ఎక్స్‌ప్రెస్‌లోనే. ఇంకొక అరగంటలో .. అరగంటలో వైజాగ్‌నుండి రాధ బయలుదేరుతుంది'

'ఇవ్వాళే ... ఈ రోజే...రాధ వెళ్లిపోతుందా? మనింటికి రాకుండ మనంచూడకుండ వెళ్లిపోగలుగుతోందా?... నిజంగానా? ...ఏదీ నన్ను చూడనివ్వండి'

'ఏం చూస్తావు జానకీ!'

రాజశేఖరం చూచిన టెలిగ్రామ్ కాగితంలోని ఇంగ్లీషు అక్షరాలను చూచి.

'అవును. ఏం చూస్తాను? ఏమి చూడగలను? రాధ ఎవరి చూడకుండ, మనఇంటి గుమ్మం త్రొక్కకుండ, నాచేతి భోజనం చేయకుండ, నేనిచ్చే పసుపు కుంకం అందుకోకుండ ... రాధ ... మనరాధ .. వెళ్లిపోతోందా?.. రాధ .. రాధవెళ్లి...' కళ్లలో నీళ్లు తిరుగుతూంటే దుఃఖాన్నాపుకునే ప్రయత్నంలో చీరకొంగును నోటి కడ్డం పెట్టుకుని, భూమి గిర్రున తిరుగుతున్నట్లనిపిస్తే నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తూ విఫలంచెంది తూలిపడబోయింది. రాజశేఖరం జానకిని పడిపోకుండ పట్టుకుని 'జానకీ! ఏమయిందది? ఏమిటిది?' అన్నాడు ఆవేదనతో.

'రాధ ... మనరాధ!...' అంటూ అతని చేతుల్లో ఉండిపోయింది.

జానకిని నెమ్మదిగా నేలమీద పరుండబెట్టి ముఖంమీద నీళ్లుచల్లాడు. కొద్దిసేపటికి నెమ్మదిగా కళ్లు తెరిచింది జానకి. ఆమెకళ్లలోనీరు ఇంకిపోలేదు. మనసులో రగిలిన బాధ ఆరిపోలేదు. కూర్చుంది జానకి. దుఃఖా న్నాపుకునే ప్రయత్నంతో 'రాధే... రాధే ఇచ్చిందా వైరు.'

'లేదు జానకీ?'

'మరి ఎవరు?' రాజశేఖరం మాటాడలేదు.

'విశ్వనాథంగారా?' అడిగింది జానకి.

'కాదు. అతనిభార్య కమల'

'అయ్యో! మనం ఎంత శత్రువులమైపోయాము రాధకు. నేను, మీరూ చేసిన నేరమేమి? ఎందుకు రాధకు మనపై ఇంత కక్ష?'

'బాధపడకు జానకీ! ఎట్టి పరిస్థితులలో రాధ ఇక్కడకు రాలేకపోతోందో తెలియకుండ బాధపడటం అనవసరం. ఏదయినా రాధ ఎప్పటికీ మనరాధే! దానిమనసు నీకు తెలియదూ? లే!' అంటూ సముదాయించాడు; తమ విషయంలో కమల చూపిన శ్రద్ధకు జోతలర్పిస్తూ తనను బాధ పెట్టడం ఇష్టంలేక ఆ మాటలు భర్త అంటున్నాడని గ్రహించి మిన్నకుండిపోయింది జానకి

రాధమనసు అర్థం కాకుండాఉంటే వికలమైన మనసుతో కుర్చీలో వాలిపోయాడు రాజశేఖరం.

అతని వెనుకనే వచ్చింది జానకి. ఆమె కళ్లు ఎర్రగా ఉన్నాయి. ఆమె పెళ్లయిన తరువాత అంతగా దుఃఖించటం ఎప్పుడూ చూడలేదు.

'అయితే స్టేషన్‌కు వెళ్లరూ!' గద్గద స్వరంతో అడిగింది.

'మనఊళ్లో ఎక్స్‌ప్రెస్ ఆగదు జానకీ?'

మరెలాగ?'



'[illegible]'

'ఎన్నిగంటలకు వెళ్ళాలి?'

'(ట్రైను అక్కడికి నాలుగ్గంటలకు వస్తుంది'

'అయితే అంతదూరం ఎలా వెళ్తారు?'

'ఉదయం పదిదాటితే బస్సు దొరకదుగా మూడుమైళ్ళు నడచివెళ్తే బస్సు దొరుకుతుంది జానకీ?'

'అయితే రెండు గంటలకే బయలుదేరాలన్నమాట' అని అనుకుంటూ ఇంటిలోకి వెళ్ళిపోయింది జానకి.

అన్నం ఉడకగానే కుంపటిమీద కూర వడేసి. మరో కుంపటిమీద రాజమండ్రీ ఇత్తడి గిన్నెను ఎక్కించి నీళ్ళు మరుగు తూండగా పంచదార పోసింది.

ఆరోజు పనిలోకిపోలేదు రాజశేఖరం.

ఆకలి వెయ్యలేదు శరీరమంతటా నీరసం ఆవరించింది. శక్తి కరిగిపోయింది. గుండె [illegible] పొడుస్తున్నట్టుంటే [illegible] ఓపిక లేకనా [illegible] ఇంటిలోకి వెళ్ళాడు.

[illegible] కాగితాల్లో [illegible] పెట్టించిన [illegible] — [illegible] అరిగి ఉంచుకున్న [illegible] దొరకలేగి [illegible] [illegible] [illegible] కాగితంలో బియ్యంపిండి [illegible] [illegible] కొద్దిసేపటా [illegible] [illegible] [illegible] జానకి. [illegible] వచ్చేశాడు రాజశేఖరం

[illegible] భోజనానికి [illegible] జానకి [illegible] 'ఆ గిన్నెలో [illegible]?'

'పాయసం [illegible]'

[illegible], [illegible]?'

[illegible] ప్రశ్నించలేదు రాజశేఖరం. భోజనంచేసి కొద్దిసేపు [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] జానకి [illegible] [illegible] [illegible] రెండుమూడు

యక్షప్రశ్నలు

పేపర్లలో కట్టింది. పసుపు, కుంకుమ వేరువేరు పొట్లాలలో ఉంచింది. దారిలో రాధవాళ్ళు తినడానికి పూరీలు రెండుడజన్లు, పంచదారవేసి కట్టింది.

రాజశేఖరం బట్టలుమార్చుకుంటూంటే అన్నిటిని గుడ్డసంచిలో సర్దింది. రాధకోసం రాధ భర్తకోసం కొన్న బట్టలను వేరేసంచిలో సర్దింది.

రాజశేఖరం తల దువ్వుకుంటూంటే వెనుకవెళ్ళి నిల్చింది.

వెనుతిరిగాడు రాజశేఖరం'

'ఏమండీ నేనూ రావద్దూ! నేను రాధను చూడొద్దూ!'

'జానకి! నీవా! మూడుమైళ్ళు నడవాలి జానకీ! ఒకరోజు ముందుచెప్తేనే గాని ఎద్దులబండీ కూడ దొరకని ఊరిది. నీకు తెలియదూ! ఇవ్వాళ సంతరోజు బండి కూడ దొరకదు. వద్దుజానకీ! వద్దు!'

'ఫరవాలేదండి. నేను నడవగలను!'

'ఈ ఎండలో—అంతదూరం—కాళ్ళకు చెప్పులుకూడా లేకుండా—నామాట విను జానకీ!'

'మీకూ చెప్పులులేవుగా! ఫరవాలేదండీ. నన్ను రానియ్యండి. మరినేను రాధను చూడటం ఎలా?'

రాజశేఖరం ఆలోచించాడు. 'అవును. మరి రాధను జానకి చూడటం ఎలా? రాధ తనమాట మన్నించక దిగకుండా తిన్నగా వెళ్ళిపోతేనో.'

'సరేపద' అని అనుమతికి ఇచ్చాడు.

పిల్లలను పక్కింటి బామ్మగారికి ఒప్ప జెప్పి బయలుదేరింది జానకి. పొద్దుమైనంత వరకూ నీడనే నడిపించుకుంటూ వెళ్ళాడు. సగందూరం వచ్చేసరికి అలసిపోయింది జానకి. 'వచ్చేశాం జానకీ! ఆ మలుపు తిరిగితేనే రోడ్డు' అంటూ తీసికొచ్చాడు. రోడ్డుకొచ్చేటప్పటికి సూరయ్య బండి కనిపించింది. రాజశేఖరం సూరయ్యకు రూపాయి బయానా ఇస్తూ 'లాస్టుబస్సులో టౌనునుండి మా రాధ, పిల్లలూ నాతో వస్తారు. ఊళ్ళోకి తీసికెడుదువుగాని అంత వరకూ ఉండూ' అని చెప్పాడు. అంతలో బస్సు వచ్చేసింది. బస్సుస్టేషన్ చేరేవేళకు ఎక్స్‌ప్రెస్ వచ్చేటయిము కూడా అయింది.

ఎండలో కాళ్ళు పీక్కుపోవటంచేత సరిగా నడవలేని జానకిని నెమ్మదిగా నడిపించు కుంటూ ప్లాట్‌ఫారంమీదకు తీసికెళ్ళాడు. ట్రైను రానేవచ్చింది. రాజశేఖరం తన ముందు కదలిపోయే కంపార్టుమెంటుల వైపు కంగారుగా చూడసాగాడు. ట్రైను ఆగగానే థర్డుక్లాసు కంపార్టుమెంటులవైపు జానకిని నడిపించుకుంటూ తీసికెళ్ళాడు. కొద్దిసేపయిన తరువాత జ్ఞాపకం తెచ్చు కుని 'జానకీ! మనరాధ ఈ పెట్టెల్లో ఉండదు. హాయిగా ఫస్టుక్లాసులో ఉం టుంది' అంటూ ఫస్టుక్లాసులు వెతు క్కుంటూ పరిగెత్తాడు. ఒకచోట ఆగి పోయాడు. ఒక ఫస్టుక్లాసు కంపార్టు మెంటులో నల్లకళ్ళద్దాలతో, బుగ్గలమీద పెదిమలమీద కనుబొమ్మలమీద రంగులతో భుజాలుదిగని జాకట్టుతో, ఖరీదైనచీరతో ఒకామె—బాగా తెల్లగా—రాధ ఏమో అని పించింది. కాని రాధ అలా ఎందుకుంటుం దనిపించింది జానకిలో ముందుకే నడిచాడు.

దారిలో ఒకతను అపాడు 'బావగారూ!' అంటూ. రాజశేఖరం గుర్తించాడు అతను రాధభర్త, శ్రీహరి.

'మీరా! ఎక్కడ ఎక్కారు? రాధ ఏది?' అన్నాడు.

'అదిగో ఆ ముందుకే ఎక్కాము మీరు వచ్చారేమోనని చూడటానికి దిగాను. రండి' అంటూ తీసికెళ్ళాడు శ్రీహరిరావు తన కంపార్టుమెంటులోకి. నాలుగు బెర్తులున్న ఆ గదిలో నల్లకళ్ళద్దాల రాధలాంటి అమ్మా యిని చూచి 'ఎవరో' అనుకున్నాను. మన రాధే! ఆఫీసరు భార్య మరి' అని అనుకు న్నాడు రాజశేఖరం.

'రాధా! ఎవరొచ్చారో చూడు' సరదాగా అన్నాడు శ్రీహరి నల్లకళ్ళద్దాల రాధ వెనుకకు తిరిగింది.

'హో! నీవా! ఇందాక కంపార్టుమెంటు ముందు నిల్చుని; పల్లెటూరి బైతులా చూస్తూంటే ఎవరో అనుకున్నాను' అంది. రాధమాటలు జానకి హృదయానికి బాగ నాటుకున్నాయి.

శ్రీహరి పిల్లలను చూపించాడు.

జానకిని రాజశేఖరాన్ని కూర్చోండన్నాడు, ఇద్దరిపిల్లల జేబుల్లో అయిదేసి రూపా యల నుంచుతూ,—

'నీవు వస్తున్నట్టు ఈ పల్లెటూరి

... ... ఆశించాను ఉన్నా?''
అన్నాడు రాజశేఖరం

'అవును. నీకు చెల్లెలొకతె ఒకర్తి ఉండేదన్న గుర్తు ఉంటేగా?'

'రాధా!'

'అవును రాధను నీ వేనాడో మర్చిపోయావు. నా పెళ్ళయిన తరువాత నీ బాధ్యత అయిపోయినట్టు తప్పుకున్నావు. అమెరికా వెళ్ళేముందు, బొంబాయిరమ్మని రాసాను, వచ్చావా? అమెరికా వెళ్ళేరోజు ఎయిర్ పోర్టులో వీడుకోలివ్వడానికి నావాళ్ళెవరూ లేక నాకెంత దుఃఖంవచ్చిందో నీకేంతెలుసు! పోని రిటర్నులోనైనా వస్తావని ఆశించాను. పెద్దన్నరాబట్టి కొంతబాధ అనిపించలేదు. మేము అమెరికావెళ్ళిన తరువాత ఒకే ఒక ఉత్తరం రాసావు. 'సోఫియా' పుట్టిన శుభవార్త తెలిసికూడా సంతోషించానని ఒక ఉత్తరం రాయలేను. దాని బర్తుడే ప్రజంటేషన్‌కి ముఖం ఈడ్చింది. మొన్న కలకత్తానుండి ఈ దారినే వచ్చేటప్పుడు స్టేషన్‌కి వస్తావేమోనని, లేక టాక్సీయో, కారో తెస్తావని ఎంతో ఫోన్‌చేశాను. నేను విశాఖపట్నం వచ్చానని తెలిసికూడా వచ్చావుకాదు. నీవురావని ఏనాడో అనుకున్నాను. నీకు మాత్రం రావాలనేఉంటుంది నిన్నుమాత్రం రానివ్వడు నాకు తెలుసు' అంది ఉక్రోషంగా రాధ

రాజశేఖరం నిట్టూర్చాడు

'నిన్ను నేనేదో మరచిపోయానని, మిమ్మల్ని సరిగా గౌరవించలేదని నీవు బాధపడుతున్నావు కాదు రాధా! నిన్ను నీవు ఊహించినట్టు ఆదరించలేక పోయాను నిజమే. కాని నిన్ను నేనూ మీ వదిన మరచిపోలేదమ్మా! మరచిపోలేము, నిన్ను గౌరవించలేక పోవటంలో అగౌరవపరచే ఉద్దేశ్యం లేదమ్మా! ఆడంబరాలు చేయటానికి నేను ప్రకాశం అన్నలాగ తాసిల్దారును, మీఆయనలాగ అమెరికా వెళ్ళొచ్చినవాడను కానమ్మా. సామాన్య గుమాస్తాని. కాని నా చెల్లెలు కూడా నా ఇంటికివచ్చి నాలుగురోజులుండి వెళ్ళాలన్న కోరిక నాకూ ఉంటుందమ్మా! నీవు నేను నీయెడల అభిమానంతో ప్రవర్తించలేదని నీ విశ్వాసం. అదే నిజమైతే నా తప్పు వొప్పుకుంటున్నాను. కాని నాదొక కోరిక. ఈ రోజు ఇక్కడ దిగిపోయి నాఇంట రెండు రోజులుండి వెళ్ళండమ్మా' అదే నా కోరిక ఆ కోరికతోనే వచ్చింది మీ వదిన'

'ఇంకా ఏ ముఖం పెట్టుకుని రమ్మంటావు మీ ఇంటికి. ఇప్పటికి జరిగిందిచాలు'

'రాధా!' హెచ్చరించాడు శ్రీహరి 'ఇతను మీ శేఖరం అన్నయ్యరాధా! నీవు అప్పగింతల నాడు ఏ అన్నను పట్టుకుని ఏడ్చావో అతను.'

'నాకు మతిపోలేదు. దయచేసి నాకు పిచ్చి ఎక్కించకండి'—ముఖం తిప్పేసుకుంది రాధ.

'రాధా!' పిలిచింది జానకి.

రాధ తలతిప్పింది.

'నాఇంటికి రావటానికే అంత పట్టుదల పడుతున్నావా రాధా! నిన్ను తీసికుని పోదామనే అంతదూరం నుండి ఎండలోనడచి వచ్చానమ్మా! మా ఇంటికిరావూ! నాచేతి భోజనం ఒక్కపూట తినవూ?' ప్రతిమిలాడింది జానకి.

'తిండికేం అంత ముఖం వాచిపోలేదు మీ సౌభాగ్యాలనే తీసికొని పోనక్కరలేదు' అంది రాధ

రెండోబెల్లు కొట్టాడు. పోర్టరు

ఇక లాభంలేదని చేతిసంచీలు జానకి కందించాడు రాజశేఖరం రాధకు చీర, జాకట్టుగుడ్డ శ్రీహరికి పొక్కాగుడ్డ పంచెల చాపుతీసి, రాధ నుదుటను బొట్టు పెట్టి ఒడిలో నుంచింది పసుపు కుంకం పొట్లాల నందించింది. జానకి బొట్టు పెడుతూంటే చిరాకుపడి బొట్టుఉన్నదా లేదా అన్నంతగా రాల్చుకుంది

'ఈ బట్టలు నీకూ మా తమ్ముడిగారికి' అంది జానకి. సూటుకేసుట్టాలవైపు వెంటకున్న మీద పురుగుల చూచినట్టు చూచింది.

'మినవసుర్ని నీ కిష్టమనిచేశాను. అత్తవారింటి కెళ్ళే ఆడపిల్లవు. చల్లదనానికి సాకం చలిమిడి చేసాను' అందిస్తూ అంది.

'ఆయన పెట్టేయూడి తిన్నా తీరదు ఆయినా పెట్టుకునేందుకు జాగాలేదు' అంది.

జానకి కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

రాజశేఖరానికి పరిస్థితి దుర్భరంగా ఉంది. 'వస్తాను రాధా! క్షేమంగా వెళ్ళినట్టు ఉత్తరం వ్రాయి. వస్తాను బావగారూ!' రాధ సమాధానంకోసం వేచిచూడకుండా ఇవతలపడ్డాడు. మూడోగంట కొట్టారు.

'వస్తాను రాధా!' అంటూ కన్నీళ్ళు తుడుచుకుంటూ ఇవతలి కొచ్చేసింది జానకి.

శ్రీహరి రాజశేఖరం వెనుకవస్తూ 'బాధపడకండి బావగారూ! దానితత్వమే అంత ..' ఇంకాఏదోచెప్పబోతూండగా ట్రైను కదిలింది.

రాజశేఖరం జానకి గబగబా ట్రైను దిగారు


శ్రీహరి చేతులూపుతూంటే నిరసంగా చేతు లూపాడు


ట్రైను కదులుతూంటే రాధకోసం చూశారు

రాధ తొంగి చూడలేదు.

ట్రైనువేగం పుంజుకుంది

ట్రైను వేగంగా కదులుతూంటే కసి కసిగా తిరిగి వట్టనిపించింది జానకికి. నేల దొక్కుకుంటానుకుంది. సాధ్యంకాలేదు. రాజశేఖరం చేతుల్లో వాలిపోయింది. ●





యర్రం చంద్రశేఖరం

జ రి గి న క థ

లక్ష్మయ్యగారొక మోతుబరి రైతు. శాంత ఆయనకి ఏకైక కుమార్తె. తల్లిదండ్రులు లేని మేనల్లుడు రామాన్ని చిన్నప్పటినుంచి తనే పెంచి పెద్ద చేస్తాడు. రామం చదువు హెచ్.ఎస్, సి.తో ఆపేసి వ్యవసాయపు పనులు చూసుకుంటాడు. అతను పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగా వుంటాడు శాంతను కాలేజి చదువుకు పంపిస్తారు కాలేజిలో ఆమెకి శారద అనే బీదవిద్యార్థిని స్నేహితురాలవుతుంది. శారద విషాదగాథ శాంతను కదిలించి వేస్తుంది. శారదకి ప్రభాకరం పరిచయమవుతాడు. ప్రభాకరానికి కాలేజిలో ప్రసాద్ స్నేహితుడవుతాడు ప్రభాకరం దుడుకు స్వభావాన్ని కని పెట్టి ప్రసాద్ అతని ప్రవర్తనని మార్చాలని ప్రయత్నం చేస్తాడు. రామంపై శాంతకి అభిమానం. శాంతలో మార్పుకి కారణం లవ గితం కాలేదు శారదకి సుందరానికి తలవనితలంపుగా నీరజతో పరిచయమయ్యింది నీరజ యింటికి వెళ్ళి ఆమె తండ్రికి వైద్యం చేసే భారం తన మీద వేసుకున్నాడు.

11

సుందరం వైద్యంతో సుందరరామయ్య గారు వారంరోజులలో కోలుకున్నారు. లేచి తిరుగుతూ సాయంకాలంపూట నెమ్మదిగా అలా బయటికి వెళ్ళి రాగలుగుతున్నారు.

సుందరాన్ని వారు ఎంతగానో పొగడ సాగారు. వారికి అతనిపైన సదభిప్రాయం ఏర్పడింది. అతను కూడా ఈ వారం రోజులలోనే వారికి సన్నిహితుడయ్యాడు. రోజుకు ఒకసారి తప్పకుండా వచ్చి చూసి వెడుతున్నాడు.

ఒకరోజు సాయంత్రం సుందరరామయ్యగారు బజారుకు వెళ్ళిరావాలనే ఉద్దేశ్యంతో బయలుదేరారు, ఎదురుగా సుందరం వస్తూ ఉండడం చూసి ఆగిపోయారు.

'ఎక్కడికో బయలుదేరినట్లున్నారే !' లోపలికి వస్తున్న సుందరం ప్రశ్నించాడు.

'అబ్బే! ఎక్కడికీ లేదు బాబూ! రేపు అమ్మాయి పుట్టినరోజు. చిన్న పార్టీ యిస్తానంటూ ఉంది. ఏవో సామాన్లు కావాలనీ, వాటిని తీసుకరమ్మని లిస్టొకటి యిచ్చింది. వెడదా మనుకుంటూండేసరికి నీవొచ్చావు' వారి ముఖంలో సంతోషం వెల్లివిరుస్తూ ఉంది.

'మీ ఆరోగ్యం ఎలా ఉంది? ఇప్పుడు కులాసాగా ఉంటుందా? మిమ్మలను చూసి పోదామనే వచ్చాను.'

'కులాసాగానే ఉంటుంది బాబూ. నీచేతి చలవవల్ల బాగయ్యాను. చిన్నవాడివైనా నాకు ఆరోగ్యాన్ని త్వరగా ప్రసాదించ గలిగావు.' వారి కళ్ళల్లో కృతజ్ఞత కనుపించసాగింది.

'నే చేసిందేముందండీ! నా స్థానంలో మరొకరున్నా అంతమాత్రం చేయలేక పోరు. నాపైగల అభిమానంతో మీరలా అంటున్నారు. మీ అమ్మాయిగారు కనుపించడంలేదు ఎక్కడికి వెళ్ళారు ?'

'రేపటి తన పుట్టినరోజు పార్టీకి స్నేహితులను పిలవడానికి వెళ్ళింది. బహుశా ఈపాటికి వస్తూ ఉండవచ్చు.'

'మంచిది. నే వెళ్ళొస్తానండీ ! నేను చెప్పిన మందులు మాత్రం జాగ్రత్తగా వాడుతూ ఉండండి' లేచి వెళ్ళపోతూ అన్నాడు సుందరం.

'అదేమిటి బాబూ! అమ్మాయి యిప్పుడే వస్తుంది' అని సుందరరామయ్యగారు అంటూ ఉండడం నీరజ రావడం ఒక్కసారే జరిగింది.

'హో.. డాక్టరుగారు వచ్చినట్లున్నారే ఒక్క నిముషంలో వస్తాను. కూర్చోండి అని లోపలికి వెళ్ళింది నీరజ.

'అమ్మా నీరజా... ! నేనలా బయటికి వెళ్ళొస్తాను. రేపటికి కావలసిన సామాన్లు తీసుకురావాలి' అని సుందరాన్ని చూస్తూ 'కూర్చో బాబూ! అమ్మాయి యిప్పుడే లోపలనుండి వస్తుంది' అని వెళ్ళిపోయారు సుందరరామయ్యగారు.

లోపలినుండి వస్తున్న నీరజను చూసిన సుందరం విస్తుపోయాడు సిమెంటుకలరు ట్రెరీకాటన్‌చీరె లదేరంగు జాకెట్టు, మెడలో సన్ననిరాళ్ళ నెక్లెసు ఎడమచేతికి ఖరీదైన రిస్టువాచీ, చలిస్తూ ఉన్న ఆ కాటుకకండ్లు అపర రతీదేవిలా ఉంది ఆమె.

రెప్పవేయకుండా కొన్నిక్షణాలు చూశాడు ఆమెను. అతను అలా చూడడంతో సిగ్గుతో మొగ్గైంది నీరజ. మెల్లిగా వచ్చి అతనికి ఎదురుగా కూర్చుంది.

ఆమె అందానికి ముగ్ధుడౌతూ 'ఈరోజు మీరు ఎంతో అందంగా ఉన్నారు.' అని ఆమె కళ్ళల్లోకి చిలిపిగా చూస్తూ అన్నాడు సుందరం.

ఆ చూపులు నీరజ హృదయాన్ని కలవరపరచి ఆమెకు గిలిగింతలు పెట్టాయి. సుందరంతో ఆమెకు పరిచయం కలిగినప్పటినుండీ నీరజ హృదయంలో ఒకవిధమైన సంచలనం కలగ నారంభించింది. ఆమె ప్రమేయం లేకుండానే ఆమె మనసు పదే, పదే అతనిని గురించి ఆలోచిస్తూ ఉంది. రాత్రిళ్ళు సరీగా నిద్రపట్టడంలేదు.

'రేపే నా పుట్టినరోజు. మీరు తప్పకుండా రావాలి?!' చిరునవ్వుతో అంది.

'అలాగే వస్తాను' అని ఒక చిన్న

తమాషా చేయాలనే ఉద్దేశంతో 'ఒంటరిగానే రావాలా ?' ఆమె ముఖంలోకి పరిశీలనగా చూస్తూ అన్నాడు.

గాభరాపడుతూ, వేగంగా కనురెప్పల్ని ఆడిస్తూ. 'అవుతే మీరు వివాహితులా?...' కళ తప్పిన ముఖంతో తడబడుతూ అంది.

'వివాహంజరిగి రెండు సంవత్సరాలైంది.'

'ఆఁ...' అని తెల్లముఖం వేసింది. 'క్షమించండి! నేను వేరే విధంగా ఊహించుకున్నాను.' ఆమెకు కన్నీరే తరువాయిగా ఉంది.

'ఎందుకండీ అంత కంగారు పడిపోతారు? నేను యింకా అవివాహితుణ్ణే!' నీరజ కళ్ళలోకి చిలిపిగా చూస్తూ చిరునవ్వుతో అన్నాడు సుందరం.

నీరజ ముఖకవళికలు మారిపోయాయి సంతోషంతో సుందరాన్ని చూస్తూ 'అబ్బ! నన్ను హడలగొట్టేశారు! మీరెంత చిలిపివారండీ!' అంది.

'పరీక్షలు దగ్గర పడుతున్నాయి. ఎలా చదువుతున్నారు?' నీరజ కళ్లలోని మెరుపులను గమనిస్తూ అన్నాడు సుందరం.

'బాగానే చదువుతున్నాను' అని మళ్లీ 'నన్ను మీరు' అని సంబోధించకండి. ఆ పిలుపును సన్నిహితులకు నిషేధించారు.'

'అంటే !' అర్థం కానట్లు నటిస్తూ చిలిపిగా అన్నాడు సుందరం.

'పోండి...మీరు నన్ను వేళాకోళం పట్టిస్తున్నారు' నిండుగా, హాయిగా నవ్వింది నీరజ.

'నీరజా! నీ హృదయాన్ని నే నెప్పుడో అర్థం చేసుకున్నాను. మరి నా గురించిన వివరాలు ఏమీ తెలుసుకోనక్కరలేదా?'

'అవసరంలేదు.' తన చూపులతో సుందరాన్ని కలవరపెడుతూ అంది.

'త్వరపడుతున్నావేమో?'

'లేదు. బాగా ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చాను.' నీరజ కళ్ళు సంతోషంతో మెరిసిపోతున్నాయి. సుందరం ఆ మెరిసే కళ్లల్లో తన ప్రతిబింబాన్ని వెదుకుతున్నాడు. వాకిట్లో రిక్షా ఆగిన చప్పుడు వినిపించి యిద్దరూ దూరంగా జరిగి కూర్చున్నారు.

సుందరరామయ్యగారు లోపలికి వచ్చారు. ఆ తర్వాత రిక్షావాడు ఒకటొకటే సామాన్లన్నింటినీ లోపలికి చేరవేశాడు.

'అమ్మా! రేపటి పుట్టినరోజు పండుగకు డాక్టరుగారిని ఆహ్వానించావా?' ఆప్యాయంగా కూతుర్ని చూస్తూ ప్రశ్నించారు.

'ఆహ్వానించాను. వస్తామన్నారు.'


'నీవు ఆహ్వానించాక రాకుండా ఎలా ఉంటారమ్మా ?' చిరునవ్వుతో అన్నారు సుందరరామయ్యగారు.

'నాన్నగారూ! రేపటికి కావలసిన చీరె కొనుక్కోవాలి. వెళ్ళొస్తానా?' [illegible] తన అర్థం సూచించే విధంగా సుందరం వైపు చూస్తూ అంది నీరజ.

మౌనంగా ఆమె ననుసరించాడు సుందరం—

'ఈడు— జోడు చక్కగా ఉంటుంది' సుందరరామయ్యగారి పెదిమల కదలికవల్ల పై మాటలు మెల్లిగా వెలువడ్డాయి.

* * *



సుమారు రెండురోజులుగా సుందరరామయ్యగారియింటికి వెళ్ళడంలేదు. ఆయన గారి ఆరోగ్యం మళ్ళీ చెడిపోయింది. అయినా మునుపటంత బాధ కలుగనందువల్ల అశ్రద్ధ చేశారు.

ఒకరోజు రాత్రి పదకొండుగంటల తర్వాత సుందరరామయ్యగారు బాధతో మెలికలు తిరిగిపోసాగారు. బాధ భరించలేక పెద్దగా మూల్గడం ప్రారంభించారు. నీరజ నిద్ర పోతున్నదల్లా వారు మూల్గుతున్న శబ్దానికి లేచింది. తండ్రి పరిస్థితి ఆమెకు ఎంతో భయాన్ని కలిగించింది. ఆ సమయంలో ఏం చేయాలో తోచలేదు. వంటమనిషి వెళ్ళి పోయి కూడా చాలా సేపైంది. ఆలస్యం చేస్తే ప్రమాదం ముంచుకు రావచ్చనే భయంతో అక్కడికి దగ్గరలో ఉన్న టాక్సీ స్టాండువైపు పరుగెత్తింది.

టాక్సీలో సుందరం రూముముందు దిగి తలుపు తట్టింది. గాఢనిద్రలో ఉన్నాడేమో తలుపు తెరవలేదు అతను. మరోసారి బిగ్గరగా పిలుస్తూ తలుపు తట్టింది నీరజ.

తలుపుతీసిన సుందరం నీరజను చూసి ఆశ్చర్యపోయాడు—

'ఇంత రాత్రపుడు వచ్చావేం?' ఆందోళన పడుతూ ప్రశ్నించాడు.

'నాన్నగారికి చాలా సీరియస్‌గా ఉంది. భయంతో ఏమీ తోచక టాక్సీలో తీసుకు వచ్చాను.' టాక్సీని చూపిస్తూ అంది.

సుందరం టాక్సీవద్దకు త్వరగావెళ్ళి సుందరరామయ్యగారిని చూశాడు. స్పృహ కోల్పోయి శ్వాస పీల్చుకోలేక ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. పరిస్థితి ప్రమాదకరంగా ఉందని ఊహించి నీరజవైపుతిరిగి 'నీరజా... మీ నాన్నగారికి వెంటనే ఆక్సిజన్ యివ్వాలి. ఆలస్యంచేస్తే ప్రమాదం, త్వరగా వెళ్ళాలి' [illegible] టాక్సీలో కూర్చోమని సంజ్ఞ చేస్తూ తను ముందుసీట్లో కూర్చొని గాంధీ హాస్పిటలుకు పోనివ్వవలసిందిగా డ్రైవరుకు చెప్పాడు.

ఏర్పాట్లన్నీ చకచక జరిగిపోయాయి. సుందరానికి బాగా పరిచయమున్న డాక్టరే డ్యూటీలో ఉండటంవల్ల పని తేలికగా జరిగిపోయింది.

'నీరజా ... ఇక [illegible] ప్రమాద పరిస్థితి దాటిపోయింది' [illegible] వైపు [illegible]

మల్లె తీగ..

జతో అన్నాడు సుందరం.

'నాకెందుకో భయంగా ఉంది. ప్రమాదం తప్పిపోయినట్లేనా?' రెండు కన్నీటి బిందువులు లైటు కాంతికి మెరుస్తూ ఆమె కనుకొలుకుల్లో క్రిందికి జారడానికి సిద్ధంగా ఉన్నాయి.

సుందరరామయ్యగారిని ప్రత్యేక రూములో ఉంచే ఏర్పాటు చేశాడు సుందరం. బాధ తగ్గడంవల్ల హాయిగా శ్వాస పీలుస్తూ మత్తుగా నిద్రపోతున్నారు వారు. ఆ గదిలో నీరజ, సుందరం తప్ప మరెవ్వరూ లేరు.

నీరజ పరిస్థితి సుందరానికి ఎంతో జాలి కలిగించింది. ఆమె రెండు భుజాలపై చేతులువేసి దగ్గరకు తీసుకొని ఆమె కళ్ళ నుండి జారడానికి సిద్ధంగా ఉన్న కన్నీటిని చిటికిన వ్రేలితో చిమ్మగొట్టి 'నీరూ ... నేనుండగా నీకెందుకంత భయం? నాన్న గారు ఒకటి రెండు గంటలలో నీతో మాట్లాడుతారు' లేడి కళ్ళలా బెదిరి పోతున్న ఆ కళ్ళల్లోకి జాలిగా చూస్తూ అన్నాడు సుందరం.

అతని భుజంపై తల ఆనించి మూగ బాధ ననుభవిస్తూ తన తండ్రికి ఆరోగ్యాన్ని కలిగించే భారాన్ని అతనిపై వదిలింది. అలా ఎంతసేపు గడిచిందో ఏమో? మత్తుమందు వల్ల కలిగిన మైకం నుండి తేరుకున్న రోగి కేకలు ప్రక్క గది నుండి వినపడడంతో సుందరం, నీరజలకు, బాహ్య స్మృతి కలిగి యిద్దరూ ఒకరి నుండి మరొకరు దూరంగా జరిగి నిల్చున్నారు. నీరజ ముఖంలోని ఆవేదనను చూడలేక 'నీవు ధైర్యంగా ఉండాలి నీరూ..! లేకపోతే నేనిక్కడి నుండి వెళ్ళిపోతాను.' బెదిరిస్తూ అన్నాడు సుందరం.

ఆ మాటతో వేటగాణ్ణి చూసిన లేడి లాగ గజ గజ వణికిపోయింది నీరజ.

'అలాగే ధైర్యంగా ఉంటాను. దయచేసి మీరు మాత్రం ఎక్కడికీ వెళ్ళవద్దు.' దీనంగా సుందరం వైపు చూస్తూ అంది.

తెల్లవారింది. ఉదయం ఏడు గంటలకు సుందరరామయ్యగారికి తెలివి వచ్చింది.

'అమ్మా నీరజా! నేనెక్కడున్నానమ్మా?' ఆశ్చర్యంతో నలువైపులా పరికించి చూస్తూ అడిగారు సుందరరామయ్య గారు.

'సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్‌లో నాన్నారూ!' అని జరిగిన విషయమంతా వివరంగా చెప్పింది నీరజ.

'అలాగా తల్లీ! నిన్నెంత బాధపెడుతున్నానమ్మా!' అని సుందరం వైపు తిరిగి 'బాబూ సుందరం. నీ ఋణం ఎలా తీర్చుకోవాలో అర్థం కావడంలేదు. రాత్రే కనక నీవు లేక పోయినట్లైతే అమ్మాయి ఒంటరిగా ఎన్ని యిబ్బందులు పడవలసి వచ్చేదో? ఈ మొండి వ్యాధితో అనవసరంగా నేను బ్రతికి ఉండి మిమ్మలను యిబ్బంది పెడుతున్నాను.'

'అవేం మాటలండి? ప్రత్యేకంగా మీ కోసం ఏ బాధలూ పడడంలేదు. ఈ వృత్తిలో యిటువంటివి మా కలవాటే! లేనిపోని ఆలోచనలతో బాధపడకండి. హాయిగా విశ్రాంతి తీసుకోండి.' అని నీరజ వైపు తిరిగి 'నీరజా. ఇక నీవు యింటికి వెళ్ళి స్నానం అదీ చేసి వచ్చెయి. నేను కూడా రూముకు వెళ్ళి నిత్యకృత్యాలు తీర్చుకొని వస్తాను. ఇక మీ నాన్నగారికే భయమూ లేదు.' అని నీరజవైపు చూస్తూ అన్నాడు సుందరం.

'నాన్నారూ నేను వెడుతున్నాను. ఈ విషయం రాత్రి మామయ్యగారికి చెప్పడానికి వీలులేక పోయింది. నేను స్నానం చేసి మామయ్యగారికి ఈ విషయం తెలిపి వారిని తీసుకువస్తాను.' అని వెళ్ళిపోయింది నీరజ.

'అలాగే వెళ్ళి రా తల్లీ!' అని విశ్రాంతిగా కళ్ళుమూసుకొని పడుకున్నాడు సుందరరామయ్యగారు.

పదిగంటలకల్లా నీరజ, శ్రీపతి, అన్నపూర్ణమ్మగార్లతో వచ్చింది. ఆ తర్వాత డ్యూటీ డాక్టరుగారిని కనుక్కొని తండ్రికి ఆహారం యిచ్చింది.

'అమ్మాయి వచ్చి చెప్పింది. కబురు వినేసరికి కాళ్ళు చేతులు ఆడలేదనుకో! కారణమేమీ లేకుండానే మా యింటి నుండి వెళ్ళిపోయారు ఇప్పుడు చూడు! నీరజ గుండె ధైర్యం గలది కాబట్టి ఎన్నో [illegible] విధంగా రక్షించగలిగింది. మీ చెల్లెలులాంటి అమాయకురాలే అయినట్లైతే ఏం జరిగి ఉండేదో?' మందలిస్తున్నట్లుగా అంటూ ఆయనగారి పరిస్థితికి జాలి పడ్డారు శ్రీపతి



తియ్యని మిఠాయి

'చెన్నాపట్నం చెఱుకో ముక్క
నీకో ముక్కా నాకో ముక్కా
న్యూట్రిన్ స్వీట్లు నీకూ నాకూ
తీయ తీయని నారింజ క్యాండీ
కమ్మ కమ్మని కొబ్బరి బోన్ బోన్స్
ఘుమ్ ఘుమ్ మనే అనాస టాఫీ
ఎన్నో గలవు **న్యూట్రిన్** స్వీట్స్
చెమ్మా చెక్కా చేరడేసి మొగ్గా
చెన్నాపట్నం చెఱుకో ముక్కా
న్యూట్రిన్ స్వీట్లు నీకూ నాకూ



NCM 15 TEL

nutrine

న్యూట్రిన కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు (ఆం. ప్ర.)

'బావగారూ! మన చేతిలో ఏముంది? మనం అనుకున్నట్లు ఎందుకు జరుగుతుంది? అంతా దైవఘటన!' అన్నారు సుందరరామయ్యగారు.

'అన్నయ్యా! మీకీ అవస్థలన్నీ ఎందుకు? అందరం కలిసి ఉందామంటే వినకపోతిరి. ఇప్పుడు చూడు అమ్మాయి ఎంత యిబ్బంది పడవలసి వచ్చిందో?' విచారపడుతూ అన్నారు అన్నపూర్ణమ్మగారు.

అంతలో అక్కడికి సుందరం వచ్చాడు. నీరజ సుందరాన్ని శ్రీపతిగారికి పరిచయం చేసింది. పరస్పరం నమస్కారాలు చేసుకున్నారు. ఒక గంట ఉండి శ్రీపతిగారు, అన్నపూర్ణమ్మగారు వెళ్ళిపోయారు.

'నీరజా...! ఎలాగూ ఈరోజు ఆదివారం రేపటి నుండి సక్రమంగా కాలేజీకి వెడుతూ ఉండు. పరీక్షలు దగ్గరపడ్డాయి. నాన్నగారి విషయం నే చూసుకుంటాను.'

'మీకు లేనిపోని శ్రమ కలుగు...' మాట పూర్తి చేయలేక పోయింది నీరజ.

'పర్వాలేదు. నీ చదువుకు భంగం కలిగితే సంవత్సరమంతా పడిన శ్రమ వృధా అవుతుంది.' అని ఎవరో పిలుస్తూ ఉండగా అక్కడినుండి వెళ్ళిపోయాడు సుందరం.

సుందరరామయ్యగారికి ఆస్త్మా పూర్తిగా తగ్గేందుకు ఆపరేషను చేయవలసి వచ్చింది. శ్రీపతిగారు అన్నపూర్ణమ్మగారు ప్రతిరోజూవచ్చి చూసి వెడుతున్నారు. నీరజ ప్రతిరోజూ రెండుసార్లువచ్చి వెడుతూ ఉంది. మధ్యలో ఏదైనా అవసరముంటే సుందరం కనుక్కుంటూ ఉన్నాడు.

క్రమంగా కోలుకుంటున్నారు సుందరరామయ్యగారు. పరీక్షలు మరీ దగ్గర పడడంతో నీరజ అటు శ్రద్ధగా చదువుతూ యిటు తండ్రికి కావలసిన ఉపచారాలు చేస్తూ ఉంది.

* • *


నీరజ పరీక్షలు పూర్తయ్యాయి. సుందరరామయ్యగారు పూర్తిగా కోలుకున్నారు. ఆపరేషను జరిగినతర్వాత ఆయాసం చాలా వరకు తగ్గిపోయింది. ఆస్పత్రిలో షుమారుగా యిరవై రోజులు ఉన్నారు. ఆ యిరవై రోజులూ సుందరం ఎంతో శ్రద్ధ తీసుకొని సుందరరామయ్యగారికి చక్కని ట్రీటుమెంటు జరిపించాడు. సుందరాన్ని తమ కుటుంబ వ్యక్తిగా, ఎంతో ఆప్యాయంగా చూడసాగారు వారు.

సుందరం హౌస్‌సర్జన్ షిప్ పూర్తి చేశాడు. అతనికి క్రితంరోజు రామందగ్గర నుండి వెంటనే రావలసిందని ఉత్తరంకూడా వచ్చింది. రూము ఖాళీచేసి వెళ్ళిపోవాలి.

ఆనందభవన్‌లో టిఫిను చేసివచ్చిన సుందరం ఆలోచనలో పడ్డాడు. 'నీరజ నన్ను ప్రేమిస్తూ ఉంది. కాని మనస్ఫూర్తిగా నేను ఆమెను ప్రేమించలేక పోతున్నాను. అందుకు కారణం? శాంత నా హృదయంలో తిష్టవేసుకొని కూర్చోవడం. అది సాధ్యపడే విషయమేనా? ఎలా సాధ్యపడుతుంది? రామమే తన కాబోయే అల్లుడని లక్ష్మయ్యగారు అందరితోనూ చెప్పడం నాకుతెలుసు. అయినా ఆమెపై ఆశను వదులుకోలేక పోతున్నాను. రామం... వాడు నా చిన్ననాటి స్నేహితుడు. మరి ... నేను శాంతపై ఆశలుపెంచుకొని వాడికి ద్రోహం చేసిన వాణ్ణవుతానేమో? శాంత నన్ను వివాహమాడడానికి యిష్టపడితే నేనెవ్వరినీ లెక్కచేయను. ఆమె యిష్టపడితే ఎన్ని యిబ్బందులనైనా ఎదుర్కొని ఆమెను వివాహ మాడతాను. రామం ఎంత ప్రాణస్నేహితుడైనా అతనికోసం నా సుఖాన్ని త్యాగం చేయలేను అసలు శాంత ఎలా యిష్టపడుతుంది? చిన్నప్పుడే ఈ విషయం ఒకసారి రుజువైందికూడా! శాంతనుగురించి ఆలోచించడంలో అర్థంలేదని లోగా జరిగిన ఒక సంఘటన రుజువు చేస్తుంది.

'అప్పుడు ముగ్గురమూ ఎంతోస్నేహంగా ఉండి ఒక్కదగ్గరే ఆడుకుంటూ ఉండే వాళ్ళం ఒకరోజు నేను ఒంటరిగా లక్ష్మయ్యగారి మామిడితోటలో శాంత అందంగురించి ఆలోచిస్తూ కూర్చున్నాను. అంతలో శాంత బావా. బావా, అంటూ రామాన్ని వెదుకుతూ వచ్చింది అక్కడికి.

'శాంతా! రామం యిక్కడ లేడ'ని చెప్పాను, అప్పుడే వికసించబోతున్న గులాబీ మొగ్గలా ఉంది ఆమె. ఆ రోజు తలంటు పోసుకుందేమో? జుట్టు ఆరడానికి ఒదులుగా జడవేసుకుంది. ఆరిన ఆ జుట్టు పిల్లగాలికి రేగి నుదురుపై నాట్యం చేస్తూ ఉంది. ఆమె జడలో మల్లెలు తమ వాసనను నలుప్రక్కలా విరజిమ్ముతున్నాయి. ఎర్రనిసిల్కు జాకెటు, లేత నీలంరంగు పరికిణా, వోణీలో ఆమె వనదేవతలా మెరిసిపోతూ ఉండడం నాకు పిచ్చెక్కించింది. రామం లేడని నేను చెప్పినతర్వాత వెనుదిరిగి వెళ్ళిపోబోతున్న ఆమెను వెనుకకు పిలిచాను. హంసలా వయ్యారంగా నడిచిపోతున్న ఆమె ఆగి వెనుతిరిగి ప్రశ్నార్థకంగా నావైపు చూసింది.



రమ్మని మళ్ళీ పిలిచాను. దగ్గరకు వచ్చింది. ఆమె కళ్ళల్లోకి చిలిపిగా చూస్తూ శాంతా బావలేదని అలా వెళ్ళిపోతున్నావేం? నాతో మాట్లాడ కూడదా?' అని ప్రశ్నించాను. నా చూపులకు ఆమె తడబడుతూ, కాలి బొటనవ్రేలితో నేలపై గీతలుగీస్తూ తల ఒంచుకొని నిలబడింది. 'శాంతా...శాంతా...' అని మత్తుగా పిలుస్తూ ఆశతో శాంత కళ్ళల్లోకి చూస్తూ ఆమెచేతిని పట్టు కున్నాను. ఆమె 'సుందరం ఏమిటిది?' అని నిలువెల్లా వణికిపోయింది కోపంతో. నిన్ను 'నా ప్రాణసమంగా ప్రేమిస్తున్నాను' అని ఎంతో ఆప్యాయతతో ఆమె కళ్ళల్లోకి చూస్తూ దగ్గరకు తీసుకొనే ప్రయత్నం చేస్తూ అన్నాను. కొలిమిమీద పెట్టితీసిన యినుపముక్కలా ఎర్రబడిన ముఖంతో ముక్కుపుటా లదురుతూ ఉండగా, కోపంతో కంపించిపోతూ తన బలంకొద్దీ నా చెంప మీద చాచి ఒక్క దెబ్బవేసింది. ఆ దెబ్బ లోని చురుకుతనానికీ నా కళ్ళల్లో నీరు తిరి గింది. అంతేకాకుండా ఈ విషయం రామంతో చెబుతానని బెదిరిస్తూ అక్కడి నుండి వెళ్ళడానికి వెనుతిరిగింది. నాకు ముచ్చెమటలు పోశాయి. ఆలోచించే వ్యవధి లేదు. ఈ విషయం రామానికి తెలుస్తే యింకేమైనా ఉందా ? డొక్క చీరేస్తాడు. బయంతో శాంతను బ్రతిమిలాడి, భంగపడి ఈ విషయం రామంతో చెప్పవద్దని ఒప్పించు కున్నాను.

'ఆ తర్వాత శాంతను కన్నెత్తి చూడ డానికే నేను భయపడేవాణ్ణి. ఇక్కడకు వచ్చిన ఐదారు సంవత్సరాలకు శారదతో సుల్తాన్ బజార్‌వద్ద కనుపించింది. ప్లాజా టాకీసువద్ద జరిగిన సంఘటన, ఆమె వైఖరి నాపట్ల సుముఖంగా ఉన్నట్లే తోచింది. ఆమె మనసు తెలుసుకోవడానికే ఆమెను అలా యిరకాటంలో పెట్టాను. ఆమెకు నాపై సద్భావమున్నట్లు అప్పటి ప్రవర్తనవల్ల నాకు తోచింది. అయినా 'స్త్రీ బుద్ధిః ప్రళయాంతకః' అని త్వరపడి రెండవసారి భంగపడకూడదు. అప్పుడు నేను సామాన్యుణ్ణి. మరి యిప్పుడో డాక్టరును. అధునాతన నాగరికతను జీర్ణించు కున్న వాణ్ణి.

'శాంత సుముఖంగా ఉన్నా, లక్ష్మయ్య గారు ససేమిరా ఒప్పుకోరు. శాంత పట్టు పట్టి మారాంచేసి ఎంతో ప్రయత్నంమీద తన తండ్రిచే ఒప్పించవచ్చు, కాని రామం యిది సాగనిస్తాడా? ఊరు ఊరంతా అతని మాటను జవదాటరు. వేదవాక్కుగా శిరసా వహిస్తారు. అటువంటి స్థానబలమున్న అత నిని నేను ఎదిరించగలనా? అందుకు వేరే మార్గమేదైనా ఉందా? ఒక్కటే మార్గం! శాంత నాతో లేచిరావడం! అది సంభవ మేనా? ఇన్ని అసాధ్యాలతో నిండిన ఈకార్య భారాన్ని వహించడం అవివేక మౌతుం దేమో? హుఁ...ఆ విధాలా పిరికిగుండెతో ఆలోచిస్తే యిక పని అయినట్లే! ధైర్యం చేస్తాను. ఊరివారంతా ఒక్కటైనా సరే! లక్ష్మయ్యగారు, రామం ఎంతగా తమ పట్టుదలపై నిల్చున్నాసరే! నా కార్యాన్ని నెరవేర్చు కుంటాను. నాకు కావలసిందల్లా శాంత. ఆమెలేని నా జీవితం అసంపూర్ణంగా ఉంటుంది. ఏదైనా పథకం ఆలోచిస్తాను. రామం పేరు చెబితేనే శాంత మండిపడేట్లు చేస్తాను.

'మరి! నీరజో? పాపం గుడ్డిగా నన్ను ప్రేమిస్తూ ఉంది. ఆమెనుండి తప్పుకు

తిరిగాలని ఎంతో ఆలోచిస్తూ కూడా తప్పుకు తిరగలేకపోతున్నాను. నీరజ కళ్లల్లో అటువంటి ఆయస్కాంతశక్తి ఉంది. మరి... అటువంటప్పుడు దగ్గరకు రావాలని విశ్వప్రయత్నం చేస్తున్న నీరజను దూరం చేసుకొని శాంతను పొందే ప్రయత్నం చేయడం అందని ద్రాక్షపండ్లకు ఆశించి నట్లౌతుందేమో ? అయినా ఫర్వాలేదు. ప్రయత్నిస్తాను. అంతవరకూ నీరజకు ఏ సమాధానమూ తేల్చి చెప్పను. ఇష్టం లేకున్నా మా ఊరు వెళ్లడానికి ఒప్పుకున్నది రాముం మాట తీసివేయలేక కాదు. శాంతను వాదాన్నిగా చేసుకోవాలనే కోరికతో అంగీక రించాను.'

తనలో రేగిన ఆలోచ నాతరంగాలనుండి తేరుకొని ఒక నిర్ణయానికి వచ్చాడు సుందరం. శాంతను తనదాన్నిగా చేసుకోవా లనే కాంక్ష అతని వివేకాన్ని, ఆలోచనా శక్తిని వెనుకకు నెట్టింది. అది అక్రమ మనే ఊహ అతని మనసుకు తట్టనేలేదు. 'బహుశా శాంత, శారద లిద్దరూ ఈ పాటికి యింటికి వెళ్లిపోయే ఉండి ఉంటారు. సుందరరామయ్యగారికి, నీరజకు చెప్పి ఈరోజే యింటికి వెళ్లిపోతాను' అని అనుకుంటూ లేచి డ్రెస్ చేసుకోసాగాడు సుందరం.

* * *

'హల్లో ! డాక్టరుగారా ? రండి' తను కూర్చున్నచోటునుండి లేచి ముందుకు నడిచి వెళ్లి ఎదురుగా వస్తున్న సుందరాన్ని లోప లికి ఆహ్వానించింది నీరజ.

'నీరజా ! పరీక్షలు బాగా వ్రాశావా ?' కుర్చీలో కూర్చొని అడిగాడు సుందరం.

'బాగానే వ్రాశాను. మీరు వస్తారని వారం రోజులనుండి ప్రతిరోజూ ఎదురు చూస్తున్నాను. ఇవ్వాళ్టికి వచ్చారు.' ఆమె కంఠంలో బాధ ధ్వనించింది.

'వీలుపడలేదు... వద్దనుకొనే సరికి ఒక స్నేహితుడు రావడం నా టైము చేస్తూ ఉండడం జరుగుతూ ఉంది. ఈరోజు మా ఊరికి వెడుతున్నానని చెప్పి పోదామని వచ్చాను.'

ముఖంలో రంగులు మారాయి. వంచిన తల ఎత్తలేకపోయింది. ఆమె బాధను గుర్తించి సుందరం. మెల్లిగా తన చేతితో ఆమె ముఖాన్ని పైకెత్తాడు.

ఊం ల్లె లు...

కన్నీటితో నిండిన ఆకళ్లు, జాలిగొలిపే మాపులు సుందరం హృదయాన్ని కలచి వేశాయి.

'ఏమిటిది? ఈవిధంగా నా కోసం బాధ పడుతూన్న ఈమెను వదిలి ఎండమావుల కోసం పరుగెడుతున్నానా ? అలా ఎందు కనుకోవాలి ? శాంత పొందశక్యం కాని అంత ఉన్నతస్థానంలో ఉందా ? నన్ను, గ్రామాన్ని పోల్చిచూస్తే ట్యూబులైటు ముందర జీరో బల్బులా వెలవెలపోతాడు రామం ఆమెను పొందే ప్రయత్నం మాత్రం తప్పకుండా చేస్తాను. జయాపజయాలు దైవాధీనాలు.

'ఏమిటండీ ఆలోచిస్తున్నారు?' నీరజ మాటలకు ఈ లోకంలోపడిన సుందరం 'ఏమీలేదు. నాన్నగారికెలా ఉంది? కులాసా గానే తిరుగుతున్నారా?'

'మీ దయవల్ల కులాసాగానే ఉంది. పడు కొని నిద్రపోతున్నారు. లేపమన్నారా ?'

'నిద్రపోతున్న వారిని లేపడమెందుకులే నీరజా?'

'మళ్లీ ఎప్పుడొస్తారు?'

'నీవు కోరినప్పుడు. నేను వ్రాసిచ్చిన మందులు జాగ్రత్తగా వాడుతూండమని నాన్నగారితో చెప్పు. బహుశా యికముందు మీ నాన్నగారు జబ్బుతో ఎక్కువగా బాధ పడరు. ఆపరేషను చేయడం వల్ల ఆస్తమా అంత ఉధృతంగా రాదు. దగ్గు కూడా యిప్పుడు వాడుతున్న మందులవల్ల చాలా వరకు తగ్గిపోతుంది. ఇంకా కొంత కాలం ఆ మందులే వాడితే పూర్తి ఆరోగ్యం చేకూరుతుంది.'

'మీరు వెళ్లుతున్నారు. నాకెలాగా ఉంది. మీతో పరిచయం కలిగినప్పటినుండీ నాన్న గారి అనారోగ్య విషయం నన్ను బాధించ టంలేదు. నా పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుందేమో?'

'బాధపడకు. మా ఊరు యిక్కడికి దగ్గరే! ఒక కార్డుముక్క వ్రాస్తే చాలు, వెంటనే వచ్చేస్తాను. అయినా చెప్పానుగా మీ నాన్నగారు కోలుకుంటున్నారు. ఇక ఫర్వాలేదు.'

'పోనీ నాన్నగారిని లేపుతాను. ఐదు నిము షాలు వారితో మాట్లాడి ధైర్యం చెప్పి వెళ్లండి. 'నన్నెందుకు లేపలేదని' కోప్పడ తారు కూడాను.' దిగులుతో అంది నీరజ.

సుందరం వెళ్లిపోవడం ఆమెకు ఏ మాత్రం యిష్టంలేదు. వెళ్లవద్దని చెప్పేంతటి చనువు యింకా వారిద్దరి మధ్య ఏర్పడ లేదు. అయినా ధైర్యం చేసి అడిగింది.

'పోనీ మీరిక్కడే ఉద్యోగ ప్రయత్నం ఎందుకు చేయకూడదు?'

'అక్కడికి వెళ్లాలని నాకు కూడా ఉత్సాహంగా లేదు కాని నా బాల్య మిత్రుని మాటలు తీసివేయలేక వెడుతున్నాను. అక్కడ నేను ఎంతకాలం పని చేయగలనో నాకే తెలియడం లేదు.'

అప్పుడే మెలకువ వచ్చిన సుందర రామయ్యగారికి హాలులో సుందరం మాటలు వినిపించాయి. లోపలికి వెళ్లి ముఖం కడు క్కొని వారున్న చోటికి వచ్చారు

'బాబూ! ఈ మధ్య కనుపించడం లేదేమిటి?'

'వారి స్నేహితులమధ్య మనను మర్చి పోయారు నాన్నారూ!'

'అబ్బే! అదేమీ లేదండీ!'

'వారు ఊరికి వెళ్లిపోతున్నారు. ఆ విషయం చెప్పడానికే వచ్చారు.'

'అవునండీ!' అని విషయమంతా క్లుప్తంగా చెప్పాడు సుందరం.

'వెళ్లక తప్పదా బాబూ! నీతో ఒక ముఖ్య విషయం చెప్పాలనుకుంటున్నాను.'

ఆయనగారు చెప్పబోయే ముఖ్య విషయ మేమిటో ఊహించుకున్న సుందరం 'నేను ఉద్యోగం చేయబోతున్న ఊరు యిక్కడికి దగ్గరే! ఇక్కడికి వచ్చినప్పుడల్లా కలుస్తుం టాను. ఆహారం విషయంలో, ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండండి. నేను అడ్రసు యిచ్చి వెడతాను. అవసరమను కున్నప్పుడు వ్రాస్తే వెంటనే వస్తాను.'

సుందరరామయ్యగారు యిక ఆ విష యంలో వత్తిడి చేయలేక పోయారు. ఐదునిముషాలు కబుర్లు చెప్పి తను వెళ్ల బోయే బస్సుకు టైము అవుతుందని వారికి చెబుతూ వెళ్లిపోయాడు సుందరం.

ఆప్తమిత్రుడొకడు దూరమౌతున్నాడని బాధపడ్డారు సుందరరామయ్యగారు. నీరజ స్థితి యిక చెప్పనక్కరలేదు.


(ఇంకా ఉంది)

[illegible]

కె.సి.పి. & దుర్గా సిమెంట్‌లో గట్టితనం, భద్రత మరియు స్థిరత్వం ఉన్నాయి

గట్టితనం, భద్రత, స్థిరత్వం తయారీలో:

అత్యుత్తమమైన నాణ్యతగల సిమెంట్ మాత్రమే మీకు అందేటట్లు చేయడానికి చక్కని సాధనసంపత్తివున్న ప్రయోగశాలలో, ఉన్నతార్హతలుగల సాంకేతిక నిపుణులు గంట గంటకీ, రోజు రోజుకీ, వారం, వారం, నెల, నెలా ఉత్పత్తిలో ప్రతి దశలోనూ పరీక్షలు జరుపుతారు.





'ఉచిత సాంకేతిక సలహాలకు క్రింది వారిని సంప్రదించండి
ది సిమెంట్ సర్వీసెస్ బ్యూరో, 6 "గ్రోవ్" మద్రాసు-1'



ది కె.సి.పి. లిమిటెడ్.

38, మౌంట్ రోడ్డు, మదరాసు-2

ది ఆంధ్రా సిమెంట్ కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీసు, విజయవాడ


DIRECTOR
DIRECTOR
Sarzadal


VOTE FOR
VOTE FOR
VOTE FOR
VOTE FOR
VOTE FOR
VOTE FOR
IN
POLLING BOOTH
VOTE FOR
VOTE FOR
OUT

'ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి,' ఆంధ్ర పత్రిక వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము.— సం॥

వారఫలం

26-3-1971 శుక్రవారం మొదలు
1-4-1971 గురువారం వరకు

మేషం : కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన శ్రమ కలుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది వారం మధ్యలో ప్రయాణాలు ఫలిస్తాయి. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వృషభం : వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాల్లు తిరిగి అనుకూలంగా ఉంటాయి

స్త్రీలకు— నూతన విషయాలను తెల్సుకొంటారు. దైవకార్యాలు నెరవేర్చుతారు

మిథునం అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి ప్రయాణాలు ఫలిస్తాయి సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును వ్యతిరేకమైన వార్తలను వింటారు.

స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. సాహిత్య కళా రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

కర్కాటకం వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి రావలసిన డబ్బు సమయానికి అందగలదు అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి.

స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు బంధువులకు సహాయం చేయగలరు

సింహం : వృత్తిలో శ్రమ కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది వారం మధ్యలో నూతన వ్యవహారాలు లాభిస్తాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆందోళన కలుగుతుంది శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కన్య : వ్యాపారంలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు ప్రయాణాలోచనలు చేస్తారు. వారం మధ్యలో వ్యతిరేక పరిస్థితి యేర్పడుతుంది. కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయ డానికి ప్రయత్నిస్తారు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

తుల అనవసరమైన సందేహాలు కలుగుతాయి. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడుతాయి. వారం ఆఖరులో చికాకులకు గురి కాగలరు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది

స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. దైవ కార్యాలు నెరవేరుతాయి.

వృశ్చికం : వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. ఆడంబర కోసం వ్యయం చేస్తారు వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాస వస్తువులు కొంటారు

ధనుస్సు అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది పుణ్య కార్యాలు చేస్తారు

మకరం వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మీకు ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు.

స్త్రీలకు— సంతోషకరమైన వార్తలను వింటారు. అలంకార వస్తువులు కొంటారు.

కుంభం : వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. వ్యాపారంలో పోటీవారితో పోటీ తగ్గుతుంది. వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది


స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి బంధుమిత్రులను కల్సుకొంటారు


మీనం అన్ని వ్యవహారాలు అనుకొన్నట్టుగా నెరవేరతాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది నూతన వ్యవహారాలు లాభిస్తాయి అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

—మహేష్

చిన్న చిన్న డప్పా బిస్కట్లు






చక్రా-70 బ్రిటానియా బిస్కట్లు మాత్రమే ఇవ్వగల ప్రత్యేకమైన రుచి

సైజులో చిన్నవి. తినడానికి అనుకూలమైనవి.
మీరు చెల్లించే డబ్బుకి ధారాళంగా కొనుక్కోవచ్చు
గరగరలాడుతూ ఉండే చక్రా-70 రుచికరమైనవి.
ఎన్ని తిన్నా తనివి తీరదు.

బ్రిటానియా

అంతటా నాణ్యత

BBC/6167



అతనిలక్ష్యం

గుళ్ళపల్లి సుందరమ్మ

జరిగిన కథ

రఘు, రామం, వేణు ముగ్గురూ అన్నదమ్ములు. వాళ్ల ముద్దుల మరదలు సుధ. సుధ కుంటిపిల్ల. సుధ తల్లి జానకమ్మ బర్మానుంచి బాధితురాలిగా వచ్చిన జానకమ్మకి ఆశ్రయమిచ్చారు శర్మగారు ఆయన భార్య పార్వతమ్మకి సుధ అంటే ఎనలేని అభిమానం రఘు సుధ మీద ఎక్కువ అభిమానం చూపిస్తూ వుండటం రాధ కనిపెడుతూనే వుంది. రఘుని ఆకర్షించడానికి రాధ హౌస్ సర్జరీకి విశాఖ చేరింది. మంచి డాక్టరనిపించుకోవాలని, లక్ష్యాన్ని సాధించాలని రఘు కోరిక దగ్గరజేరిన రాధ ఆకర్షణనుంచి తప్పుకుంటూ మనసు లక్ష్యంవైపు కేంద్రీకరిస్తుంటాడు రఘు. సుధ వివాహం కోసం చేసే ప్రయత్నాలు రఘు సలహా మీద జానకి ఆపు చేస్తుంది. రఘు మనస్సు పరిపరివిధాల పోతున్నది సుధకి అన్యాయం చేస్తున్నానేమో అని అతను బాధపడుతున్నాడు. సుధ కాలిని ఆపరేట్ చేశారు. సుధ ఇప్పుడు అందరిలాగా నడవగల్గుతున్నది.

14

మనుష్యులలో, స్వతహా వస్తూండే ఈ అలవాట్లకీ కాలానికీ ఏవిధమైన సంబంధమూ ఎప్పుడూ వుండదు అయినా ఎంతో లోతైనదనుకుంటూ మళ్లీ ఆ మనసులోని మాటల్నీ, భావాల్నీ గేలంవేసి లాగాలనుకోవడం ఎంత అసభ్యమో, ఆలోచించి చూడండి. ఎప్పుడైతే వారిభావాల్ని అంత లోతుగా దాచి ఉంచారో అప్పుడే అవి తెలియజేయవలసిన వారివద్దతప్ప వాట్లని బయటపెట్టరన్నది, అందరికీ అర్థమయ్యే సంగతేగా! అందువల్ల ఈ విషయాన్ని గురించి ఇక చర్చే అనవసరం' అనేశాడు రఘు అనుకోకుండా. ఈ విధంగా తన నిశ్చయాన్ని తెల్పేందుకో మార్గం ఏర్పడ్డందుకు ఆనందిస్తూ,

అయితే సుధ సంగతో?

ఏళ్ల తరబడి, ఎన్నెన్నో ప్రయత్నాల్సేసీ ఏ కొంచెం ఆమాకీ పైకి తియ్యలేక పోయిన ఈ సమస్యని 'ఏదో ఇదొక సాధారణ విషయం. దీన్ని తేల్చుకుందుకు ఎందుకు నీకంత ఆందోళన' అన్నట్లు ఎంత సులువుగా పరిష్కరించేశాడీ రఘు అనుకుని చాలా చిరాకు పడిపోయింది రాధ

అటు నన్నట్లు అతని భావాల్ని తెల్సుకోవలసినవాడు అతనికి వేరేవున్నట్టు స్పష్టం చేస్తున్నా తనెందుకింకా అవి తెల్సుకోవాలని ఇలా తహతహలాడ్డం?

అదీగాక ఏదో ప్రపంచమంతా గొడ్డుపోయిందన్నట్లు, తనెందుకు ఇతన్నిలా ఆశ్రయించి నిరాశపడాలి? ఇంతకీ, తనేమన్నా అనాకారా, విద్యావిహీనురాలా. గతిలేనిదా, ఎందుకని ఇంత దైన్యపడాలి తను. ఏదో, మమకారంకొద్దీ, అతనిమీద మనసు పడిందే గాని, తను 'సరీ' అంటే వాలుననుకుని తనకోసరం నిరీక్షిస్తూంటేటట్టి ఇతని తలదన్నేవా రెందరెందరో'

ఇలా పరుగురెత్తాయి రాధ ఆలోచన్లు.

'మరీ! ఉదరగాలిగా వుంది. ఇంక లోపలికెళ్దామా?' అన్నాడు. తన కుర్చీ పట్టుకులేస్తూ రఘు. మాట్లాడకుండా రాధ లోపలి కెళ్లిపోయింది. రఘుమాత్రం వరండాలో కుర్చీవేసుకుని ఏదో పుస్తకం చదువుకుంటూ కూర్చున్నాడు. ఇంతలో ఫుల్‌సూటులో సవిలాసంగా ఈలవేసుకుంటూ వచ్చాడు చంద్రమౌళి.

'హల్లో, రండి' అంటూ మరో కుర్చీ ముందుకు తోశాడు రఘు తను కూర్చునున్న పళాన్నే.

'రాధ ఇంకా రాలేదా' అతనికళ్లు అందుకే వెతుకుతున్నాయి.

'లోపలున్నట్లుంది' పొడిగా అన్నాడు రఘు.

'అలాగా' అంటూనే పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ గుమ్మం తెర వత్తిగించుకు లోపలికెళ్లిపోయాడు చంద్రమౌళి. 'రాధతో తప్ప, నీతో నాకేమీ నిమిత్తం లేదుసుమా' అన్నట్లున్న అతని ప్రవర్తన రఘుకి కొంచెం కష్టంగానే అనిపించింది. అయినా తను రాయవెల్లూరు నొచ్చినప్పట్నుంచీ, అతని రాకపోకలు ఎక్కువగానే వున్నట్లు రఘు గ్రహించాడు. అదీగాక, మొదట్నుంచీ ఇతని ప్రయత్నం రాధ పరిచయం కోసరం మాత్రమేనని అనిపించడంతోపాటు ఎప్పుడూ సిగరెట్ తాగుతూ విలాసచేష్టలు చేస్తుండే చంద్రమౌళి యందు మొదట్నుంచీ రఘుకి మంచి అభిప్రాయం లేదు.

'సరదాగా షికారు వెళ్దాం వస్తారా' విధిలేక అడిగినట్టుగా అన్నాడు చంద్రమౌళి మెట్లుదిగి వెళ్లిపోతూ అతని పక్కనే అంటే అంటుకొంతదగ్గరగా నడుస్తున్న రాధ అదీ అనలేదు సరికదా, రఘువేపు చూడనన్నా చూడలేదు.

'సారీ, నాకొంచెం కోల్డుగావుంటూంది' అన్నాడు ఒక్కమారు వారిద్దరివేపూ చూసి మళ్లీ తలదించేసుకుంటూ రఘు. వారిద్దరూ వెళ్లిపోయారు చంద్రమౌళి వదిలివెళ్లిన అత్తరుల పరిమళంమాత్రం ఇంకా అక్కడ గుబాళిస్తూనే వుంది.

'హు ఇంత చంచలమైన దన్నమాట ఈ రాధ మనసు.' అని ఏవేవో ఆలోచించుకుంటూ పోయిన రఘు మనస్సు మళ్ళీ,

'అయినా ఆవిణ్ణి శాసించేందుకో అనుమానించేందుకో తనకేం అధికారం వుంది' అనుకుని మళ్లీ సర్దుకుంది.

'అయితేమాత్రం! నీ దేశం, నీ జాతి, నీ ఊరు. మరి ఆ పిల్ల మంచిచెడుగులు నిన్ను బాధించడంలో ఆశ్చర్య మేముంది'

అంటూంది, ఏ మూల్నుంచో అంతరాత్మ.

ఇంతకీ ఈ విషయంలో కల్పజేసుకోవడమా, మానుకోవడమా, ఇదో కొత్త బాధొచ్చిపడింది రఘుకి. ఆరోజు కారోజు రాధ ప్రవర్తనలోని మార్పు చూస్తుంటే రఘుకేదో వంచనన్నట్లుగా అతని మీదేదో కక్షసాధించేటందుకు నడుం కట్టుకున్నట్లుగా తోస్తోంది రఘుకి.

తరుచూ చంద్రమౌళి ఇక్కడే భోజనం చేస్తూండడం, తన రాకపోకల్తో నిమిత్తం లేకుండా ఇద్దరూ టిఫిన్లూ, భోజనం కానిచ్చేస్తూండడం, రాత్రి పది గంటల దాకా హాల్లో పేకాటా, వెకవెకలూ, పకపకలూ. వార్ని ఏం అనాల్నో? ఏం అనకూడదో? ఏమీ తోచడం లేదు రఘుకి.

తనతో ఏ నిమిత్తమూ లేకుండా వారలా వుంటున్నప్పుడు తను హాల్లో కూర్చోవడం కన్నా తన గదిలో కెళ్లిపోతే బాగుంటుందేమోననే అనిపించేది రఘు.

అయితే వారంతా అయోగ్యతగా వున్నా, తనూ వారికింకా అనువివ్వడం తన సభ్యతకి ఏమీ బాగుండదనుకుని ఏదో చదువుకుంటూ ఎడంగా ఆ హాల్లోనే కూర్చునేవాడు రఘు మొదట్లో. అల్లా రాగానే, వెళ్లేముందూ నామకానికోసారి తనని పల్కరించే చంద్రమౌళి కాలక్రమేణా అది కూడా మానేశాడు. అయినాకూడా రాధని ఇంకా బొత్తిగా విచ్చలవిడిగా వదిలెయ్యడం అంటే, రఘుకి మనసొప్పడం లేదు. అది ఒకరి పతనాన్ని సహించలేని ఒక పవిత్ర భావం అంతే.

ఇంతకీ రాద అటువంటి కేవలమైన అలవాట్లూ, అభిప్రాయాలూ కలది కాదన్నది రఘుకి బాగా తెలుసు. కేవలం తననేదో అవమానం చెయ్యాలన్న మూర్ఖభావంతో మాత్రమే ఇలా ప్రవర్తిస్తూందన్నదీ, రఘుకి తెలుసు. అయితే ఈ దృష్టితో మాత్రమే ముందూవెనక లాలోచించకుండా మొండిగా ప్రవర్తిస్తూన్న ఈ ప్రవర్తనని, నిజంగానే రాధ నెలాగైనా చేజిక్కించుకోవాలన్న ప్రయత్నంలో వుండే చంద్రమౌళి ఈ అవకాశాన్ని పురస్కరించుకుని ఏ అవినీతికన్నా తలపడ్డాడంటే పుట్టిడిక రాధ భవిష్యత్తు ఎంత ఘోరంగా పరిణమిస్తుంది?' ఇదే రఘు బాధ.

అదీగాక మొగుడు కొట్టినందుక్కాదన్న' సామెతలాగ ఇంటిలోని పరివారం మొదలైన వారంతా, ఈ విపరీతపు మార్పులకి రాధతో పాటు తననీ ఏ అపార్థం చేసుకుంటారో ననికూడా రఘుకి చాలా బాధగా వుంటూండేది.

అసలు, చంద్రమౌళి చెల్లెలు హాస్టల్లో వున్నప్పుడే ఇతను ఒకరిద్దరు నర్సుల వద్ద అసమంజసంగా ప్రవర్తించిన కారణంగా కొన్ని గొడవల్జరిగాయి కూడా. తన తోడి డాక్టరొకతను, అదివరకే ఈ చంద్రమౌళివల్ల బతుకే నాశనం చెయ్యబడ్డ కొందరి చరిత్రల్ని, తప్పతాగి పోలీసు చేతుల్దాకా వెళ్ళిన అతని దురలవాట్లూ మొదలైన అతని లీలలన్నీ మిగతా వారివద్ద వల్లిస్తూండడం ఎన్నిమార్లో విన్నాడు రఘు. అటువంటి చంద్రమౌళితో రాధ ఇంత చనువుగా ప్రవర్తించడం చాలా హైన్యమనిపించడమేగాక ప్రమాదమైన పనని కూడా అనిపించింది రఘుకి. ఇన్నాళ్లబట్టీ రాధ తనయందు అభిమానం చూపుతూ ప్రవర్తించిందంతా స్వలాభం కోసరంతప్ప నిజమైన సద్భావం తనయందుండి కాదనీ



తను రాధ విషయంలో తన అభిప్రాయం సూచనమాత్రం తెలియపరిచేసరికీ ఆ కాంక్ష క్రోధంగా మారిపోయిందనీ ఇందు మూలకంగా బాగా అర్థమయిపోయింది రఘుకి. అందువల్ల 'ఇంకా నయం చపలత్వంకొద్దీ ఆ అందానికి మురిసి తను లొంగిపోలేదు. అనుకుని సంతోషించాడు రఘు.

అంతేకాదు ప్రతిఫలాపేక్షన్న మాటలేని సుధ నిర్మల ప్రేమముందు. రాధ తత్వాన్ని తల్చుకుందుకూడా హేయంగా అనిపించిం దతనికి. తనయందూ తన భవిష్యత్తుయందూ సుధకెంత తాపత్రయం? ఈమాట అనుకోగానే ఈఏడాది సుధ్యా సుధకీ తనకీ ఉత్తరాలద్వారా జరిగిన వాదనల్నీ గుర్తుకొచ్చాయి రఘుకి. ఉత్తరమంతా బావకి ఆనందాన్నిగూర్చే సంగతులు, ఆరోగ్యం విషయమై బావ అనుష్ఠించాల్సిన విధులూ, అదే పిచ్చిగా వైద్యం గొడవల్లో పడి మునిగితేల్తూ వుండక, కొంచెం మనసుకి హాయినిచ్చే కులాసా కాలక్షేపాలూ చేస్తూండ వలసిందిగా చిన్న చిన్న మందలింపులూ రాసి, ఎక్కడో ఒకచోట బావ భవిష్యత్తు సుఖంగా జరగాలని తను ఆశిస్తూన్న సూచనా ఇముడుస్తూ రాస్తూండేది సుధ.

సుధ కాలు వైద్యానికి ముందురోజు సుధకి బెంగతోచకండా వుత్సాహంగా వుంచాలనుకుని సుధ మంచందగ్గరగా కుర్చీవేసుకూర్చుని జానకినికూడా భోజనంచేసి రమ్మని పంపించేశాడు రఘు.

అయితే అతని అభిప్రాయం సుధని తృప్తి పరచడం అయితే సుధ అభిప్రాయం అతని పెళ్ళినిగురించి అతని అభిప్రాయం తెల్సుకుని తనూ హెచ్చరించాలని. అందువల్ల అతను ఎన్నిమార్లు మాటమార్చినా సుధ మళ్ళీ ఆమాటల్లోనే దింపడంచూసి ఇక తప్పనిసరిగా తనూ తన అభిప్రాయం బయట పెట్టేసేందుకే నిశ్చయించాడు రఘు. అదీగాక అందువల్ల సుధకి మరి కొంత ఆనందం కల్గుతుందని అతని అభిప్రాయం. అయితే సుధ సులువుగా, అందు కంగీకరించక పోవడం అతని కాశ్చర్యాన్నే కల్గించింది. అబ్బ! బావ సుఖం కోసరం తన స్వసుఖాన్నే త్యాగంచేసేందుకు సిద్ధపడుతూందా సుధ? అనుకుని ఆ నిర్మల ప్రేమకి ముగ్ధుడైపోయాడు రఘు. ఈ

అతని లక్ష్యం

జ్ఞాపకంరాగానే తన గదిలోకెళ్ళి కూర్చుని లైటు ఆఫ్‌చేసేసి ఆనాటి సంభాషణని. గుర్తుకు తెచ్చుకుందుకు ప్రయత్నించాడు రఘు.

తను వెళ్ళడంతోనే హాస్పటల్ వరండాలో బెంచీమీద కూర్చుని ఏదో తర్కిస్తున్న కుంటివాళ్ళు తన వాళ్ళంతా కుతూహలపడి నారు.

'మునుపటికన్నా ఇప్పుడే బాగున్నట్టున్నావే రఘూ' అని. అయితే సుధ?

'ఇదేమిటి బావా! ఇలా అయిపోయావ్?' అంది అతని చూడగానే విస్తుబోతూ.

'బాగుంది అందరూ నేనెంతో ఆరోగ్యంగా కనుపిస్తున్నానంటే—

'ఏమో ఈ ఆరునెలల్లోనూ ఆరేళ్ళు పెద్దవాడివై పోయినట్టని పిస్తున్నావ్ నాకంటికి' అంది సుధ.

నిజం. మితిమించిన ఆలోచనవల్ల తను అలా అయిపోయాడనుకోవడంలో ఆశ్చర్యం ఏమీలేదు, అయితే తనని బాగా తెల్సుకున్న సుధ ఒక్కర్తెకే ఆమార్పు తెలిసొచ్చింది.

'అక్కడా నీవైద్యపు గొడవల్లోనే మునిగి పోతున్నావా. లేక ఆ చుట్టుపట్ల ఏవైనా చూసొస్తున్నావా బావా?'

'ఏవో ముఖ్యమైనవి కొన్ని చూశాం. అంతే.!

'ఫోటోల్తియ్యలేదూ' మరి.

'లేశా, తెచ్చానో లేదో గుర్తులేదు ఆ ఫోటోల్లో చాలావరకూ తనని రాధని కలిపి అక్కడి స్నేహితులు తీసినవే అవడాన్ని అందువల్ల సుధ వాట్లని చూస్తే నివన్నీ అపార్థంచేసుకుంటుందేమోనన్న జంకువల్ల అలా అన్నాడు రఘు.

'నీపెట్టె ఇక్కడేగావుంది? . తీస్తావు బావా?' గునిసింది సుధ. నవ్వుకుంటూ లేచి వెళ్ళి ఆఫోటోలున్న కవరు తీసుకొచ్చి ఇచ్చాడు రఘు. ఆదుర్దాతో వాట్లని వరుసగా చూస్తూంది సుధ, సుధ భావం ఏవిధంగావుందో తెల్సుకుందుకని పరిశీలనగా సుధ ముఖాన్నే చూడసాగాడు రఘు. అయితే వో పసిపాప తను కోరుకున్న బొమ్మ చేజిక్కించు కున్నప్పుడు దాన్ని చూసి ఆనందం పొందుతూన్నటువంటి భావం మాత్రమే సుధ మొహంలోనూ స్ఫురించింది రఘుకి.

'ఇలా ఇచ్చెయి మరో' ఫోటోలకవర్ని తలగడకింద పెడుతూవుండడం చూసి చెయ్యి చాచాడు రఘు.

'ఆమ్మో వాళ్ళందరికీ చూపించొద్దూ మరి '

'ముందు నీ అభిప్రాయం చెప్పు.

'నాసంగతి ఫోటోల్నగురించి అభిప్రాయం, చెప్పడం ఏమిటి బావా?' తెల్లబోయింది సుధ '

'అంటే వాట్నిచూస్తే ఎలా వున్నాయి అని' తన మనసులో మాట పైకొచ్చేసి నందుకు నాలిక్కొరుక్కుని మళ్ళీ అలాటి ధోరణిలోనే అడిగాడు. తడబడిపోయిన రఘు,

'ఏమిటిబావా అక్కడికి ఏవీ ఎరంగనట్టూ'

'అబ్బ ఆ సంగతే దేనో చెప్పరాదూ త్వరగానూ.'

'చెప్పనా, కొత్త దంపతీ పెళ్ళి చేసుకున్న ఒక నవదంపతుల ఉల్లాస ప్రయాణాల్లో తీసుకునే ఫోటోలు ఎలా వుంటాయో, ఎలా వుండాలో అలాగే వున్నాయి. చాలా! ఇంకా విపులంగా చెప్పాలా?' నిజమైన ఆనందంతో అంది సుధ

'నిజంచెప్పు సుధా ఆ ఫోటోల్ని చూస్తే నీకు బాధగా లేదూ?'

'నాకా? ఎందుకూ? ... నివ్వెరబోతూ అడిగింది సుధ.

'పైగా 'ఎందుకూ' అనడుగుతున్నావా? అన్నీ నానోటే చెప్పించాలని ప్రయత్నిస్తున్నావా సుధా.'

'ఆ సంగతి నాకంతా అర్థమవుతూంది. నా కలువంటి అదృష్టభాగం ఎప్పుడూ లేదు బావా, ఎప్పటికైనా నువ్వు నీ మనస్సు మార్చుకుని ఆ తగినపిల్లని ఎంచుకున్నందుకు ఎంతో ఆనందిస్తున్నాను బావా. ఇది మనస్ఫూర్తిగా చెప్తున్నాని గాని పైపై మాటలుకావు బావా, నమ్ము నమ్ము,' ఆవేశంగా అంది సుధ.

'అలా నువ్వనుకున్నట్టు నీ అభిప్రాయం నిజంకాదు సుధా.'

ఔను అదే నిజం. ఒకవేళ ఇంతవరకూ అది నిజంకాకపోయినా, ఈ పైన అది నిజమయ్యేటట్టు నువ్వు ఒప్పుకోవాలి బావా.'

'సుధా. నీవరకూ నీ ఔదార్యాన్నీ మహోన్నతమైన నీ అభిమానాన్ని నిలబెట్టుకుం

దుఃఖం నువ్వే సలహా నా కిస్తున్నందుకు సంతోషమే?, అయితే నేనూ నాకూ—' ఆ తరవాత ఏం చెప్పాలో ఎలా చెప్పాలో తెలియలేదు శేఖరంగా. అద్దంవంటి హృదయంకల సుధ తన అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియ చెప్పేసినంత త్వరగా మధ్యలో చంచలపు సుడిగాలితో కొంత దుమ్ముపడిన తన హృదయాన్ని స్వచ్ఛత లోపం కారణంగా దబ్బున బయటపెట్ట లేక పోయాడు తను.

'నువ్వు అనవసరంగా ఏవేవో ఊహించు కుంటూ మనసు పాడుచేసు కుంటున్నావ్ బావా?' జాలిగా అంది సుధ

'కాదుసుధా. నీడలా ఎప్పుడూ నన్నంటి పెట్టుకు న్నుంటూన్నట్టుగా భావించు కుంటూంటే నిన్నుగురించి తప్ప నేనింక దేన్నిగురించీ ఎప్పుడూ బాధపడను సుధా, అన్నాడు దీనంగా తను

'నీడల్లా నీతోనే వుంటున్నాననుకుంటూ మళ్లీ నాగురించి బాధదేనికి బావా?' అని తననేపే పరితాపంగా కాస్సేపు చూసిన సుధ.

'నీబాధ నాకర్థమయింది బావా? రాధను ప్రతిష్ఠించుకున్న నీ హృదయంలో నాకింక తావివ్వ లేనందుకు చింతిస్తున్నట్టున్నావు. పిచ్చిబావా నేనుకోరింది నీపాదాలవద్ద నాకు స్థలమిమ్మనిగాని నీ హృదయంలో కాదుగా,' నిశ్చలంగా వొచ్చాయి సుధ నోటివెంట ఆమాటలు.

ఇవేం మాటలుసుధా, మొదట్నుంచీ నా హృదయాన్ని ఆక్రమించుకున్నదాన్ని—

'వద్దు బావా వొద్దు నేను నీకేవిధంగానూ తగను—'

'అది నిర్ణయించుకోవలసిన వాణ్ణి నేను సుధా ఇకమీద నువ్విలా అనేందుకూ అవ కాశం లేదన్నది మర్చిపోకు' ముద్దుగా మందలించాడు తను

'ఒక్క ఈ ఆవిటి తనం లేకపోతే సరా బావా. నీ చదువుకి నీ ప్రయత్నాలకి—

'చెప్పాగా. అవన్నీ ఆలోచించుకోవలసింది నేనని, అలా చూసినా అందులోమాత్రం నీకేం లోపం సుధా బయట పెద్ద పెద్ద డిగ్రీల్లో ఏంవుంది సుధా. నా హృదయంలో ఏంవుందో తెల్సుకో. నా అభిప్రాయం ఏమిటో నాకళ్లలోనే చదువుకో! ఇంకా చెప్పాలంటే నాకు ఏసమయంలో ఏం కావాలో అన్నది నాకన్నా నీకే తెలుసు. ఇక ఇంతకన్నా నాకాబోయే భార్యలో నేనేదుదు చూడవలసినవి ఇంకేం వుంటాయి సుధా. అసలు నిజం చెప్పాలంటే ఎన్ని డిగ్రీల్లో ఎన్నెన్ని పరిశోధన్లూ చేసినవాళ్లైనా. ఇంత మనసు తెలిసి మసులుకోగ్గలా చెప్పు సుధా!' చెయ్యి తనచేతులోకి తీసుకున్నాడుతను.

'ఇదంతా నామీద నీకున్న జాలికొద్దీ నువ్వు పడుతూన్నభ్రమ బావా, నామాట విను.'

'సుధా నామీద నీకింత అయిష్టతనీ, నిర్దయ అనీ—'

'బావా, బావా? నాయందున్న జాలి కొద్దీ తొందరపడి తరవాత విచారిస్తా వేమో. నీ కటువంటి లోపాలే మునుముందు కల్గకూడదన్న భావంతో ఇంతదూరం ఈలోటు పాట్లను నీకు బోధపర్చాలను కుంటున్నానేగాని. నీయందు నాకు అయిష్టమా బావా పొరపాట్నకూడా ఇంకెప్పుడూ అలా అనకు బావా. ప్రాధేయపడింది సుధ'

సుధని ఆనందపెట్టాలని ప్రారంభించిన ఈ ప్రశక్తి ఈ విధంగా మార్పుతుండడం గుర్తించిన రఘు, ఇదుగో ఇలా చూడు సుధా. నా పేరేవిటో నీకు తెలుసా అన్నాడు అధికార ధోరణిలో నవ్వుతూ తను.

'తెలియకేం రఘురామ చంద్రమూర్తి' ఒత్తి చెప్పింది తనూ నవ్వుతూ. సుధ బుగ్గల మీద కన్నెటిని మెటికెట్టుతో తుడిచేసు కుంటూ.

'రాముడు ఏకపత్నీ వ్రతుడన్నది నీకు తెలుసా'

'ఆ అందుకే నేనిపద్ధతి చెపుతు' హెచ్చరింపుగా అంది సుధ.

'ఆ అదీ! అయితే రాధని చేసుకోకుని నన్ను బలవంతం చెయ్యడంలో అర్థం లేదు మరి.'


'అయితే నీ కీదివరకే పెళ్ళైపోయిం దన్నమాట. చెప్పవేం?' గడ్డంకింద చెయ్యి పెట్టుకుని ఆశ్చర్యం నటిస్తూ అడిగింది సుధ

'ఆ? అరెరె? అయితే పెళ్లికూతురి వైన నిన్నే ఆ పెళ్లికి పిలవడం మర్చి పోయాను మాశావా సుధా?' తనూ ఆశ్చర్యంగా అన్నాడు.

'ఛా. ఏవిటి బావా?' రెండు చేతు లోట్లో కళ్ళు మూసేసుకుంది సుధ.

'అంతేగద.' అంటూ చెవిదగ్గర నోరు పెట్టి 'నా హృదయమంతా నువ్వే ఆక్ర మించేసుకుని, పాపం అక్కడ చేరాలనుకుని వచ్చిన రాధందర్నీ నువ్వే తన్ని తరిమేసూ

(50 వ పేజీ చూడండి)





ఇంటిముందున్న పెద్ద వేపచెట్టు ఎక్కి ఎంత ధావానికి పుల్ల త్రుంచుకుని క్రిందకు దిగాడు సత్తెయ్య. వేపచెట్టు మొదట్లో వున్న చిన్న అరుగుమీద గొంతు కూర్చుని పుల్లను నోట్లో వేసుకుని నమల సాగాడు! అతని చూపుకి తన యింట్లో జరుగుతున్న కార్యక్రమం గోచరమవుతూంది.

సద్దిగంజి కడుపునిండా జుర్రుకున్న రాముడు పశువుల పాకలోకి వచ్చి గేదెలు, దూడల మెడల్లోని పలుపులు విప్పాడు. కర్రతో వాటిల్ని అదలిస్తూ గుమ్మం దాటుతూ — 'నే పోతుండా నాయనోయ్' అన్నాడు నిక్కరు జేబులోంచి వుడికించిన తాటి తేగల నుంచి ఒకదాన్నందుకుని నోటికి చేరుస్తూ.

'ఏంట్రా యధవా? పొద్దు గుంకక ముందే యింటికి తోలుకొత్తున్నావ్? లొట్ట పొట్టల్తో వత్తుండాయి పసరాలు. బాగా మేపుకురాసే!' అన్నాడు సత్తెయ్య నోట్లోంచి పుల్లతీసి.

రాముడు తలూపుతూ గుమ్మందాటిం తర్వాత కిష్నుడు వాడిని పేరెత్తి పెద్దగా పిలిచి— 'ఒరేయ్! సద్దిగంజి తాగి కంచాన్ని కడక్కుండా పోతుండావ్! ఎవడు కడుగుతారోయ్! రా!' అన్నాడు.

రాముడు జారుకున్నాడు. వాడు చెరువు గట్టు దగ్గరకు తోలుకుపోయి పశువుల్ని మేపుకుని సాయంత్రానికి యింటికి వస్తాడు. వాడి చెల్లెలు రత్తమ్మ మధ్యాహ్నం అన్నం తీసుకెళ్తుంది.

'ఏందిరా?' పెద్దకొడుకుని అడిగాడు సత్తెయ్య.

'సూడ్నాయనా! ఆడు యీనాడు కంచం కడగకుండానే యల్తున్నాడు ... ఏద్దైనాగానీ సందకాడ ఆడొచ్చిందాకా ఆ బొచ్చె అట్టాగే వుంచుతాసూడు' అన్నాడు కిష్నుడు వుక్రోషంతో.

'నీకంటే సిన్నోడులేరా! ఈ రోజేదో పాలుమాలాడు...కడుగులే!'

'నువ్వూరుకో నాయనా! ఆడు పెడి పోతున్నాడు.' అని నీళ్ల బుంగ ఎత్తుకుని ఎదురింటి పెద్ద బావికి పోయి నీళ్లనింపి తీసుకవచ్చి కుడితి తొట్టికి పోసి నింపాడు.

'సిన్నోడింకా లేసినట్టు లేదే! అణ్ణి లేపరా ముందు బళ్లోకి యాళవుతుంది' అన్నాడు సత్తెయ్య.

'రెండుసారు లేపాను. లేవలేదు—నాకు సానా పనుంది నువ్వే లేపు!' అంటూ బుంగ తీసికొని మళ్లీ వెళ్లిపోయాడు కిష్నుడు.

నోట్లో పుల్ల చేతికి తీసుకుని యింట్లోకి వచ్చాడు సత్తెయ్య. భార్య పక్కలో పడుకుని నిద్రిస్తున్న సిన్నోణ్ణి తట్టి తట్టిలేపుతూ— 'లేయ్‌రా! లెయ్! మొద్దు నిద్దర యధవా! బళ్లోకియ్యాళ పోవా? లెయి! పాటాలు రాసుకోవూ! లెయ్యసే! లే!...ఏవే! నువ్వయినా సెప్ప గూడదూ?' అన్నాడు భార్యతో విసుక్కుంటూ.

'ఊ!...' అంటూ చిర్రుగా మూలిగి— 'పడుకోనియ్యయ్యా! పసోడు' అప్పుడే పిల్ల సన్నాసికి బడెందుకు...వచ్చేయేడు నుంచి పోతాళ్లే.' అంది.

'ఏహె నోర్మూసుకోవే పచ్చి!' అంటూ కోపంతో సిన్నోడి భుజం పట్టుకుని లేపి మంచం క్రింద కూర్చోబెట్టాడు.

కళ్లు నులుపుకుంటున్న వాడితో — 'బళ్లోకి పోవా?' అని అడిగాడు కోపంతో,

సత్తెయ్య. అప్పుడే ఆమాటవినడంతోనేకొంచెం వులిక్కిపడ్డాడు సిన్నోడు. నిద్రమత్తు మత్తాలేకుండా పరారయింది. లేచి నిల్చుని దేముడి పటాలదగ్గరకుపోయి జారిపోతున్న నిక్కరును అటూ యిటూ త్రిప్పి పొట్ట పైకి లాక్కుని వంగి పలకాబలపం పుస్తకం అందుకుని తలుపుదగ్గర కొచ్చాడు అక్కడైతే వెలుతురు బాగా వుంటుందని రోజూ అక్కడే కూర్చుని వ్రాసుకునేవాడు.

చేతిలోనివి నేలపైపెట్టి వాళ్ల అమ్మ మంచంపై కాళ్లదగ్గరున్న గోనిపట్టను క్రింద వేసుకుని కూర్చుని పుస్తకం తెరిచి పలకమీదకు వంగి పుస్తకంలోని మాటలు వ్రాయడం మొదలుపెట్టాడు. అంతలో వాడికి గత దినం బడిలో పంతులుగారు చెప్పినమాట గుర్తొచ్చి అటూ యిటూ చూసాడు. కానీ సత్తెయ్య వేపచెట్టుదగ్గరే కనుపించడంతో పెద్దగా— 'నాయనో! నా అయ్యోరు యిక్కాల పుస్తకం తెచ్చుకోమన్నాడు. అది లేందే బళ్లోకి రానియ్యడంట' అన్నాడు.

'నే తెచ్చియిస్తాలే! మువ్వెళ్ళ!' అన్నాడు.

సిన్నోడు బుద్ధిమంతుడిలా వ్రాసుకోవడం మొదలుపెట్టాడు. కిష్నుడు అన్నితొట్లలో నీళ్లుపోసి పశువులపాక చూరులో వున్న పొలికట్ట అందుకుని ఆ కొష్టంలోని కసవంతటినీ వూడ్చి ఎరువు దిబ్బలో వేశాడు.

పళ్లుతోముకుంటున్న సత్తెయ్య తన కళ్లను శ్రద్ధగా వ్రాసుకుంటున్న సిన్నోడివైపు తిప్పాడు. అలాగే చూస్తూ చాలాసేపు ఉండిపోయాడు.

'సిన్నోడు మొత్తానికి అందరికంటే తెలివిగలోడు. కాకపోతే అంత శర్ధగా కూకోని రాసుకుంటాడా? రావుడుగానీ కిష్నుడుగానీ వట్టి బద్దకపు మణుసులు. ఎప్పుడైనా అంత తిమితంగా కూకోని రాసుకున్నారా? ఆళ్లిద్దరికీ సరసపతి అబ్బలేదు. ఇద్దరూ దద్దమ్మలే! ఎట్టాగైనా కిట్టపడి సిన్నోణ్ణి పెద్ద సదువులు సదివించాలి' స్వగతంలా అనుకున్నాడు.

కిష్నుడు జలదారువద్దకెళ్లి శుభ్రంగా చేతులు కడుక్కొని యింట్లోకిపోయి బొగ్గు తెచ్చుకుని పరపరమంటూ నమలి పళ్లు తోముకున్నాడు. చెంబుతో నీళ్లు ముంచుకుని నోట్లో పోసుకుని పుక్కిలించి వూశాడు. ముఖం కడుక్కుంటున్నవాడు మెల్లగా తన దృష్టిని తండ్రివైపు పోనిచ్చాడు.

ఏదో ఆలోచిస్తున్న ఆయన వీపుపై కాకి రెట్టవేయడంతో దాన్ని తిట్టూ పైకి చూస్తున్నాడు సత్తెయ్య.

ఇదే సమయమనుకుని కిష్నుడు గూట్లోంచి సబ్బు బిళ్లనుతీసి గబగబా చేతులకు రుద్దుకుని ముఖానికి వట్టించ బోయేసరికి సత్తెయ్య కేక విన్పించింది. 'ఎన్నిసార్లురా సెప్పేదీ పెద్దోడా? బళ్లో కెళ్లే సిన్నోడికోసమని సబ్బుబిళ్ల అట్టుకొస్తే అది కొత్తా రుద్దేత్తున్నావే! పొయ్యి కాడవుండే మసి మొహానికి సబ్బు కావాల్సొచ్చిందా?' అంటూ గయ్యిమన్నాడు.

కిష్నుడి హృదయం ద్రవించిపోయింది. తనలో కలిగిన వుబలాటానికి తిట్టుకున్నాడు. గుడ్లలో నీరు కమ్ముకుని వచ్చి దుఃఖం పెల్లుబికింది. చేతులకు పట్టించుకున్న సబ్బు నురుగును అలాగే చూసి ముఖానికి పట్టించుకోకుండానే కడిగివేశాడు.

ఇదంతా చూసిన సత్తెయ్య మనస్సు చివుక్కుమంది. కిష్నుణ్ణి వెంటనే ఎలా ఓదార్చాలో తెలియలేదు. అయినా ఇలా అన్నాడు 'అరే! పట్టించుకుంది కూడా రుద్దుకోకుండా కడిగేశావేం?'

'మసి మొహానికి నాకెందుకులే!' వెక్కిళ్ల మధ్య అనేసి వేగంగా ముఖం కడుక్కుని యింట్లోకి వెళ్లిపోయాడు.

సత్తెయ్య అప్రతిభుడై పోయాడు. చాలాసేపటికి తేరుకొని జలదారుని చేరి,

'ఒరేయ్! నాయనా! ... పెద్దోడా! కిష్నయ్యా! ఈపుమీద కాకి రెట్టేసింది. కొద్దిగా నీళ్లుపోత్తువుగానీ రా!' అంటూ ఆప్యాయంగా పిలిచాడు.

'నేను మజ్జిగ జిలుకుతున్నా' విసురుగా వచ్చింది సమాధానం.

'పెద్దాడికి సేనా కోపం వచ్చిందే!' అనుకుని నవ్వుకున్నాడు సత్తెయ్య.

దాలిపొయ్యి రాజుకుంటుంది. పితికిన పాలుపోసిన కుండ దానిపైవుంది. మజ్జిగ చిలుకుతూ ఆలోచనలో పడ్డాడు కిష్నుడు — 'బళ్లోకెళ్లే వాడేనా సబ్బు రుద్దుకునేది? నాది మసిమొహమా? అమ్మకూ నాయనకూ అందరికీ సిన్నోడిమీదే యిట్టెం. ఆడు బళ్లో కెలుత్నాడనా! అట్టయితే నేనూ యల్తాను. ఈ వంటపనులు యింటిచాకిరీ యెందుకని సేయాలి? ఇంటి మొత్తంలో నాదే కట్టం. రావుడుగాడు వసరాల పనిదప్ప యింకో పనిసేయడు. రత్తమ్మ ఆడికి కూడు యెత్తకెల్లడం తప్పించి మరేపనీ సేయదు. సిన్నోడు సరేసరి అతిగారాం. ఇవన్నీ నేనెందుకు సేయాలి. రేపట్నించి సదువుకుంటాను.' అనుకున్నాడు.

ఆ క్షణంలో వాడికి తల్లిమీద కోపం వచ్చింది. 'ఎప్పుడూ రోగంతో మంచంలో వుంటూ వంటపనులు తన నెత్తినేసింది. తనకుమాత్రం పెద్ద వైసుందా? అందరి పిల్లోళ్లతో ఆడుకునే పాయం తనది మాత్రం యెందుక్కాదు. ఈ పనులన్నీ అమ్మవల్ల వచ్చాయి,' అనుకున్నాడు కిష్నుడు ఆమెవైపు కోపంగా చూసి.

సత్తెయ్యభార్య రవణమ్మకు వుదయకాల అనారోగ్యం. పైగా గాస్ట్రిక్ ట్రబుల్ వుంది. ఆకలికాదు. అథవా తినబోతే సహించదు. ఆ తిన్న కొంచెమూ జీర్ణంకాదు. ఒకటే త్రేన్పులూ, కడుపులో నొప్పి, మలబద్ధము అన్నీ వున్నాయి. ఇంగ్లీషు, యునాని, ఆయుర్వేద మందులు అన్నీ వాడి ఆయిపోయాయి. సంపూర్ణంగా ఆమె నయం చేసుకోలేదో వైద్యులు చేయలేదో తెలీదు. ప్రస్తుతం ఆమె ఏమందూ తీసుకోవడం లేదు. పది పదకొండు గంటలకు లేచి ముఖం కడుక్కుని కొద్దిగా అన్నంతిని అటు యిటూ కొంచెంసేపు పచార్లుచేసి పడుకుంటుంది. సాయంత్రం వంటమాత్రం ఎప్పుడైనా చేస్తుంది.

సత్తెయ్య ముఖం కడుక్కుని యింట్లోకి వస్తూ— 'సిన్నోడా! యాళయిల్లా? యిక పోయి మొహం కడుక్కోవిరా సద్దిబువ్వ తిందాం!' అన్నాడు.

తలెత్తి సత్తెయ్యనుచూసి సిన్నోడు పలకా, బలపం, పుస్తకములను దేవుడిదగ్గర పెట్టి పరుగుతీసాడు వెలుపలికి.

'సద్దికూ డెయ్యమంటావా?' మజ్జిగ చిలుకుతునే అడిగాడు కిష్నుడు.

'అణ్ణే రానీ!' అన్నాడు యిద్దరికీ ఒకే సారి పెట్టే కిష్నుడికి పని తగ్గుతుందనే వుద్దేశ్యంతో సత్తెయ్య.

కానీ కిష్నుడువేరే అర్థంచేసుకున్నాడు—

శిక్షణలో కలిసి తినకపోతే దిగదియా! ఏంతపేవు ..పాపం" కసిగా అనుకున్నాడు.

పీట వేసుకుని కూర్చున్న సత్తెయ్య ఎంతసేపటికీ సిన్నోడు రాకపోయేసరికి విసుక్కుంటూ పెద్దగా పేరెత్తి రెండు సార్లు పిలిచాడు. కానీ జవాబులేదు.

'ఆడెవడయ్యాడో మాద్రా!' అన్నాడు.

కష్టం వదలివెళ్లి కొంతసేపటికి తిరిగి వచ్చి— 'ఆడూ, రంగడూ పోలిగాడు గోళీలాడుతుండారు' అన్నాడు కిష్టుడు

'ఆ పనికిమాలిన యధవలతో యీ యధవ యెందుకు సేర్నాడు. సిలవక పోయావా?'

'పిలిసా! రాలా!'

సత్తెయ్య లేచి వెళ్లాడు. తండ్రిని సూసి నవ్వుతూ ఆడడం మొదలుపెట్టాడు సిన్నోడు. పోలిగాడు మాత్రం పారి పోయాడు సత్తెయ్యను సూడటంతోనే

'బడేలవుతుంటే ఉవ్వాడా ఆటలు. రా!' పిలిచాడు సత్తెయ్య

'ఉండయ్యా! ఈ ఆట ఆడేసొస్తాను.'

సత్తెయ్య కొంచెంసేపు చూస్తూ నిల్చున్నాడు కానీ సిన్నోడు యింకా 'ఆడ్తుం'డంతో పిలచిపిలిచి విసిగిపోయి ఆగ్రహంతో ఒకదెబ్బవేసి ఆ గోలీలు తీసుకుని వాడి భుజం పట్టుకుని లాక్కువచ్చాడు.

సిన్నోడు యేడుపు లంకించుకున్నాడు. పైగా బడికి పోనని మొరాయించడంతో తిక్కరేగిన సత్తెయ్య వాణ్ణి చితగ్గొట్టాడు వాడిరోదనం ఆలించి మంచంపై మగతగా నిద్రిస్తున్న రమణమ్మ విసుక్కుంటూలేచి— 'అట్టా పసిమోడి యింత పెట్టకపోతే ఒక్కసారే పీకపిసికి సంపెయ్యరాదు. బిడ్డల్నిట్టా గొడ్డుల్ని బాదినట్టు బాదుకుంటారా? .. ఇంతకీ ఆడేం సేసాడు' అని అడిగింది.

'బళ్లో కెళ్లడంట.'

'హో యబ్బో మా లాభబడి—యీడికి సర్దినారేవు పోడా! అంతమాత్రానికే సావగొట్టాలా?'

'అంతేలే! ఈ రోజు పాటాలుపోవ్వా! అయినా సదువు విసయం నీకేం తెలుసే— ఎప్పుడైనా నువ్వు సదివావా? నీయబ్బ సదివాడా? నీ తోడబుట్టినోళ్లు సదివారా? సదువుకున్న యిలువ యీ సెవంచంలో దేనికీ లేదు తెల్సా?'

సమచిద్రఘాతు ద్దని...

'ఆ! మీవోళ్లంతా తెగసదివి కలకటేరు పనులు సేస్తుండార్లే!'

'అయినదానికి కానిదానికి అణ్ణి యిట్ట తీసుకుని రాజాకు ఆడు సెడిపోతాడు'

'ఏమీ సెడిపోడు — నువ్వూరు కొండు. రెండోకళాసు గుంటకు బళ్లో ఏం పాటాలుంటాయి? ఈనాడేదో బద్దకేశాడు— పోనియ్యి! నువ్వు రారా సిన్నోడా! నా పక్కలో బబ్బుంటువు.' అంటూ పిలిచింది. సిన్నోడు ఏడుస్తూ రమణమ్మ పక్కలోకి చేరాడు. ఆమెకు తన 'రీరముమీది వాతలు చూపాడు.

'అయ్యో! అయినా యీడేం మనిషి అనుకున్నావా గొడ్డనుకున్నావా? అట్టా బాదాప్! యిట్నాడు యీ వాతలు' అంది భర్తపై కోప్పడుతూ రమణమ్మ.

రెప్ప వేయకుండా అట్లాగే వుండి పోయాడు కిష్టుడు. వాడికి పడిన దెబ్బలు చూసి 'వద్దురా బాబూ సదువు' అనుకున్నాడు. ఈసారి సిన్నోడిమీద జాలి గలిగింది.

'ఆ! తిక్కరేగితే నాకు వళ్లుతెలియదు —పోతాయిలే వాతలు!' అంటూ వీధిలోకి వెళ్తుంటే కిష్టుడు ఎలుగెత్తి— 'నాయనా! కూడుదిని పోవే!' అనిపిలిచాడు

సత్తెయ్య గొణుక్కుంటూ వెళిపోయాడు. పెద్దకాపు యింటిదగ్గరికి వచ్చేసరికి వాళ్లింట్లోంచి స్కూలు కెళ్తున్న పిల్లలు ముచ్చటగా కనుపించారు. ఎవడెటు పోతే తనకేం అనుకున్న సత్తెయ్య మనస్సు ఆక్షణంలో మారిపోయింది. తన ఎదురుగా వస్తున్న ఒక యువకుణ్ణి సరిగా పోల్చలేక తడబడ్డాడు.

'ఏంటి సత్తెయ్యా!' అట్టా చూస్తావ్వావ్! నేనే మురళిని. కరణం గారబ్బాయిని!' అన్నాడు

'తవరాబాబూ! బాగా యెదిగారే! యేం సదువుతున్నారు?' అడిగాడు.

'చదువై పోయింది. అనంతపురంలో పోలీస్ సబ్‌యిన్‌స్పెక్టర్ ట్రైనింగ్‌కూడా పూర్తయింది. ఇంకా వుద్యోగం రాలేదు' అన్నాడు మురళి

'యద్దో! పెద్ద పోలీసు వుద్యోగమే! ఫలితయిందిబాబూ సదువుకు?'

సమయం వచ్చినపుడు చెపుతాలే! అంటూ వెళ్లిపోయాడు మురళి

సత్తెయ్య ఆలోచనలో పడ్డాడు. 'కరణం గారు యిప్పుడే నేలమీద నిలబడటం లేదు. యింక ఆయనకొడుకు పెద్దపోలీసైతే రొమ్ము యిరుసుకుని తిరుగుతాడు కాబోలు. ఆ! ఎవరైనా అంతేలే' అని సరిపుచ్చుకున్నాడు.

కొత్తగా నిర్మాణంలో వున్న సమితి భవనం దగ్గరున్న సూపర్‌వైజర్ సత్తెయ్య దృష్టిలో పడ్డాడు మెల్లగా అక్కడకుచేరి కొంచెంసేపు నిల్చున్నాడు. సూపర్‌వైజర్ చాలామంది చేత పనులు చేయిస్తున్నాడు. అసలే దండిమనిషవడంవల్ల సత్తెయ్యకు సూపర్‌వైజర్ భగవంతునిలా తోచాడు. అతనిదగ్గ దర్పం చూసి జీతం ఎంతుంటుందో అని అనుకున్నాడు

పెద్దజీతమే వుంటుంది! అని సమాధానం చెప్పుకున్నాడు అతనిస్మృతిలో తన కొడుకు మెదిలాడు. వెనువెంటనే కరణంగారబ్బాయి, సూపర్‌వైజర్, అప్పుడప్పుడూ ఆ గ్రామంలోకి వచ్చే తహసిల్దారు గుర్తొచ్చారు. ఆపిమ్మట ముచ్చటగా స్కూలు కెళ్తున్న పెద్దకాపుగారి పిల్లలు మెదిలారు.

బాగా ఆలోచించాడు సత్తెయ్య. తన కొడుకు పెద్దవుద్యోగి కావాలి. అతని మాటంటే చాలామంది హడలిపోవాలి. తన కొడుకు క్రింద చాలామంది పనిచేయాలి తాను కరణంలాగా రొమ్ము విరుచుకొని నడవాలి. తనకులంలోనే గాక గ్రామం మొత్తంలో పేరు ప్రఖ్యాతులు రావాలని ఆశించాడు. వెంటనే వడి వడిగా యిల్లు చేరుకున్నాడు సత్తెయ్య

చేటలోకి రత్తమ్మ చింతచిగురు తన గానులోది వేస్తుంది. దానివైపే అలాగే చూసిన కిష్టుడు — 'యింకా కొంచెం లేక పోయావా? పచ్చిమిరపకాయలు చిక్కుతాయేమో తొందరగా తేపో!' అన్నాడు.

'సద్దికూడు తినిపోతా!' అంది

'అయితే గిన్నె కడుక్కొచ్చుకో' కిష్టుడు అన్నాడు.

రమణమ్మ ప్రక్కలో సిన్నోడు లేక పోవడం గమనించి— 'సిన్నోడు యేడిదా?' అని సత్తెయ్య అడిగాడు.

'దేవుడిపటాల పొయిబిన గోళీలు తీసు

కుని ఎళ్ళిపోయాడు' కిష్నుడు నిజం చెప్ప డంతో రమణమ్మ వాడివైపు వురుముతూ చూసింది.

'బడంటే శర్ధలేకుండా యిట్టా యగ్గొట్టి తిరుగుతుంటే యిట్టా!' అని వీధిలోకి వెళ్ళిపోయాడు సత్తెయ్య.

సత్తెయ్య తిరిగి వచ్చేటప్పటికి కిష్నుడు పొయ్యిమీద ఎసరు పెట్టాడు. సత్తెయ్య వెంట యేడుస్తున్న సిన్నోడుకూడావున్నాడు. వాడి బుగ్గలన్నీ ఎర్రగా కందిపోయివున్నాయి ఎక్కిళ్ళొ పీడడం మద్యమద్య జారిపోతున్న నిక్కరుని పైకి లాక్కుంటున్నాడు. సత్తెయ్య ముక్కుపుటాలు కోపంతో పెద్ద వవుతున్నాయి.

పౌరుషం, దీక్ష గాఢంగా ప్రబలిపోయి తనమాట కాదంటున్నాడనీ, తన ఆశ నెరవేర్చుకోలేక పోతున్నాడని, తన కోరికను నిర్వీర్యము చేస్తున్నాడని పసివాడని చూడ కుండా పైశాచికంగా ప్రవర్తించాడు.

కిష్నుడు తమ్ముణ్ణి కొట్టొద్దని అడ్డ వడ్డాడు. రోగిష్టి రమణమ్మ మంచందిగి ప్రాధేయపడింది. సత్తెయ్యమాత్రం తన పంతం విడువలేదు. పైగా రెచ్చిపోయాడు —'కుర్రకుంక! యింతసేపు సెప్తుంటే యింకా మొండికెత్తాడా! పెద్దోళ్ళమాట యినకపోతే ఈడేం పెద్దోడవుతాడు. మేవంతా మా పెద్దోళ్ళమాట సిరసావహించ

సమః ప్రహరోడ్డః న...

లేదా! ఏవైనా సరే! ఈణ్ణి బళ్ళోకి తీసి కెళ్తాను' అని ఒకచేత్తో వాడి భుజంపట్టు కుని రెండోచేత్తో దేముడిపటాల దగ్గరున్న పలకా పుస్తకం అందుకున్నాడు.

వాడివైపే చూస్తున్న సిన్నోడు— 'బలపం కింద పడిపోయింది!' అన్నాడు ఆ కోపంలోకూడా సత్తెయ్యకు నవ్వు వచ్చింది.

ఇక యెటూ తండ్రి తనను విడచిపెట్ట డని అర్థం చేసుకున్న సిన్నోడు —'నే యల్తారే! నువు రాబాకు' అన్నాడు ఎక్కిళ్ళమధ్య

తనను వెంటబెట్టుకుని బడికి తీసుక వెళ్తే—అందరూ బడిపోంగాని హేళన చేస్తా రని తనకు చిన్నతనంగా వుంటుందని భావించాడు సిన్నోడు.

'సెన్ను సమ్మెదేసుకు! ఎరా!' అంటూ లాగాడు.

'మరి యక్కాల పుస్తకమో!'

'మళ్లీ తెస్తా పదా!' అంటూ లాక్కు పోయాడు సత్తెయ్య.

'పలక మీద పాటం రాసిపెడుతుంది మా అయ్యోరు కొట్టాడు' అన్నాడు

పంతులు వాడి చేతికి యిచ్చేడు. బడి సమీపించేసరికి సిన్నోడు మొహం మీదకి చొక్కాతో ముఖం తుడుచుకున్నాడు తండ్రి వైపు దీనంగా చూసి— 'నే పోతా నువు పోరా' అన్నాడు

'అదేం కుదరదు మీ అయ్యోరికి సెప్పి నీకు బయం పెట్టించాలి పదా!' అంటూ పంతులిని సమీపించి కొడుకు భుజం వదిలాడు.

'ఏవిటి విశేషం?' నవ్వుతూ ప్రశ్నించాడు పంతులు.

రెండు చేతులూ జోడించి విషయం మొత్తం చెప్పాడు— 'తవరు బయం పెట్టక పోతే లాబం లేదు. వట్టి మొద్దయి పోతు న్నాడు—మావోడి విసయంలో కూత్తంత జాగరత తీసుకోండి! మీ మేలు మరచిపోను. నాకు దోచిన సాయం సేసి పెట్టాను.' అన్నాడు సత్తెయ్య.

పంతులు సిన్నోణ్ణి దగ్గరికి పిలిచేసరికి వాడు ఎక్కిళ్ళు పెడ్తూ వస్తున్న యేడుపును దిగమింగుకుంటున్నాడు వాడి ముఖం లోకి చూసి పోయి కూర్చోమని, సత్తెయ్యతో యిలా అన్నాడు — 'సత్తెయ్యా! నీ బిడ్డ కాబట్టి అట్లా కొట్టావ్! నువు కొట్టిం దాంట్లో నాలుగో భాగం నే కొట్టుంటే నామీదకు తగువుకు వచ్చేవాడివి అయినా యింతగా కొట్టాలా! రేపట్నించి వాణ్ణి మా యింటికి పంపు ప్రయివేటు చెప్తాను ... యిక నువ్వెళ్ళు' అన్నాడు,

సత్తెయ్య యింటి ముఖం పట్టి అలో చించసాగాడు ఏవిటి పంతులుగారూ నన్ను అర్థం చేసుకోలేక పోయారు. యిదంతా వాడి బాగుకోసమే కదా!' అని అనుకున్నాడు. మొత్తానికి తన జన్మలో ఎప్పుడూ యింతగా కొట్టి ఎరుగడు. ఇకమీద అలా చేయ కూడదని గట్టిగా నిర్ణయించుకున్నాడు.

'ఛ! అయినా అట్టా కొట్టాల్సిందా!' అని అనుకోగానే మనసు వికలమైంది. బరువెక్కిన మనస్సుతో యింటికి వచ్చాడు. రమణమ్మ గొణుగుతూ వుంది— 'మా నాసావ్ నా ఒక్క పిల్లల్ని తీసిం దమ్మా!' అంటూంది.

'కూడెక్కిందా?' కిష్నుడు అడిగాడు.

జవాబు చెప్పలేదు సత్తెయ్య. కొంచెం సేపు ఆలోచిస్తూ తిరిగి — 'ఒరేయ్ కిష్నా! టిపినుకు శుభ్రంగాతోమి నిండా కూడు యాసిరా! పంతులుగారింటో యిచ్చి వస్తాను' అన్నాడు.

వాడి కోసం సిద్దం చేసేలోపల మునగ కాయలు ఎసెడు పత్తెయ్య. టిఫిన్ తీసు



కుని వడివడిగా పంతులుగారింట్లో యిచ్చేసి తనపేరు చెప్పి కోమటి అంగట్లో ఎక్కములపుస్తకం దాంతోపాటు వో. పదిపైసులపైన లకు సెనగపప్పూ బెల్లం తీసికొని బడికి వచ్చాడు. మళ్లీ. పంతులుగారికి నమస్కారం చేసి పెరుగు మునగకాయలు వాళ్లింట్లో యిచ్చినట్లు చెప్పి సిన్నోడి చేతికి ఎక్కముల పుస్తకంయిచ్చి తృప్తిగా యిల్లు చేరుకున్నాడు సత్తెయ్య.

*   *   *

కాలచక్రభ్రమణంతో వ్యక్తుల్లోనూ, వారి రూపాల్లోనూ, మనస్తత్వాల్లోనూ, పరిసరాల్లోనూ పరిణామం జనిస్తుంది. పిన్నలు పెద్దలై పెండ్లిండ్లు చేసుకుంటే పెద్దలు వృద్ధులై అయిందానికీ కానిదానికీ క్రుద్ధులవుతుంటారు.

'బుగ్గలు బాగా సొట్టబడిపోయాయి!' అన్నాడు వేపచెట్టుక్రింద సత్తెయ్యకు క్షురకర్మ చేస్తున్న మంగలి.

'తొందరగా కానిసే! పనికిమాలిన యువ్వారం సాలించి!' అన్నాడు సత్తెయ్య చేతిలోని అద్దంలో తన ముఖం పరిశీలనగా చూసుకుంటూ.

తెల్లవెంట్రుకలన్నీ తెగి పంచెమీద పడిపోతున్నాయి. గడ్డం గీయడం పూర్తయిన తర్వాత చంకలెత్తాడు సత్తెయ్య. మంగలి తనపని పూర్తిచేసి చేతులు చాపాడు. సత్తెయ్య యిచ్చిన డబ్బులతో తృప్తిపడి సాగిపోయాడు.

లేచి నిల్చుని వళ్లూ, పంచె అంతా విదిలిస్తూ— 'రుక్మిణి! రుక్మిణ్మో!! ఉన్నీళ్లు తోడమ్మా!' అంటూ జాగ్రత్తగా అలిదారు చేరాడు.

'వత్తున్నా! మావా!' అంది లోనుంచి.

'ఎంతసేపమ్మా!' విసుక్కున్నాడు సత్తెయ్య.

'తెత్తున్నా!' అంది కోడలు.

సత్తెయ్య భార్య కాలంచేసి పదేళ్లు అయింది. రత్తమ్మకు పెండ్లిచేసి అత్తగారింటికి పంపినేశాడు. కిష్నుడుకు రాముడుకు పెండ్లి చేసాడు. ఇక మిగిలింది సిన్నోడు. ఇప్పుడు సిన్నోడి పేరు చిన్నారావు. పట్నంలో పెద్ద చదువులు చదువుతున్నాడు. రాముడు—వాడి భార్యా తగువు పెట్టుకుని ఆస్తి పంచుకుని వేరే వుంటున్నారు. కిష్నుడు మాత్రం తండ్రిని కనిపెట్టుకుని తమ్ముడి చదువుకు సాయపడుతున్నాడు.

సముద్రపుటొడ్డున...

ఆసలు రాముడు ఎందుకు పేర్లి పొయ్యా డంటే చిన్నారావు చదువే అందుకు ముఖ్య కారణం— 'ఆస్తంతా అమ్మి వాడి చదువుకు తగలేస్తుంటే మాకేం మిగుల్తుంది. వాడు చదివి ఎవడ్ని వుద్ధరిస్తాడు. మాకు పెడ్తాడని, మమ్మల్ని చూస్తాడని నమ్మకం ఏవిటి? రేపు మాకు అడుక్కుతినేందుకు జోలె కూడా యివ్వడు' అని ఆస్తి వంపకం పెట్టమన్నాడు.

ససేమిరా అన్న సత్తెయ్యమీదకు తిరగబడ్డాడు. ఇంకా చెప్పాలంటే కొట్టబోయాడు కూడా. కిష్నుడు ఆలోచించి ఏ నిర్ణయానికి రాక భార్య ముఖంలోకి చూశాడు.

'మనోడు సదివి పెద్ద వుద్దేగంలో వుంటే మనకెంత గౌరవం. సదువుకున్నోడు తన్ను సదివించినోళ్లకు ఎట్టా మరిసిపోతాడు. అంతమాత్తరం గ్యానం వుండదూ. పోనీలే. రావుడి భాగం పంచెయ్యండి. మనం సదివిస్తాం. మరిది మనల్ని కనిపెట్టే వుంటాడులే!' అంది రుక్మిణమ్మ.

రాముడు తన భాగం తీసుకుని తన అత్తగారు తనకిచ్చిన కట్నపు సొమ్ముకూడా యిచ్చేయమన్నాడు.

'అదేడుంది? సిన్నోడి సదువుకు అయిపోయిందిగా!' సత్తెయ్యన్నాడు.

'ఎవడు కర్చు పెట్టమన్నాడు! మా అందరి నోళ్లలో దుమ్ముకొట్టి సిన్నోడికి పెట్టావ్! ఆడూ నీ నోట్లో దుమ్ము కొట్టాడు.అయినా నీకింత పచ్చపాతం వుండ కూడదు. సిన్నప్పుడు పయివేటు సెప్పే అయ్యోర్లకు పాడంతా తోడిపెట్టావ్. మంచిగుడ్డలూ, సబ్బూ, మంచితిండీ ఆడికే సూశావు. ఏం? మేం మాత్రం నీకు పుట్టలేదా?' అడిగాడు రాముడు'

'అందరూ దరిజాగా వుండాలంటే యేడ కుదుర్తాది రా! సదుక్కున్నోడు ఆడూ మీలా వసరాలకాడికి పొయ్యేలా బళ్లోకిపోతే అందరూ నవ్వరూ! ఆడు దరిజాగా వుంటే మనకుమాత్తరం గౌరవంగాదు!'

'ఈ రోజుల్లో ఎవరిగౌరవం వాళ్లదే!' అన్నాడు రాముడు.

ఒకసారి చిన్నారావు అర్జంటుగా మూడు వందలు వంపమంటే సత్తెయ్య గత్యంతరం లేక రాముడిని కలుసుకున్నాడు! పెళ్లానికి తెలియకుండా వాడు కోడెదూడను అమ్మిన డబ్బు యిచ్చి పంపాడు

'ఎవడికి మాత్తరం శర్ధ లేకుండా యేడికిపోద్ది! రావుడుగాడు కొంచెం దుడుకు మణిసి. అంతే!' అనుకున్నాడు సత్తెయ్య

చిన్నారావుకి యింకో సంవత్సరంలో చదువు అయిపోతుందనగా సత్తెయ్య డబ్బుకి కటకట పడాల్సి వచ్చింది. బాగా ఆలోచించి కిష్నుడితో సంప్రదించకుండానే కిష్నుడికి మిగిలివున్న మాగాణి భూమిని అమ్మేశాడు. అది అప్పుడు ఆయనపేరులోనే వుంది.

తను కాదంటానని దురభిప్రాయంతో తనకు చెప్పకుండా మాగాణి అమ్మివేసినందానికి కిష్నుడు బాధపడ్డాడు. రుక్మిణమ్మకూ ఏదో బాధగావుంది. తమకు వట్టి మిట్టరి—మంచినీళ్లు మిగుల్తాయేమోనని సంశయు పడింది కానీ అడ్డుపడలేదు.

మాగాణి అమ్మివేసింది మొదలు కిష్నుడు మెట్టసేద్యానికి పూనుకున్నాడు జొన్నలూ, రాగులు పండిస్తున్నాడు. ఏవీ సరిగ్గా పండక తిండిగింజలకు కటకట లాడాల్సిన రోజులు వచ్చాయి అడపాదడపా కూలికి వెళ్లడం కూడా మొదలుపెట్టాడు.

సత్తెయ్య, కిష్నుడు, వాడిభార్య అందరి చూపూ చిన్నారావుమీదే వుంది. వారి ఆశలన్నీ అతనిమీద.

పరీక్షలు సమీపించాయని డబ్బు అవసరం అని చిన్నారావు వుత్తరం వ్రాయడంతోనే అందరూ ఆలోచనలో పడ్డారు ఈసారి రాముడు సహాయం చెయ్యనని ఖండితంగా చెప్పివేశాడు.

కిష్నుడు సేద్యానికి మిగిలిన ఎడ్లజత రెంటిని అమ్మివేసే సమయానికి డబ్బు పంపించాడు. సత్తెయ్య కిష్నుడి త్యాగానికి మురిసిపోయి శ్లాఘించాడు.

చాలాకాలానికిగా రుక్మిణమ్మ నీళ్ళు పోసుకుంది. మగపిల్లాడు పుట్టాడని మనఃపూర్వకంగా ఆశీర్వదించాడు సత్తెయ్య ఆ దంపతులు మురిసిపోయారు.

పరీక్షలు బాగా వ్రాసానని వుద్యోగానికి అప్లికేషన్ పెట్టానని త్వరలో వస్తున్నానని వుత్తరం వ్రాశాడు చిన్నారావు. అందరి ముఖాలు వికసించాయి.

తమ శ్రమ ఫలించే రోజూ, తాము హాయిగా వుండే రోజులు దగ్గరకొచ్చాయిని మోజు పడ్డారు ఆ యింట్లో వారందరూ

రుక్మిణమ్మ వేడినీళ్లు తెచ్చిపెట్టింది. సత్తెయ్యకు వీపు రుద్దుతూ— 'మావా పక్కటెముకలు బయట పడ్డాయ్! చిక్కిపోయావ్!' అంది.

'సిన్నోణ్ణి రానీ! మల్లా లావెక్కుతా! బోలెడు తిండి!' అన్నాడు సత్తెయ్య.

ఇంటి ముందు కారు హారన్ వినిపించడంతో అదేవిటో చూద్దామని రుక్మిణమ్మ సత్తెయ్య దగ్గర్నించి యివతలకి వచ్చింది. పసారాలో రాటినారలో త్రాళ్లు నేస్తున్న కిష్నుడు పరెత్తి చూశాడు.

టిప్‌టాప్‌గా టాక్సీలోంచి దిగి వచ్చాడు చిన్నారావు. రావడంతోనే అన్న ముఖంలోకి చూసి — 'నాన్న ఏడి?' అన్నాడు.

'తానం సేస్తున్నాడయ్యా!' సంబరంగా జవాబిచ్చాడు వాడును గొంతు విని. రుక్మిణమ్మ మాన్పడి పోయింది. కళ్లకెదురుగా తను, తన భర్త కనుపిస్తుంటే కనీసం చిరునవ్వులోనైనా పలకరించకుండా వుండడంతో ఆమె మనస్సు సంశయానికి లోనైంది.

'బాగుండావా సంద్రుడా!' కిష్నుడు ఆప్యాయంగా అడిగాడు.

'బాగున్నా లన్నా'' పొడిపొడిగా మాట్లాడాడు

సత్తెయ్య పంచె కట్టుకుని వస్తూ యింటిముందు ఆగివున్న టాక్సీని చూసి— 'బస్సులో రాలా!' అన్నాడు కొడుకుని యింత లేసి కళ్లతో చూస్తూ.

'తప్పిపోయింది. అందుకే అద్దె కారులో వచ్చాను'

'సానా డబ్బులయిళ్లా!' కిష్నుడన్నాడు.

'అయితే అయిందిలే!' కసురుకున్నాడు సత్తెయ్య.

కిష్నుడితోపాటు రుక్మిణమ్మ మునలాయన వైఖరికి ఆశ్చర్యపోయింది. 'చిన్నకొడుకుని చూడ్డంతోనే తామంతగా చేదయిపోయామా!' అనుకున్నారు

'ఇంకా వుందేం?' టాక్సీని చూపుతూ అడిగాడు సత్తెయ్య.

'నువ్వు రా తొందరగా!' వెళ్లాలి!'

'యాడికి?'

'పెళ్లి చూపులకు?'

'యిట్నా! నువ్వే మాటాడుకున్నావా? యిస్థిరంగా వుందే— మా రోజుల్లో మా

పెద్దోడా! తమాసాగా వుర్నా! రోజులు మారాయి.' అన్నాడు.

చిరునవ్వుతో తలూపి సమాధానం యిచ్చాడు కిష్నుడు. అంతకంటే యేమ వాలో తెలియలేదు

'కానీండిరా! మీరూ సిద్ధం కాండి! పోదాం!' కిష్నుడ్ని రుక్కిణమ్మనూ చూసి అన్నాడు సత్తెయ్య.

ముసలాడు అయినా రమ్మన్నాడు. మంచి వాడే అనుకుంది రుక్కిణమ్మ.

'వాళ్లెందుకులే... యింటిదగ్గ రెవరుంటారు?' చిన్నారావు తండ్రిమాటకు అడ్డు వచ్చాడు.

'నిజవే! ఆ విసయమే మరిసిపోయినా! పదా!' అంటూ లోనికివచ్చి మంచిగుడ్డలు వేసికొని వెళ్లిపోయాడు సత్తెయ్య చిన్నారావుతో.

కిష్నుడూ రుక్మిణమ్మా నిట్టూర్చారు. తాము సముద్రపు ఒడ్డున ఇసుకగూళ్ళు నిర్మించుకున్నామని — ఆ గూళ్ళు తరంగ ప్రభావానికి రూపభ్రంశం చెందాయని పీడ కల గన్నట్టుగా అనుభూతి చెందారు.

యాంత్రికంగా కిష్నుడూ రుక్కిణమ్మా వధూవరులపై అక్షింతలు చల్లారు. ఆ పెండ్లికి రాముడూ వాడిపెళ్లాము రాలేదు. సరియైన ఆహ్వానంలేదని, తనతో సంప్రదించాలనే కనీసపు మర్యాదను విస్మరించారనీ రాముడు ఆ ఛాయలకే రాలేదు.

ఏవరు వచ్చినా రాకున్నా వివాహపు తంతు ఆగదు గదా! వధూవరులు ముఖ్యంగా వుంటే చాలు. సత్తెయ్య రెండురోజులాగి వస్తా నన్నాడు. కిష్నుడూ రుక్కిణమ్మా తమ గ్రామానికి వచ్చేశారు. చిన్నారావు యిప్పుడు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అయ్యాడు—పైగా అదేజిల్లాకు రావడంతో సత్తెయ్య మురిసిపోయాడు.

తాను నీరుపోసి పెంచిన వృక్షముయొక్క ఫలాల్ని ఆరగించాలనే సహజ కుతూహలం అందరికీ వుంటుంది ఆశలన్నీ నింపుకొని ఎదురుచూసిన తరుణం ఆసన్నమయ్యే టప్పటికి సత్తెయ్య పరవశించి పోయాడు. చిన్న కొడుకు చిన్నారావు అత్తగారింట్లోనే మకాం వేశాడు

కాలం దొర్లిపోయింది ఆరునెలలు వెనక బడ్డాయి. చిన్నారావు దగ్గరనుంచి కిష్నుడికి ప్రత్యుత్తరం రాలేదు. తండ్రి క్షేమ సమాచారములు తెలియక కిష్నుడు అన్నీ

'పెళ్లయ్యి ఆరునెలలయింది. ఆకొడుక్కి ఎటూ బుద్ధిలేకపోతే పోయింది. ఈ ముసలాయనకైనా తెలియక పోయిందా! మనం యింత యిబ్బంది పడుతున్నాం. ఏమైనా డబ్బు పంపగూడదూ. అన్నీ అమ్మి సదివించిందానికి బాగా బుద్ధి సెప్పాడు ... మీ తమ్ముడు రావయ్యే ముందుగా జాగరత పడ్డాడు...' నిట్టూర్చింది రుక్మిణమ్మ.

'కిష్ణయ్య వుండాడా?' ఒకరైతు అడిగాడు ఆ యింటి గుమ్మంముందు నిలచి. కిష్నుడు అతణ్ణి సమీపించి—'ఏటి? విసయం?' అడిగాడు.

'మీ అయ్య బస్టాండుకాడ కూకోని వుండాడు. యేడుత్తున్నాడోస్! యింటికి రమ్మంటే రాలా. యేందో యిసయం యర్కా కనుక్కోనిరా!' అంటూ వెళ్లిపోయాడు.

'ఏవే రుక్కిణీ! పైగుడ్డ యిట్టే! మా నాయనొచ్చుండాడంట!' అడిగి తీసుకుని ఆత్రుతగా బయల్దేరాడు.

అర్థంగాక రుక్మిణమ్మకూడా అతని వెనకే బయల్దేరింది. బస్టాండులో వో వేప చెట్టుక్రింద కూర్చొని పైగుడ్డతో కళ్లద్దు కుంటున్న సత్తెయ్యనుచూసి దంపతులిద్దరూ ఆశ్చర్య పోయారు,

సత్తెయ్య చాలా బలహీనంగా వున్నాడు. పైగా పక్కన కర్రకూడావుంది. దానిమీదావో చేయి వుంది.

'సిన్నోణ్ణి రానీ! మల్లా లావెక్కుతా! మనకు బోలెడు తిండి!' అని అనాడు సత్తెయ్య అన్నమాట గుర్తొచ్చింది, రుక్కిణమ్మకు. అందరికీ ఎటూ చిన్నారావు సంపాదనను అనుభవించే అవకాశం లేకపోయింది. కనీసం

ఆ ముసలాడికైనా లేకపోయెందా?' అని ముక్కుపై వ్రేలేసుకుంది రుక్కిణమ్మ


'వేరా నాయనా! మీకు సేనా అన్నాయం సేశాను ... యిక్కడే బస్టాండులో అడుక్కొని బతకతా! మిగిలితే నీకే అప్పజెప్పుతా.' సత్తెయ్య మొరాయించాడు కిష్నుడు పిలిచినా రానని మొండికేస్తూ.

'నువ్వు అడుక్కోవాల్సిన కర్మేంటి? నేను లేనూ! రా నాయనా యింటికి పోదాం! రా!... నువ్వూ పిలువే!' అంటూ మౌనంగా వున్న భార్యను కసురుకున్నాడు.

'రా మావా! అసయింగా యిక్కడెందుకూ! అందరూ సూత్తున్నారు... రా యింటికి పోదాం!' అని ఆ దంపతులిద్దరూ చెరో చేయిపట్టుకుని యింటికి చేర్చారు

అసలు విషయం అవతల బయట పడింది. చిన్నారావు మామగారు రిటైర్డ్ కలక్టరు. 'అల్లుణ్ణే యిల్లరికం తెచ్చుకున్నాముగానీ, అల్లుడి తండ్రియైన సత్తెయ్యను గాదు. గనుక పంపివేయుమని ఒకటే నసుగుడంట. భార్యా వ్యామోహంలో చిక్కుకున్న చిన్నారావు అడకత్తెరలోని పోకచెక్కయ్యాడు ఎంతకూ చిన్నారావు చెప్పకపోవడంతో అతని మామగారే చెప్ప సాగాడట. అది విని సహించలేని సత్తెయ్య కొడుకుని అసలు విషయం అడిగాడట— అసలు యిల్లరికప్పెండ్లికి ఎందుకు ఒప్పుకున్నావు అని. వేరే యింటికి వెళ్దాం అని తండ్రి పెత్తనం చలాయించబోయేసరికి ఎదురుదెబ్బ తగిలిందిట.

కేవలం ఈ విషయంలోనేగాక కిష్నుడికి ప్రతినెల కొంత డబ్బు పంపమని చిన్నారావుకి చెప్పాడంట. తమ్ముణ్ణే గురించి



మధురనామం



బొలు / సుశేంకాలరమణయ్య. ధర్మపురం

భగవన్నామములలో 'రామ, కృష్ణ' నామములే చాలా ప్రసిద్ధమైనవి. సర్వే సర్వత్రా అందరూ—సామూహికంగా గాని, ప్రత్యేకంగా గాని స్మరించే శ్లోకాల్లో

'హరే రామ హరే రామ
రామ రామ హరే హరే,
హరే కృష్ణ హరే కృష్ణ
కృష్ణ కృష్ణ హరే హరే.'

అనేదే చాలా ప్రసిద్ధమైనది. దీనిలో ఉన్నవి 'రామ, కృష్ణ' నామాలే! వీటిలో రామ నామం తరింపజేసేది. అందువల్లనే శ్రీరామునికి తారకనామమనే ప్రసిద్ధి వచ్చింది.

ఇక కృష్ణనామమో! ఎంతో మధురమైనది. నామోచ్చారణలోనే ఆ మాధుర్యం వ్యక్తమవుతుంది. మధురమైన సంస్కృత గేయ కావ్యాలు గీతగోవిందం, కృష్ణలీలా తరంగిణి, నారాయణతీర్థులవారి తరంగాలు కృష్ణపరంగానే ఉంటున్నాయి.

పేరు వడిన మహా విద్వాంసుడూ, మహాకవీ అయిన జగన్నాథ పండితరాయలు కృష్ణనామ మాధుర్యాన్ని గురించి ఇలా వర్ణించాడు.

'మృద్వీకా రసితా సితా సమసితా
స్ఫీతం నిపీతం పయః
స్వర్యాతేన సుధాప్యధాయి కతిధా
రంభాధరః ఖండితః,
తత్త్వం బ్రూహి మదీయ జీవ భవతా
భూయో భవే భ్రామ్యతా
కృష్ణేత్యక్షరయో రయం మధురిమో
ద్గారః క్వచిల్లక్షితః?'

అనేక జన్మలెత్తి, స్వర్గ సుఖాలను కూడా అనుభవించి, తిరిగి భూలోకానికి వచ్చిన జీవాన్ని గూర్చి దానితో కూడి ఉన్న జీవి అంటున్న మాటలివి—

'ఓ నా జీవుడా! నీవు మధురంగా ఉన్న ద్రాక్షపళ్లు తిన్నావు. కండచక్కెర తిన్నావు. మధురక్షీరాన్ని సమృద్ధిగా పానం చేశావు. స్వర్గానికి వెళ్లినప్పుడు అక్కడ అమృతాన్ని తాగావు. రంభయొక్క అధరామృతాన్ని గ్రోలినావు. ఇన్ని మధురపదార్థాలను అనుభవించావు కదా! నిజం చెప్పు. నీవు మళ్లీ భూలోకానికి వచ్చి 'కృష్ణ' అనే రెండు అక్షరాలు ఉచ్చరించడంవల్ల కలిగిన మాధుర్యం మరెక్కడనయినా, దేనియందనయినా ఉన్నదేమో చెప్పు' అని దీని అభిప్రాయం!

కృష్ణ నామోచ్చారణ ఎంత మధురమైనదో. కృష్ణునికి చేసే నమస్కారం అంత విశిష్టఫలప్రదమైనది.

'ఏకోఽపి కృష్ణస్య కృతః ప్రణామః
దశాశ్వమేధావభృథేన తుల్యః,
దశాశ్వమేధీ పునరేతి జన్మ
కృష్ణ ప్రణామీ న పునర్భవాయ.'

'శ్రీకృష్ణునికి చేసిన ఒక్క నమస్కారం నూరు అశ్వమేధ యాగాలు చేసి ముగింపు సూచకంగా అవభృథ స్నానం చెయ్యడంతో సమానం. నూరు అశ్వమేధ యాగాలు చేసి ఉత్తమ లోకాలకు వెళ్లినా తిరిగి మరో జన్మ ఎత్తవలసిందే! కృష్ణునికి నమస్కారంచేస్తే మాత్రం తిరిగి జన్మ అనేది మాత్రం ఉండదు. అని ఈ శ్లోకం అభిప్రాయం.

కిష్టుడుచేసిన త్యాగం వర్ణించి యిబ్బందుల్లో వున్నవాళ్లను ఆదుకోమని ప్రాధేయపడ్డాడట సత్తెయ్య.

నీకే పెట్టేది దండగగావుంటే యింకా ఎవరికో పంపమని సిఫారస్ చేస్తున్నావా అని వియ్యంకుడు అడగడంతో సత్తెయ్య రెచ్చిపోయి నానా దుర్భాష లాడాడట. తన కొడుకుని మోసంచేసి, మందో మాకో పెట్టి వశం చేసుకుని కీలుబొమ్మలా ఆడిస్తున్నారనీ, కష్టపడి పెంచి, చదివించిందానికి వీడి సంపాదనను అనుభవించే హక్కు తమకే వుందని, తన కొడుకు సంపాదనను తేరగా కుక్కల్లా తింటున్నారని ఆవేశం అపుకోలేక అడిగేయడంతో వియ్యంకుడు సత్తెయ్యను మెడబెట్టి నెట్టివేసాడంట. తనకంత అవమానం జరుగుతున్నా చూస్తూ వున్న చిన్నారావుని చూసి నిశ్చేష్టుడైపోయి ఆశాభవనాలు నిలువునా కూలిపోగా సత్తెయ్య 'ఛీ!' అని వచ్చాడట. చిన్నారావ్ బస్టాండ్ కొచ్చి ఏమీ మాట్లాడలేకపోయి జేబులోంచి కొంత డబ్బును సత్తెయ్య కివ్వబోతే 'థూ!' అని ముఖానవూసి వచ్చేశాడంట సత్తెయ్య.

'ఒరేయ్ పెద్దోడా! నా బాస, అదే నా మాటలు బాగలేదని పల్లెటూరి బుడంకాయనని కోడలు పిల్ల వూరకే యగతాళి పట్టిత్తుంటే ఈ యధవ నోరుమూసుకొని వున్నాడు. నా మాటలవల్ల ఆడి పరువు బోతుందంట ... నీకు చేసిన అన్యాయానికి భగమంతుడు నాకు బాగా చాస్తి సేసాడు.' అని భోరున విలపించాడు సత్తెయ్య.

'ఊరుకో నాయనా! ఆడు యిట్టవుతాడని మనమేం కలగన్నావా? యేదో యధవ వుద్దరిత్తాడనుకున్నాం... పోన్లే! నా దగ్గరే వుండు...యిసారించకు' అన్నాడు తండ్రితో కిష్టుడు.

'ఏనే! మా నాయన్ను యేవీ అనకు. ముసిలిపాణం... దిగులుతో యిప్పటికే సితికిపోయింది... మనవేం పెడిపోములే? యేం?' అన్నాడు చాటుగా భార్యని పిలిచి.

'అట్టాగే లేయ్యా! నేనెందుకంటాను. ముసిలోదు పాపం దిగులుబడ్డాడు!' అని రుక్మిణమ్మ జాలిగా చూసింది సత్తెయ్యను.

పైగా వాళ్ళకీ, వీళ్ళకీ, చోటియ్యిబావా?' అంటూ ఈ పురమాయింపులుకూడ దేనికీ పన్ను పెద్దవాణ్ణి చెయ్యడానిగ్గానీ' అన్నాడు తాను. కళ్ళు మూసుకున్న పళాన్నే కుదిరీ, కుదిరీ, నవ్వింది సుధ.

'సరి అదుగో అత్తయ్యవాళ్ళూ వచ్చే స్తున్నారు గానీ, నీకు తగినదాన్ని కాదూ, నీకు తగినదాన్ని కాదూ' అంటూ వాదించే బదులు ఈపైన తగినదాని వయ్యేటందుకు శ్రద్ధచూపి పరీక్షల్లో త్వరగా ప్యాసవాలి. తెలిసిందా?' అంటూ సుధ వీప్మీద లాలనగా చరిచి ఎప్పట్లా కుర్చీ ఎడంగాలాక్కుని కూర్చున్నాడు తను.

అత్తయ్య వచ్చేక సుధ చేతులు తీసేసి మామూలుగ పడుకుంది. అయితే ఆ మొహంలో ఆ కొన్ని నిమిషాల్లోనూ ఒక ప్రత్యేక కళ మెరియడం తను స్పష్టంగా కనిపెట్టేశాడు. పిచ్చిసుధ తనకెక్కడ లోపం వస్తుందోనని నాకు సలహాలిచ్చి తన ఈ ఆశలిలా తన్లోనే జీర్ణింప జేసేసుకునేదిగావల్ను. పాపం ఆ మబ్బు తొలగిపోవడంతో ముఖంలో అంత ప్రకాశం వచ్చింది అని అనుకుని అప్పటి సంఘటనల్ని తల్చుకుని ఇప్పుడు నవ్వుకోసాగాడు రఘు.

ఇలా ఆఆలోచన్లలోమునిగిపోయున్నరఘుకి వాకిట్లో రాధా చంద్రమౌళిలు 'టా టా' చెప్పుకోవడం లోపలి గడియారం వరసగా పదిగంటలు కొట్టడం ఒకేసారి వినిపించాయి. అబ్బా ఇంతటయిం అయిపోయిందా అప్పుడే?' అనుకుంటూ లేచివెళ్ళి పడుక్కున్నాడు రఘు.

మర్నాడు మామూలుగా పొద్దున్నటి ఉపాహారాలూ హాస్పటల్లో ఒంటిగంటవరకూ పనీ మళ్ళీ మధ్యాన్నభోజనం వరసగా జరిగిపోయాయి. నాలుగయిదు రోజులాయి మధ్యాన్నానికి తరవాత ఇంటిపట్టునే వుంటూన్న రఘు ఆ రోజునుండీ మళ్ళీ పన్లోకి వెళ్ళిపోతూండడమేగాక, సాయంత్రం తను బాగా ఆలస్యంగా వస్తున్నాడు. అందువల్ల ఇంట్లో ఏం జరుగుతున్నదీ ఎవ రెక్కడికి వెళ్తూన్నదీ మొదలైన వివరాలేవీ అతనికి తెలియడంలేదు. తను వచ్చేసరికి రాధా, మౌళీ, హాల్లో పేకాడుకుంటూ కూర్చునుండడమో లేక రాధ మాత్రం చదువుకుంటూ కూర్చునుండడమో జరుగుతూండేది.

అలాంటిది ఈమధ్య కొద్ది రోజులబట్టీ చంద్రమౌళి కనిపించడం లేదు సరికదా రాధకూడా ఏదో బెంగపడ్డదాన్లా కని

పిస్తూంది. మునుపట్లా ఎప్పుడెప్పుడు అయిందనిపించుకుని ఇంటికిపోదామా అనుకుంటూ నడకా, పరుగుగా, బంగ్లా కొచ్చేస్తూండే రాధ ఇప్పుడు కాళ్లీడ్చుకుంటూ విస్పారంగా నడుస్తూండడం కనిపెట్టేశాడు రఘు. పోనీ తను వచ్చేలోగా చంద్రమౌళివొచ్చి వెళ్లిపోతున్నాడేమో. అనుకుందుకూ ఎప్పుడో అప్పుడప్పుడూ, తప్ప యాష్ ట్రేలో సిగరెట్ పీకలుగానీ, ఇల్లంతా సిగరెట్ కంపుగానీ వుండడంలేదు. ఉన్నా అతను ఏ కొద్ది సేపోవుండి వెళ్లిపోయాడను కుందుకి నిదర్శనంగా ఒకటిరెండు సిగరెట్ పీకలే అందులో కనిపించేవి.

(ఇంకావుంది)

టమేటాలు తెచ్చిన తంటా!

తమిళనాడుకు చెందిన రామాపురం అనే వూరిలో పొన్నుసామి అనే అతని తోటలోని టమోటా పళ్ళూ తదితరాలూ విపరీతంగా పోతున్నాయట. దొంగను పసిగట్టలేక, పొన్నుసామి దొంగతనం చేసిన వాళ్ళ నుద్దేశించి అలిపెడు మాటలన్నాడట పొన్నుసామి భార్యకు, రాజా అనే అతని భార్యకూ తగువు కూడా వచ్చిందట. దాంతో రాజుకు కోపం వచ్చి మరో ముగ్గురి సహాయంతో సొంతో గొడ్డు వేస్తున్న పొన్నుస్వామిని రాళ్ళతో కొట్టాడట స్పృహ తప్పిపడి పోయిన పొన్నుసామి తలమీద పెద్ద బండరాయి ఎత్తేశాడట మార్గన్ అనే అతను. దాంతో పొన్నుసామి అక్కడికక్కడే చనిపోయాడట.

అరవయ్యోఏట గర్భం

శాంటియాగోలో 60 ఏళ్ళ ఆమె వో బిడ్డను కని ఆ బిడ్డ తన 23వ సంతానం అవటాని వో ప్రకటన చేసిందట. ఆమెకు మొదటి భర్త వలన 12 మంది, రెండవ భర్త వలన 11 మంది పిల్లలట. అసలు 60వ ఏట గర్భం ధరించడం, పిల్లను కనడ మనేది సైన్సు ఆశ్చర్యపోయే విషయమని నమ్మ శక్యం కాదని సైన్సు వాదిస్తుంది, ఎటొచ్చి యిది కళ్ళెదుట జరిగినది గనుక ఒప్పుకు తీరాలని విజ్ఞాన శాస్త్రవేత్తలన్నారట అయితే యిది ప్రపంచ చరిత్రలోనే మొదటి సారయ్యుండవచ్చునేమో అన్నారట వారు.



హత్యలా? ఆత్మహత్యలా?

పుత్తంకర్రై తాలూకా సామర్లపట్టి రైల్వేలైను మీద వో యువకుని శవం దొరికింది. విచారణ మీద ఆ వ్యక్తి పేరు ఉమాపతి అనీ, సామర్లపట్టి రెవెన్యూ ఆఫీసులో పని చేస్తున్నట్లు తేలిందట. పాయచ్చల్ గ్రామానికి చెందిన విజయన్ అనే 22 ఏళ్ళ యువకుడు 17 తేదీ రాత్రి భోజనం చేసి, చెరకు తోటకు వెళ్ళినవాడు తిరిగి రాలేదట తెల్లవారక, అతని శవం రైలు పట్టాలమీద దొరికిందట. ఈ రెండూ హత్యలా, ఆత్మహత్యలా, లేక లైను దాటుతుండగా అనుకోకుండా రైలురావడం వల్ల జరిగిన సంఘటనలా అని ఆయా పోలీసులు విచారిస్తున్నారు.

ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

* * *

ఢిల్లీలో టాంగా గుర్రబ్బండి తోలుతున్న గీతాగంగూలీ అనే అతని గుర్రం తా చెప్పిన మాట వినక, లొంగక ఎదిరించి, ఎగిరిగంతులు వేసిందట. దాంతో గంగూలీ క్రిందపడి, చనిపోయాడట.

పోలింగ్ ఆఫీసరుభార్య ఆగ్రహం!

కోయంబత్తూరుకు చెందిన అంధియూరు ఎన్నికల బూతులో పోలింగు ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఒకాయన భార్య వోటు వేయడానికి వచ్చి అక్కడ నిలబడి వున్న జనాన్ని, క్యూను నిర్లక్ష్యం చేసి, నేరుగా లోపలకు వెళ్ళిందట. మిగతావారు గోల చేసేలోగానే ఆఫీసరుగారు తన భార్యను వారించి, క్యూలో రమ్మన మన్నారట దాంతో ఆమెకు కోపంవచ్చి, నన్నూ క్యూలో రమ్మంటారా! సరిసరి! ఇదయ్యాక ఇంటికి రారూ! అక్కడ చూద్దాం విషయం, ఇవాళ తాడో పేడో తేలిపోవాలి అని అరిచి, వోటు వెయ్యకుండా వెళ్ళిపోయిందట— ఎంతవారలైనా ..



జోకులు కానివి

ఆరవ తేదీన బొంబాయి నుంచి ఢిల్లీ వెళ్ళాల్సిన విమానంలో కనీసం శాస్త్రానికైనా ఒక్క ప్రయాణికుడుంటే వేసేదే ఒట్టులు అయినా ఆ ఖాళీ విమానం తన డ్యూటీ ప్రకారం ఎగిరి వెళ్ళిపోయిందట

ఇందిరాగాంధి పోటీ చేస్తున్న రాయబరేలీలో ఆమెకు ప్రత్యర్థిగా నిలబడ్డ రాజనారాయణ్ పత్రికా విలేఖరులనంగర్ని పిలిచి, 'నేను ఇందిరాగాంధిని వోడించేశాను ఐ హావ్ సన్' అన్నారట అప్పుడే

బెంగుళూరులో ఇందిరాగాంధి వక్తలొకాయన 'ఈ ఎన్నికలలో ఇందిరాగాంధిపార్టీ గనుక బెంగుళూర్లో రాకపోతే రెండు తులాలబంగారం వోడిపోవడమే గాక, బుర్ర గుండు గీయించుకుంటాన'ని మరొకాయనతో పందెం వేశాడట

శివసేన నిధుల జమాకర్చులు నయాపైసలతోసహా లెక్క చెప్పవలసిందని ఆ సేన చీఫ్ బాల్ థాక్రేను



శివసేన వారంతా నిర్బంధించారట అంతేగాక ఎన్నికల హడావుడిలో ప్రచారం చేస్తున్న ఆయనమీదే ఏదో కత్తి కూడా విసిరారట

కర్రిగామ అనే ఊరిలో వోటు వేయవచ్చిన వో మహిళ బాలట్ పత్రంలో ఇందిరాగాంధి బొమ్మ లేనందువల్ల తన వోటు ఆమెకు తప్ప వేయనని, పోలింగ్ ఆఫీసరు ఎంత నచ్చచెప్పినా వినక అట్టే వెళ్ళిపోయిందట— లాస్ట్ వోట్!

బండిపై పడ్డ భక్తులు

కోటప్పకొండ తిరునాళ్ళ నుంచి వస్తున్న భక్తులలో వో 500 మంది సునిపాక రైల్వే స్టేషనులో ఆగిన పాసింజరు బండిలోకి దౌర్జన్యంగా ఎక్క ప్రయత్నించారట. దాన్ని వారించబోయిన అధికారుల మీద అందుబాటులో వున్న రాళ్ళు, రప్పలూ రువ్వి, అంతతో ఆగక స్టేషనును, ఆ బండిని శక్తివంచన లేకుండా నాశనం చేయసాగారట దాంతో తప్పనిసరిగా పోలీసులు కాల్పులు చేయవలసి వచ్చిందట. తత్ఫలితంగా ముగ్గురు

చనిపోయినట్లు, చాలామంది క్షతగాత్రులయి నట్లూ తెలిసింది.

ఆత్మాభిమానం

తన భర్తకూ, తండ్రికీ భూమి విషయంలో తరుచు పోట్లాటలు వస్తూండేవట. దాంతో తన తండ్రి తననిరోజూ తిట్టుతున్నాడన్న ఆత్మాభిమానంతో కాళియమ్మ అనే ఆమె విషం త్రాగి చనిపోయిందట. ఇది తొట్టంపట్టి గ్రామంలో జరిగింది.

వోటు వేసిన వెంటనే మరణం

మైసూరుకు చెందిన ధార్వార్ ఎన్నికల బూత్‌లో 52 ఏళ్ళ ప్యాటెప్ప భీమప్పమాదార్ అనే ఆయన తనకు నచ్చిన అభ్యర్థికి వోటువేసి— వెంటనే కుప్పకూలి, అక్కడికక్కడే చనిపోయాడట.

లైట్స్ ఆన్

పీక కత్తిరించివున్న 14 ఏళ్ళ యువకుని శవం బారీపుర వద్ద వో కాలనులో 2వ తేదీ వుదయం దొరికిందట.

నాడియా జిల్లా కృష్ణగర్‌లో క్లాసురూములో పాఠం వింటున్న అజయ్‌సర్కార్ అనే విద్యార్థిని ఎవరోవచ్చి పొడిచి చంపేశారట.

రెండవతేదీ రాత్రి, మూడవ తేదీన కలిపి కనీసం వెస్ట్ బెంగాల్లో వో ఆరు హత్యలయ్యాయట. ఈ ఆరుగురు హతుల్లోనూ బంగ్లా కాంగ్రెసు లీడరు ఒకాయన, ఒకరైల్వే అధికారి, మరోవ్యాపారి వున్నారట.

హుగ్లీ జిల్లాలోని మాతిపరలో వో కాలనులో 3వ తేదీన రెండు శవాలు దొరికాయట.

జంషెడ్పూరు ఉల్సానా ప్రాంతంలో కొంతమంది ముఖర్జీ అనే ఆయన ఇంటిమీదపడి, ఆయన్ను చంపబోయేసరికి ఆయన మేనల్లుడు అడ్డుకున్నాడట. దాంతోవారు ఆ మేనల్లుణ్ణి చంపి, ముఖర్జీని గాయపరచి, అదృశ్యులైపోయారట.

సూరత్‌కు చెందిన అడజన్ అనే గ్రామంలో గోబర్ధన్‌దాస్ బోక్వాలా అనే కాంగ్రెసు వ్యక్తిని నడిరోడ్డుమీద ఎవరో ఒకటవ తేదీన పట్టపగలు చంపేశారట

జాదవ్‌పూర్‌లో కొందరు ఉత్సాహవంతులైన యువకులు సెయింట్ దీనబంధు ఆండ్రూస్ స్కూలుకు, ఆ స్కూలు బస్సుకూ నిప్పంటించారట. ఆఫీసు కాగితాలు వగైరాలు శక్తివంచన లేకుండా తగలబెట్టారట. వారి నడ్డుకున్న పోలీసుల మీద బాంబులు విసిరారట.

జోరాబగన్‌లో బస్సులో వెళ్తున్న 22 ఏళ్ళ శ్యామల్ బెనర్జీ అనే సి.పి.ఐ[యం] వ్యక్తిని బస్సులోంచి క్రిందికి లాగి, వో సందులోకి యీడ్చుకు వెళ్ళి, అక్కడాయన్ని పొడిచి చంపేశాడట.

షాముక్తలా స్టేషనుమీద నక్సలైటులని చెప్పబడే వారు పడి [6వ తేదీన] రైల్వే రక్షకదళం వారి దగ్గరనున్న నాలుగు రైఫిల్సు ఊడలాక్కుని వో ఇద్దర్ని చంపి పారిపోయారట.

ప్రశ్నోత్తరాలు

...క. రామలక్ష్మి....

వికటశ్రీ, అనకాపల్లి

...చదువు తక్కువని రచనని స్వీకరించరా ?

అప్పే ఎక్కువైతేనే ఇబ్బంది నాకి రచన ఒక పుస్తకం ఒద్దం కావచ్చ భయం. అయినా యింత వికటంగా ఎలా ఆలోచించ కల్గావు తమ్ముడూ పత్రికలవారికి నీ చదువు సంధ్యల విషయం ఏమవ పరం నిరక్షర కుక్షులు రాస్తేనే పత్రికలకి వరీ పబ్లిసిటీ ఈపెగారు అక్షరాలు నేర్చుకుంటూనే ఒక సీరియల్ నవల ప్రారంభించినది తెలియ చేయడానికి సంతోషిస్తున్నాం అంటూ బాక్సు కట్టుతారు. కొంచెం ఓపిక పట్టు. [మాలో మన మాట ఆడ పేరుతో వాడా పంపించి చూశావా]

ఎన్. ఎస్. ఎన్, యానాం

మీ దృష్టిలో ఆడపిల్లలకు చదువు అవసరమా? అనవసరమా ?

చదువావారు శాపంగా పండమిస్తే అనవసరమే- అనేదో తిట్టులాగా చదువుకున్నది అంటూ చెప్పడం నేను వాళ్ళకొక్క పిల్లలు చదువు అనవసరం అయిన మానవజన్మ ఇంకా అపలాపం ఎత్తలేదు., లేక ఆడదాని జన్మ కొందరు మొగాళ్ళ లాగా— మానవ జన్మగా పరిగణించరా మీరు?

వి. ఎస్. కె, చిత్తూరు

మీ వారు జగమెరిగిన వారేకదా. మిమ్మల్ని వివాహం చేసుకున్నప్పుడు మాంగల్య ధారణ విసర్జించాడు. జంజాన్నికూడా విసర్జించారా?

అసలుపనయనమే చేసుకోని వారికి జంధ్యం ప్రసక్తే లేదు! పోనీతెద్దురూ, మరి మురికి తాడులా వేసుకునే నడ్ (బాహ్య) జంధ్యం కంటే శుచిగా ఉండడం ప్రధానం కదా?!

బి. పి. ఆర్, ఆదోని

ఏమండి గోళ్ళు పెద్దవిగా పెరగాలంటే ఏం చెయ్యాలి ?

ఏమిటి మీరూ స్వారివారు వజరత్న బిరుదిస్తా మంటున్నా రేమిటి? కొంపతీసి? గోళ్ళు పెద్దవి పెంచగానే సరికాదు. వాటిని శుభ్రంగా ఉంచుకోవాలి. అదిరమత పెరాలని అంత శ్రమయితే ఉపయోగించే దాంకో పనైనా చేసుకోవచ్చు కదా ?

నేను కవరుపంపితే మీ ఫోటో పంపుతారా?

క్షమించాలి నేను కవరుతో ఇవ్వను.

ఎ. ఎస్. డి, సాంబకిపూరు

రామలక్ష్మిగారూ, మగవాడు ఆడదాని విలువ గుర్తించేదెప్పుడు?

చచ్చిన మర్నాడు.

టి. ఎస్, కాకినాడ

మా పిల్లలకి చదువంటే శ్రద్ధ బాగా తక్కువ. ఎన్నివిధాల చెప్పినా చదవరు. వాళ్ళనేం చెయ్యమంటారు?

మీరు సాధించి పోస్తూంటారు కాబోలు దాంతో పుస్తకం అంటే వెగటు పుట్టే ప్రమాదం వుంది చదువు చదువు అని ఇరవై నాలుగ్గంటలూ పోరి లాభంలేదు పిల్లలకి వాళ్ళ సిగ్గు వాళ్ళకు తెలియాలి. కృషిలో లోపం వల్ల క్లాసులో తిట్లు తింటే వాళ్ళే చదవడం మొదలు పెడతారు అప్పటికీ వెనుకబడితేనే మీ సహాయం. నేచెప్పానా అంటూ లెక్చరిచ్చి కూడా ప్రయోజనం లేదు వోసారి ఫెయిలయితే వాళ్ళకే తెలుస్తుందని ఊరుకుంటాను నేను మమ్మీ నీ సొమ్మేం పోయింది మేం ఫెయిలవుతాం? చదవకపోతే అంటున్నారిప్పుడు పిల్లలే— ఎక్కడికేనా వెడదాం రండర్రా అంటే. అంచేతనే చెప్పే పద్ధతి వాటిని రూల్ చేసేలాగా, చెప్పి పాడిచేలాగా కాకుండా నేర్పుగా ఉంటే తప్పకుండా వింటారండీ పిల్లలు వాళ్ళ తెలివితక్కువగా వుంటే మనకెంత చిన్నతనమో వాళ్ళకీ అంతే కదా.

ఎమ్. కె వి, గుంటూరు

ఏమండీ, నేను జోక్సు పంపదలచుకొన్నాను. బొమ్మలువేసి పంపాలో ఊరికే పంపాలో వివరంగా చెప్పండి.

అమ్మా ముందా జోక్సుకి తట్టుకుని నిలబడనివ్వు!

వెంకట్, ఉరవకొండ

...మూగవోయిన ఊహావిపంచిని శ్రుతి లయబద్ధంగా పల్కిస్తున్నారనడం అతిశయోక్తి కాదు. మీ శైలి ఆనందదాయకమైనది. మీ భావనా పరంపర అమూల్యమైనది. మీ సమయస్ఫూర్తి కొనియాడ తగ్గది.

నాయనా వెంకటూ— నువ్వన్న చివరి మాట నాకు నచ్చింది.

ఎస్. వి. ఆర్, కాకినాడ

మాలతీ చందూర్‌పై మీ అభిప్రాయం ఏమిటి !

మాలతి నా ప్రియబాంధవి ఆవిడగారు మెట్టినా వదలలేని దాన్ని నేను.

ఎమ్. ఎస్. వి ఆర్, ఆముదాల వలస

మీ హాబీ ఏమిటి?

కబుర్లు.

నేషనలిజమ్ మీద మీ అభిప్రాయం ఏమిటి?

నేషనలిజమంటే తమరే మనుకుంటున్నారేమిటి? కాలేజిలో పొలిటిక్సు ప్రొఫెసర్ మడర్ కాలంలో చెప్పిన వ్యాసాన్నిక్కడ యథాతథంగా చెప్పేయడానికి నేనేం స్టూడెంట్ననుకున్నానా?!

జి. పి ఎన్, కావలి

స్నేహితులెలా ఉంటారు. అంటే -- మారిపోకుండా.

నిన్ను నీ స్నేహితుడెలా చూడాలని అనుకుంటావో అలా నీవు చూసినప్పుడు స్నేహితులు మిగులుతారు.

కె. ఎస్. ఎమ్ బెంగుళూరు

జననీ.. నిరాశాపరుడనై కన్నవారి చల్లని చదువు రగిల్చిన వాడనై కారు చీకటిలో నున్న నాకు మీ మృదుమధురమైన పలుకులనెడి ఔషధంబుకై ఎదురు చూస్తాను.

నత్తా నిరాశాపరుడు నిత్యదుఃఖితుడు. అతగాడిని ఏ మృదుమధుర శక్తులూ ఉత్సాహవంతుల్ని చేయలేవు!

కె. ఎస్, విజయవాడ


మీరు పెద్దలు మారాలి అను సినిమాకు కథ రాస్తున్నారని విన్నాను. ఎంతవరకు నిజం?

కొంతవరకు. అయినా సినిమాకి కథ ఒక్కళ్ళు రాసేది కాదు పలువురు కలసి వండుతారని తెలిసింది. ధైర్యం వున్న వాళ్ళు దానికి బాధ్యత వహిస్తారు అందుకే కథ రాద్దామని అనుకోలేదు. మాటలు రాద్దామని ప్రయత్నించానంతే తప్పయితే క్షమించాలి మీరు!

ఎమ్. ఎస్. కావలి

మనం సామాన్యంగా తు. చ. తప్పకుండా అంటూ వుంటాం. అంటే అర్థంఏమిటి?

మక్కికిమక్కి అని సంస్కృతంలో గణాల్లాంటివి గిట్టించడానికిలాంటి అక్షరాలు వాడితే అవి తెలుగులో అనువదించేటప్పుడు కూడా వాడేయుండంతో, తు చ అనేవి వచ్చాయి. ఏమాత్రం తేడా రాకుండా అని చెప్పుకోవచ్చు—



'రంగేళీ రాజా'లో కాంచన, నాగేశ్వరరావు.

చిత్రసమీక్షలు:

రంగేళీ రాజా

రావుబహద్దూర్ జగన్నాథాన్ని హత్య చేశాడని అనుమానించబడతాడు రామదాసు. హత్య చేయబడిన జగన్నాథం భార్య పార్వతమ్మ కూడా రామదాసును శంకిస్తుంది. అన్నగారయిన నరసింహం యింటికి వచ్చి తల దాచుకుంటుంది. కొడుకు 'రాజా'ని పెంచి విద్యాబుద్ధులు చెప్పిస్తుంది. ఒక రోజు — తన తండ్రిని రామదాసు హత్య చేశాడని మేనమామ నరసింహం ద్వారా తెలుసుకుని, అతని ఆచూకీ తీయటంకోసం పట్నం వెళతాడు రాజా.

పట్నంలో హనుమంతరావుగా వ్యవహరించబడుతున్న రామదాసు — జగన్నాథం హత్యానేరం తనమీద మోపబడినందుకు మానసిక సంక్షోభంతో కుమిలిపోతుంటాడు. జగన్నాథం ఆస్తిపాస్తుల్ని— ఆయన భార్యాబిడ్డలు కనిపిస్తే అప్పగించాలని రామదాసు చూస్తున్నాడు. పార్వతమ్మ, రాజాలకోసం రోజూ అతను ఆరా తీస్తూనే వున్నాడు. పట్నం వచ్చిన రాజాకి అనుకోని పరిస్థితుల్లో, రామదాసు కూతురు విజయతో పరిచయం అవుతుంది. ఆమె 'ఫలానా' అని అతనికి తెలీదు. ఇద్దరూ మనసిచ్చి పుచ్చుకున్నారు. పెళ్ళికి కూడా సిద్ధపడ్డారు.

రామదాసు ఈ వివాహాన్ని అంగీకరించలేదు. రాజా — అతనే రామదాసని కనిపెడతాడా? నరసింహం ఏం చేస్తాడు? ఈ పెళ్ళిని వద్దనటంలో రామదాసు ఆంతర్యం ఏమిటి?

—క్రైమూ, సెంటిమెంటూ ఉన్న ఈ 'రంగేళీ రాజా' చిత్రం మార్చి 11 న రాజశ్రీ పిక్చర్స్‌ద్వారా విడుదలయింది. రాజాగా నాగేశ్వరరావు, విజయగా కాంచన, రామదాసుగా గుమ్మడి, నరసింహంగా ముక్కామల, అతని కొడుకుగా సత్యనారాయణ, సి. ఐ. డి. ఇన్స్‌పెక్టర్‌గా చలం, పార్వతమ్మగా లక్ష్మీరాజ్యం నటించారు.

భమిడిపాటి రాధాకృష్ణ సంభాషణలు, ఘంటసాల సంగీతం, కమల్‌ఘోష్ ఛాయాగ్రహణం నిర్వహించిన ఈ చిత్రానికి దర్శకుడు: సి. యస్. రావు. నిర్మాతలు: శ్రీధరరావు, రాజ్యం. ●


మూగప్రేమ

బ్రతుకు తెరువుకోసం మేజర్ వాసుదేవరావు గారింట ఆయాగా చేరుతుంది అనాథ యువతి కమల. మేజర్‌పిల్లల సంరక్షణ చూస్తూ...ఆ యింట్లోనే తన నివాసం ఏర్పరచుకుంటుందామె. కాలేజీలో చదువుకుంటున్న వాసుదేవరావు తమ్ముడు మురళి అందగాడు, తెలివైనవాడు—అతని చురుకుదనం, తెలివితేటలు, చిలిపిచేష్టలు కమలను ఆకర్షించి— ప్రేమిస్తుంది.

మురళి తన కాలేజిమేట్ రాధను ప్రేమిస్తాడు. రాధకూడా అతన్ని ప్రేమిస్తుంది. ఈ సంగతి కమలకి తెలీదు. ఒకరోజు మేజర్ వాసుదేవరావు — కమలలోని కవితాస్రవంతిని బహిరంగ పరుస్తాడు అందరి ముందూ...కవిత వారపత్రికలో ఆమె తొలి కవిత ప్రచురింపబడి—చక్కని రచయిత్రిగా గుర్తింపబడుతుంది కమల.

కమల, రాధ ప్రాణ స్నేహితురాళ్ళు. ఒక వూరిలోనే ఉంటున్నారిద్దరూ తరచూ కలుసుకుంటున్నారు. ఒకరోజు రాధ—కమలను చూడటానికి వచ్చి అది తాను ప్రేమించిన మురళి ఇల్లని తెలుసుకుంటుంది. మురళే తన ప్రియుడని రాధ తెలుపుతుంది. కమల కృంగిపోతుంది. మురళిని తాను ప్రేమిస్తున్న విషయాన్ని రాధకి తెలియకుండా పెల్లుబుకుతున్న దుఃఖాన్ని దిగమింగుకొని స్నేహితురాల్ని ఆశీర్వదిస్తుంది. రాధ, మురళిల పెళ్ళి జరుగుతుంది.

'కవిత' పత్రిక సంపాదకురాలు — తన పత్రిక్కి ఏదేనా సీరియల్ కథ రాసివ్వమని ఒత్తిడి చేస్తుంది కమలని. ఆమె తన కథనే 'ఎండమావులు' పేరుతో సీరియల్ కథ రాయటం ఆరంభించింది. ఆ కథలోని 'సరోజ' పాత్ర వ్యక్తిత్వం, ముమ్మూర్తులా 'కమల'నే పోలివున్నదని గ్రహిస్తుంది రాధ. తమ మధ్య జరిగిన సంఘటనలు ఆ నవలలో పొందుపరుచబడి ఉండటంకూడా గ్రహించిందామె. 'ఎండమావులు' సీరియల్ కథ ద్వారా కమల హృదయాన్ని తెలుసుకున్న రాధ ఏంచేస్తుంది? ప్రేమించి గాయపడ్డ కమల ఏమవుతుంది? మురళి ఆమె ప్రేమన్నీ, త్యాగాన్ని తెలుసుకో గలిగాడా?



డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ చిత్రానికి కథానాయకుడు రామారావును అభినందిస్తున్న నిర్మాత డి. వి. ఎస్. రాజు

చిత్రసమీక్ష

కరుణరస ప్రధానమైన ఈ 'మూగ ప్రేమ'లో కమలగా వాణిశ్రీ, ఆమె ప్రేమించిన యువకుడు సురేష్‌గా శోభన్‌బాబు, అతన్ని ప్రేమించి పెళ్ళాడిన వనితగా విజయలలిత, మేజర్ వాసుదేవరావుగా ప్రభాకర రెడ్డి, నారాయణగా చలం నటించారు.

ఆచార్య ఆత్రేయ సంభాషణలు, జి. కె. రాము ఛాయాగ్రహణం, చక్రవర్తి సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి కళాదర్శకుడు: రాజేంద్రకుమార్, కూర్పు లంకిరెడ్డి, దర్శకుడు జి రామినీడు, నిర్మాత ఎస్. ఎస్. ఫిఫ్. లక్ష్మీ ఫిలింస్‌ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 6 న విడుదలయింది.

మోహన్‌కుమార్ ●

సినిమా

కలర్‌లో క్రయిమ్ నిర్మాణం

✸ '443543'కి డయల్ చేసాను. 'ఎవరు ఎవరు కావాలి?' అని ఒక కంఠం ప్రశ్నించింది. సాంబశివరావుగారున్నారా? అని అడిగాను. 'నేనే' అని రిప్లయ్ వచ్చింది. 'మీ పాటను ఒకసారి వినిసిస్తారా?' అని అడగడమే తరువాయి 'హో ... అలాగే' అని చెప్పారు. సి. అయి. టి కాలనీకి వెళ్ళాను.

నందమూరి సాంబశివరావు రికార్డరును ఆన్ చేసారు.

'హో మై లౌలీ డార్లింగ్
లెట్‌మీ టెల్ యు సమ్‌థింగ్'

అంటూ బాలసుబ్రహ్మణ్యం పాడాడు. అవే పల్లవిని సుశీల ఆలాపించింది. చరణాలన్నీ విన్నాను. ట్యూను బహు పసందుగా వుంది. దాశరధి సాహిత్యానికి, చలపతిరావు సంగీతం సమవుజ్జీ అనిపించింది. 'షూటింగు ఎప్పట్నుండి' అని అడిగాను. ఏప్రిల్ 1 నుండి 4 వరకు వుంటుంది. ఈ డ్యూయెట్ ఊటీలో పిక్చరైజు చెయ్యబడుతుంది. ఎవరి మీద అని ప్రశ్నించాను. శోభన్‌బాబు — చంద్రకళపైనే అన్నారు నిర్మాత. 'కలర్‌పై మోజు పడ్డారా' అన్నాను. 'చాలా క్రయిమ్ చిత్రాలు నిర్మాణంలో వున్నాయిగా అందుకే కాస్త నావల్టీ వుంటుందేమోనని కలర్‌ను టేకప్ చేసాను', అని చెప్పారు. చిత్రకళా ఫిలిమ్స్ బ్యానర్‌లో నిర్మితమయ్యే ఈ 'కలర్ క్రయిమ్'కు ఆర్. కె. ధర్మరాజు కథకుడు; మహారథి మాటల సారధి. ఛాయను వెంకటరత్నం, సంగీతాన్ని చలపతిరావు నిర్వహిస్తున్న ఈ చిత్రానికి నందమూరి రమేష్ దర్శకుడు. చిత్రంలోని ముఖ్య భూమికలను శోభన్, గుమ్మడి, సత్యనారాయణ, రాజబాబు, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, చంద్రకళ, విజయలలిత ధరిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఆంధ్రాలో జయలక్ష్మి పిక్చర్స్ విడుదల చేస్తారని నిర్మాత సాంబశివరావు వివరించారు.


అదృష్టజాతకుడు ఎన్. టి. ఆర్.

సి.అయి. టినుండి ప్రసాద్ స్టుడియోకి వెళ్ళాను ప్రసాద్ స్టుడియోలోని మూడవ ఫ్లోర్‌లోనికి అడుగెట్టాను. ఎన్. టి. ఆర్. పాడడాన్ని విన్నాను.

'ఎవ రనుకున్నావ్
నన్నే మనుకున్నావ్'

అంటూ వాణిశ్రీకి, రామారావు తన గుణ విశేషాలను వివరించారు. ఈ పాటను కొసరాజు వ్రాసారు. చలపతిరావు అధ్వర్యంలో ఘంటసాల పాడారు. ఈ పాటగాక మరి కొన్ని ముఖ్య సన్నివేశాలను దర్శకుడు హేమాంబరధరరావు చిత్రీకరించారు.

సుభాషిణీ ఆర్ట్సు పిక్చర్స్ నిర్మిస్తున్న సాంఘికానికి 'అదృష్ట జాతకుడు' అని పేరు పెట్టారు. బాలమురుగన్ కథకు, మద్దిపట్ల సూరి + ఆదుర్తి నరసింహమూర్తి



లక్ష్మీపూర్ణా ఫిలిమ్స్ ప్రారంభం సందర్భంలో తీసిన ఫోటో. ఛాయకులు హీరో నాగేశ్వరరావుతో పాటు శ్రీయుతులు పి. పుల్లయ్య, దుగ్గిరాల పార్థసారథి, నార్ల వెంకటేశ్వరరావు ఉన్నారు.


తప్పక
చూడండి!
మెర్క్యురి సినీ ప్రొడక్షన్స్.
ఆనంద
నిలయం
స్క్రీన్‌ప్లే దర్శకత్వం.
బి.యస్.నారాయణ
నిర్మాతలు:
జి.వెంకటరత్నం..
సి.హెచ్.ఎల్.ఎన్.రావు
సంగీతం
పెండ్యాల
ఆంధ్ర: మోహన్ ఫిలిమ్స్



ఉయ్యాలలో పాపాయి ఉందనుకుంటున్నా రా? 'అమాయకురాలు'లో శారద, నాగేశ్వరరావు, నాగభూషణం, సూర్యకాంతం

సంభాషణలను సమకూర్చారు. ప్రధానపాత్ర లను ఎన్టీ రామారావు, వాణిశ్రీ, నాగభూషణం, రాధాకుమారి, పద్మనాభం, రమాప్రభ, ధూళిపాళ, సుమ, మిక్కిలినేని, రావి కొండలరావు అండ్ రామకృష్ణ పోషించే ఈ చిత్రానికి శేఖర్‌సింగ్ ఛాయను, చలపతిరావు సంగీతాన్ని, బి. ఎన్. క్రిష్ణ శిల్పాన్ని, మహేంద్ర నిర్మాణ నిర్వహణను చేపట్టారు.

పెళ్లిలో ప్రమాదం

ప్రసాద్‌లోని రెండవఫ్లోర్‌కు వెళ్లాను.

సినిమా

అది ఒక పెద్ద భవంతి. అక్కడ చంద్రకళను చూసాను. ఆమె పచ్చరంగు బనారస్ చీరె+అదేరంగు జాకెట్టుధరించి వుంది. ఆమెమెడలో మల్లెపూలహారం కనిపించింది. ఏమిటండీ విశేషం అని సెట్టులో కూర్చునివున్న విర్మాత సీతారామరాజును అడిగాను. ఇవాళ చంద్రకళకు పెండ్లి, అందుకే ఆమె అలా ముస్తాబయింది అని చెప్పారు. మేము మాట్లాడుతున్నప్పుడు ఒక పెద్ద చప్పుడు వినిపించింది. ఎటుబిప్పి అని చూచాను. ఇంకేముంది. బేబీ బ్రహ్మజీ మేడమీద నుండి క్రింద పడింది. ఒళ్లంతా రక్తం కారింది. ఈ దృశ్యాన్ని చంద్రకళ చూచింది. పెండ్లి పందిరికి వెళ్లలేక, బ్రహ్మజీని తన వొడిలోనికి తీసుకుంది. బ్రహ్మజీ వెక్కివెక్కి ఏడుస్తూ 'అక్కా నేను నిజంగా దరిద్రుడ్ని. నా కోసం బావను వదులుకోకు. నువ్వు వెళ్లు అక్కా' అని చెప్పింది. చంద్రకళ కళ్లంట నీళ్లు తిరిగాయి. 'నేను వెళ్లను, నిన్ను విడచి వెళ్లలేను' అంటూ బ్రహ్మజీని తన హృదయానికి హత్తుకుంది. బయట నుండి 'అమ్మా—రామ్మా' జీవితం ఒక ఎడ తెగని పోరాటం లాంటిదమ్మా. కొన్ని పొరపాట్లు జరుగుతూ వుంటాయి. అందుకని మన కర్తవ్యాన్ని మరచిపోకూడదమ్మా' అని చంద్రకళను వోదార్చి తన వెంటబెట్టుకుని వెళ్లాడు గుమ్మడి. 'కట్' అన్నారు దర్శకుడు సి. ఎస్. రావ్. ఈ కరుణరస ప్రధానమయిన సన్నివేశం సాగర్ ఫిలింస్‌వారి 'బాలక్' చిత్రంలో కనిపిస్తుంది.

వాణిశ్రీ నేర్పిన గుణపాఠం

నటి సూర్యకాంతం దండిమెట్టు గ్రామంలో పుట్టి పెరిగింది. అక్కడ ఆమె కొంత పొలాన్ని కూడా కొన్నది. కొంత కాలం గ్రామంలో వుండి, పట్నవాసానికి వెళ్లింది సూర్యకాంతం. నాగరిక జీవితానికి అలవాటు పడ్డ ఆమెకు గ్రామజీవితం పై అసహ్యం పుట్టింది.

ఒకరోజు దండిమెట్టు గ్రామానికి వచ్చింది. తన పొలాలకు కారులో బయల్దేరింది. సగందూరం పోయేసరికి, కారు ఆగిపోయింది. పాపం — అర్ధాంతరంగా నిలబడి దిక్కులు చూస్తూ వున్న సమయంలో వాణిశ్రీ పరుగెడుతూ వచ్చింది. సూర్యకాంతం వంక చూచి—

'అమ్మమ్మో—అత్తమ్మో
ఇక్కడే పుట్టిన సంగతి
అప్పుడే మరవద్దమ్మో,
అంత మిడిసిపాటొద్దమ్మో'

అని ఎగతాళి చేసింది. సూర్యకాంతం ఓక్కముఖం వేసింది. 'కట్' అన్న శబ్దం వినిపించింది. ఈ దృశ్యం నందినీ ఫిలింస్ వారి 'అత్తలూ—కోడళ్లు' చిత్రంలో

సినిమా డైరీ

● మభాషిణి ఆర్ట్ పిక్చర్స్ 'అదృష్టజాతకుడు' షూటింగు ప్రసాద్ స్టుడియోలో మార్చి 10 నుండి 15 వరకు జరిగింది. ఎన్. టి. రామారావు, వాణిశ్రీ, రామకృష్ణ, ధూళిపాళ, సుమ, మిక్కిలినేని పాల్గొన్న దృశ్యాలను కె. హేమాంబరధరరావు చిత్రీకరించారు

● సాగర్ ఫిలింస్ షూటింగు ప్రసాద్‌లో మార్చి 8 నుండి 15 వరకు జరిగింది సి. ఎస్. రావ్ దర్శకత్వంలో గుమ్మడి, చంద్రకళ, ఎన్వరలక్ష్మి, బ్రహ్మజీ, అల్లురామలింగయ్య, ఛాయాదేవి నటించారు.

● అమృతా ఫిలిమ్స్‌వారి చిత్రానికి 'చెల్లెలికాపురం' అనిపేరు పెట్టారు. ఈ చిత్రానికి కె. విశ్వనాథ దర్శకుడు.

● మాడరన్ థియేటర్సు వారి చిత్రానికి 'మా అన్నయ్య' అని పేరు పెట్టారు. ఈ చిత్రానికి జి. వి. ఆర్. శేషగిరిరావు దర్శకుడు.

● విశ్వజ్యోతి పిక్చర్స్‌వారి రెండవపాటరికార్డింగు మార్చి13న విజయాగార్డెన్స్‌లో జరిగింది. పెండ్యాల సారధ్యంలో సశీల, ఘంటసాల పాడారు.

● ప్రముఖ హిందీ నిర్మాత కె ఆసిఫ్ మార్చి 9న గుండెఆగి చనిపోయారు.

కనిపిస్తుంది. పి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో తయారయ్యే యీ చిత్రానికి పినిశెట్టి రచయిత; మహదేవన్ సంగీత సారధి; వి. ఎస్. ఆర్. స్వామి ఛాయా గ్రాహకుడు. కె సుబ్బిరెడ్డి, నారాయణ సుబ్బరాయులు, జె. రామసుబ్బయ్య నిర్మిస్తున్న యీ చిత్రానికి పి. వి. రమణయ్య నిర్మాణ నిర్వహణను, బ్రహ్మానందరావు సహాయ దర్శకత్వాన్ని గమనిస్తున్నారు.

అమాయకురాలు

ఇది అన్నపూర్ణ ఆర్ట్ పిక్చర్స్ నిర్మి

సినిమా

స్తున్న చిత్రం. కాసు కోసమే గాక కళ కోసం కూడా చిత్రాలను నిర్మించే వాళ్ళలో దుక్కిపాటి మధుసూదనరావు ఒకరు చక్కటి ఫ్యామిలీ సబ్జెక్టును ప్రేక్షకుల కేస్టు కనుగుణంగా మలచగల ప్రజ్ఞ మధుసూదనరావుగారికి వుంది. స్క్రీన్‌ప్లేను తయ్యారు చెయ్యడంలో నయితేనేమి, పాత్రల ఎన్నికలో నయితేనేమి, నీటుగా చిత్రాన్ని నిర్మించడంలో నయితేనేమి, సిద్ధహస్తులు శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు అని చెప్పక తప్పదు. వీరి చిత్రాల్లో మచ్చుకయినా కనిపించదు అసభ్యత—అదే వీరిలోని ప్రత్యేకత. ఇప్పుడు నిర్మించబడే 'అమాయకురాలు' చిత్రం ప్రతివారి మెప్పును బడిసే కథాంశం గొనియున్నది. పినిశెట్టి కథ, మాటలు సమకూర్చిన యీ సామాజిక చిత్రానికి రాజేశ్వరరావు సంగీతాన్ని, సెల్వరాజు ఛాయాగ్రహణాన్ని, జి.వి. సుబ్బారావు శిల్పాన్ని, ఆర్. శ్రీనివాసరావు సహాయ దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. బాక్సాఫీస్ దర్శకుడుగా వినుతికెక్కిన వి. మధుసూదనరావు సారథ్యంలో ముస్తాబవుతున్న 'అమాయకురాలు' చిత్రంలోని ప్రధానపాత్రలను నాగేశ్వరరావు, నాగభూషణం, గుమ్మడి, రాజబాబు, అల్లు రామలింగయ్య, రావికొండలరావు, భానూప్రకాష్, రమణమూర్తి, చంద్రమోహన్, శారద, కాంచన, సూర్యకాంతం, రమాప్రభ, జయకుమారి పోషిస్తున్నారు.

బొమ్మా - బొరుసా

గోపాలపురం జమిందారిణి పర్వతమ్మ తన చిన్న అల్లుడు శేఖరానికి పెళ్ళి చేయాలని నిశ్చయించుకుని, పెళ్ళికొడుకు చూపులకు రాకపోయినా, పెద్దల్లుడైన సుందరాన్ని, జట్కాబండి తోలే చంద్రాన్ని వెంటబెట్టుకుని పెళ్ళిచూపులకు వస్తుంది.

పర్వతమ్మ వచ్చి పెళ్ళికూతురు శాంతను చూస్తుంది. పిల్ల నచ్చుతుంది. పర్వతమ్మతో వచ్చిన సుందరమే పెళ్ళికొడుకు అని శాంత అనుకుంటుంది. సుందరానికి అర్ధాంగి కావడానికి శాంత ఒప్పుకుంటుంది. ఈ విషయంలో సుందరం కూడా తబ్బిబ్బుపడతాడు. సుందరానికే శాంతనిచ్చి పెండ్లి చేయిస్తే పర్వతమ్మ గర్వం అణుగుతుందని యెంచిన చంద్రం చాకచక్యంగా సుందరం వున్న గదిలోకి శాంతను పంపిస్తాడు.

శాంత సుందరాన్ని సమీపించింది. 'మీకు నేను నచ్చానా' అని ప్రశ్నించింది. 'నచ్చారు నచ్చకేం' అని సుందరం అంటాడు. 'ఒక వేళ మీకు కట్నాలు, కానుకలు కావలసివస్తే, మేము అవేం యిచ్చుకోలేము. మిమ్మల్ని నేను ప్రేమించాను మీరు నన్ను స్వీకరించండి' అంటూ ప్రాధేయపడుతుంది శాంత. ఏమి చెప్పాలో తెలియక తలూపుతాడు సుందరం. తను వేసిన ప్లాను పారినందుకు ఎగిరి గంతేసాడు చంద్రం జరిగినదేమిటో తెలుసుకోక పర్వతమ్మ ముహూర్తం పెట్టేస్తుంది. 'వెళ్లొస్తానమ్మా' అని జట్కాబండి ఎక్కింది పర్వతమ్మ. 'కట్' అన్నారు దర్శకుడు బాలచందర్. ఈ రసవత్తరమయిన సన్నివేశం ఎ. వి. ఎం. అండ్ అరుళ్‌నాధి 'బొమ్మా—బొరుసా' చిత్రంలో కనిపిస్తుంది. పర్వతమ్మగా

మీకు తెలుసా?

హిందీనటుడు రాజకపూర్ డిసెంబర్ 14 న పుట్టారు. తమ పుట్టిన రోజును తమ బంధువుల, స్నేహితుల సమక్షంలో వైభవంగా జరుపుకోవడం ఆయనకు అలవాటు. ఆరోజు కొత్త చిత్రానికి పూజచేస్తారు కూడా.

హాలివుడ్ నటి ఎలిజబత్ టైలర్ త్వరలోనే అవ్వ కాబోతూంది.

దిలీప్‌కుమార్ మున్ముందు సీరియస్ రోల్సును ధరిస్తారట. ట్రాజడీ కింగ్ బిరుదు నందుకున్న దిలీప్ యికపై 'సీరియస్ ఎంపరర్' బిరుదాన్ని పొందే ప్రయత్నాల్లో వున్నట్టు తెలుస్తూంది.

హాలివుడ్ నటుడు టోనీ కర్టిస్ సిగరెట్టు త్రాగడంవల్ల క్యాన్సర్ వ్యాధి వస్తుందని ఒకప్పుడు ప్రచారచిత్రం తీసారు. ఇప్పుడు ఆయన చెయిన్‌స్మోకర్ అయ్యారు.

నటి రమాప్రభకు మేఖల అని మరొక పేరువుంది. తమిళచిత్రాల్లో మేఖల పేరుతో రమాప్రభ నటించేదట.



"అందరికీ మొనగాడు"లో కృష్ణ, భారతి

విస్సారలక్ష్మి, సుందరరంగా రామకృష్ణ, చంద్రంగా చలం, శాంతగా స్నేహప్రభ నటించారు. వీరుగాక చంద్రమోహన్, శోభాప్రభ, అల్లు రామలింగయ్య, రాజబాబు, ముక్కామల, మంజుల, వెన్నిరఆడై నిర్మల, అన్నపూర్ణ ముఖ్యభూమికల్లో కనిపిస్తారు. రచన భమిడిపాటి రాధాకృష్ణ, సంగీతం గోవర్ధనం, ఛాయ బాలకృష్ణన్, దర్శకత్వం కె. బాలచందర్ నిర్వహిస్తున్న ఈ చిత్రం 'పూవా–తలయా' పేరిట తమిళంలో విజయఢంకా మ్రోగించింది.

రైతుబిడ్డ ఎన్టీ-ఆర్

చెంగల్పట్టుకు 15 మైళ్లదూరంలో వున్న 'వెడన్‌తాంగళ్' గ్రామంలోని పచ్చపైర్లలో లక్ష్మీకళాచిత్రవారి 'రైతుబిడ్డ' షూటింగు జరిగింది. కొసరాజు వ్రాసి, ఘంటసాల ఆలాపించిన—

'దేముడు సృష్టించాడు లోకాలు
మనిషే కల్పించాడు తేడాలు'

అంటూ రైతుబిడ్డ పాత్రధారి రామారావు ఆనందోద్రేకంతో పొలం దున్నుతూ పాడిన పాటను దర్శకుడు బి. ఏ. సుబ్బారావు చిత్రీకరించారు. చక్కని పల్లెసీమల ప్రకృతి రామణీయకతతో వుట్టిపడే పరిసరాల్లో, పల్లెజీవుల కష్టసుఖాలను బి. ఏ. సుబ్బారావు ప్రేక్షక జనరంజకంగా చిత్రీకరించారు. మేడా వెంకటరమణమూర్తి నిర్వహణలో నిర్మితమవుతున్న 'రైతు బిడ్డ' చిత్రానికి పినిశెట్టి మాటలను, ఎస్. హనుమంతరావు బాణీలను, జె. సత్యనారాయణ ఛాయను, మార్తాండ్ కూర్పును, వాలి శిల్పాన్ని నిర్వహిస్తున్నారు. కోట వెంకటరామయ్య నిర్మించే యీ చిత్రంలోని ప్రధాన భూమికలను రామారావు, వాణిశ్రీ, జగ్గయ్య, అనూరాధ, రాజనాల, సత్యనారాయణ, రాజబాబు, ప్రసన్నరాణి, అల్లురామలింగయ్య, ఛాయాదేవి, శాంతకుమారి ధరిస్తున్నారు.

రివాల్వర్ రాణిగా విజయలలిత

అనగనగా ముగ్గురు అన్నదమ్ములు నాగు, జగ్గు, శేషు వాళ్లపేర్లు. కడుపునిండా తినడం, మదమెక్కి పోట్లాడడం ముగ్గురికీ నిత్యకృత్యమై కూర్చుంది. దుర్మార్గంగా, అన్యాయంగా పరులసొమ్ము దోచుకోడం వీళ్లకు సరదా. ఈ ముగ్గురు మూర్ఖులకు ఒక బావ వున్నాడు. పేరు విక్రమ్. ఆకారంలో, చేష్టల్లో భయంకరత్వం గోచరిస్తుంది.

గుట్టుగా, గౌరవంగా కాలం గడుపుతూ తన ఒకగా నొక్క తమ్ముడ్ని కంటికి రెప్పలా కాపాడుతూ వుంటుంది రాణి అనే పేదపిల్ల. ఆమె యవ్వనపు పొంగులను ఈ దుష్టత్రయం బలిగొన్నారు. తన అక్కయ్యను కాపాడేందుకు తమ్ముడు చిన్నా కాలి సత్తాలతో ఢీకొన్నాడు. వారి ధాటికి ఆగలేక, క్రింద పడ్డాడు. కర్రలతో చిన్నోడ్ని బాది పారిపోయారు. ఆ భీకర దృశ్యాన్ని రాణి కళ్లారా చూసింది. ఆమె పగపట్టిన త్రాచుపాములా బుసకొట్టింది. కక్ష తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేసింది. కన్నెపడుచురాణి, రివాల్వర్‌రాణిగా మారింది. ఆమె పగ సాధించగలిగిందా? సమాధానానికి రవిచిత్రవారి 'రివాల్వర్‌రాణి' చూడండి.



"అత్తలూ కోడళ్ళు"లో సూర్యాకాంతకేవికి, వాణిశ్రీపై ఎందుకంత ఆగ్రహం కలిగిందో!



'సాక్షి' నాటక కళాపరిషత్తు శ్రీ అక్కినేని నాగేశ్వరరావును సన్మానించిన సందర్భంలో ఉపన్యసిస్తున్న అక్కినేని నాగేశ్వరరావు

ముగ్గురు అన్నదమ్ములుగా రామదాసు, రావు గోపాలరావు, జగ్గారావు, చిన్నోడుగా చంద్ర మోహన్, రివాల్వర్‌రాణిగా విజయలలిత, విక్రమ్‌గా సత్యనారాయణ నటిస్తున్న ఈ చిత్రానికి కె. వి. ఎస్. కుటుంబరావు దర్శకత్వాన్ని, దేవరాజు ఛాయను, సత్యం సంగీతాన్ని నిర్వహిస్తున్నారు. నిర్మాత వై. వి. రావ్.


అబాట్స్ బరీలో రెండు పెళ్ళిళ్లు

ఎవ్.వి.ఎస్. ఫిలివ్స్ అధినేత మిద్దె జగన్నాధరావు 'అబాట్స్‌బరీ'లో మార్చి 13 న

సినిమా

తన కుమారుని పెండ్లిని, కుమార్తె పెండ్లిని వైభవంగా జరిపారు.

చి॥ రామచంద్రకుమార్‌కు సౌ॥ వెంకటలక్ష్మీదేవికి, సౌ॥ సంధ్యాకుమారికి చి॥ మనోహరబాబుకు పదివేలమంది సమక్షంలో అత్యంత వైభవంగా వివాహం జరిగింది. ప్రముఖ నటుడు ఎన్టీ రామారావు అతిధు లందరికీ స్వాగతం పలికారు. వెండితెర అతిరధ మహారధులు, పారిశ్రామిక ప్రముఖులు, పలువురు పెద్దలు వివాహానికి వచ్చి రెండు జంటలపై అక్షింతలు చల్లారు.




శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలలో సంగీతపు పోటీలలో పద్మావతి కాలేజి తరఫున పాల్గొని శ్రీమతి సీతా చంద్రమౌళి రెడ్డిమంచి మొదటి బహుమతి పొందుతున్న కుమారి ఆర్. బి. శోభారాణి

ముహూర్తం రాత్రి 10—11 మధ్య జరిగింది. విందు భోజనాలయిన తర్వాత 'వెన్నెలఆడై' విశ్వలడామ్స్ కన్నుల పండుగా చేసింది. —శ్రీనివాస్

అవీ.. ఇవీ :

'కళారాధన' నృత్యప్రదర్శనలు

ఈనెల 7వ తేదీన స్థానిక సౌందర్యమహల్‌లో కళారాధన వెరైటీ డాన్స్ పార్టీ (మద్రాసు—17) వారు వివిధ రకాలయిన సుమారు 25 నృత్యాల్ని అయిదుగురు డాన్సర్స్‌తో మూడు గంటలసేపు ప్రదర్శించారు.



కుమారి సురేఖ

కుమారి పద్మిని కూచిపూడి నృత్యాలను కడు నేర్పుతో చేసింది. బాలగోపాల తరంగం (పళ్లెంమీద నృత్యం)లో ఈ చిరంజీవి ప్రావీణ్యం ద్యోతకం అవుతుంది. కుమారి విజయలక్ష్మి జానపద నృత్యాలను, కుమారి నాగశ్రీ, కుమారి నిరుపమ కొన్ని సినిమా పాటలకు, పాశ్చాత్య నృత్యాలు, కేబరే ముస్తాగు వాటిని అభినయించారు. నాగసురేఖ జిప్సీ, జానపద నృత్యాలను చక్కగా చేసింది.

వైవిధ్యం కలిగిన ఇన్ని నృత్య ప్రదర్శనలను ఒకేసారి ప్రదర్శించటం బహుశా నాకు తెలిసినంత వరకూ ఇదే మొదటిసారి! ఈ నృత్య ప్రదర్శనలకు శ్రీ కొడాలి బాబూరావు సంగీత సారథ్యం వహించారు.

—మోహన్‌కుమార్

పుస్తకాలు

వెన్నెల్లో ఆడపిల్ల / రైలు తప్పిపోయింది

రచన : గొల్లపూడి మారుతీరావు. పుటలు : పాకెట్ సైజు 150 వెల : రెండు రూపాయలు.

పైపాటు

రచన కృష్ణ. పుటలు : పాకెట్ సైజు 171 వెల : రెండు రూపాయలు ప్రతులకు : ఎం. శేషాచలం అండ్ కో, మచిలీపట్నం, మద్రాసు, సికిందరాబాదు.

ఈ రెండు నవలలోను మొదటిది మధ్యతరగతి జీవితానికి సంబంధించిన కథమీద ఆధారపడింది. చంద్రుడు — అంటే రామచంద్రుడొక సామాన్య జీవి. అంటే చిన్న గుమాస్తా గిరీ చలాయిస్తూ కాలక్షేపం చేస్తుంటాడు. అతనికి చిన్నతనంలోనే వలజ అన్న ధనవంతుల అమ్మాయితో జోస్తీ కలుస్తుంది. ఆతరవాత [illegible] నలభై ఏళ్ళు పైబడ్డాక, ఆ అమ్మాయి అకస్మాత్తుగా ఒకనాడు రైల్వే ప్లాట్‌ఫారం మీద తారసపడుతుంది. వలజ కోసం చంద్రుడిలో తిరిగి రెపరెప ప్రారంభమవుతుంది. అంతకుమునుపే అతని భార్య అవిటిదిగా తయారయ్యింది. వలజ కూడా చంద్రుడంటే కొంత ఆప్యాయత చూపించకపోలేదు. కాని తిరిగి ఆమె అతనికి దక్కకుండా దూరంగా తొలగిపోతుంది. చంద్రుడికి మళ్ళీ రైలు తప్పిపోయిందని తీరని నిస్పృహ కలుగుతుంది. జీవితంలో ఇంకా ఒక అమ్మాయిని తాను చూడడం జరిగింది. కాని మొత్తంమీద ఈ నవలలో కథ అంతా ఇంతే.

ఈ రచనలో మధ్యతరగతి మనుష్యుల మనస్తత్త్వ పరిశీలన, చిత్రణ కనిపిస్తాయి. కాని అవి అంతగా నిశితంగా లేవు. పై ధోరణులు మాత్రమే ప్రత్యక్షమవుతాయి. ఈ నవలలో ఉన్న సుగుణం ఒక్కటే. ఇది మొదలు పెడితే కొనదాకా కులాసాగా చదివిస్తుంది.

రెండవ నవల పైపాటు కొత్త పరిస్థితులలో తెలంగాణా గ్రామీణుల జీవితానికి సంబంధించిన రచన. ఆ ప్రాంతం పల్లె ప్రజలలో పంచాయితీ ఎన్నికల రాజకీయాలు, ఆ రాజకీయాలవల్ల చెలరేగే తగాదాలు, మొదలయినవన్నీ చాలా సహజంగా చిత్రించారు రచయిత. ఇంకా ఈ నవలలో గజ్జెలుకు మేనమామకుమార్తె మువ్వలు మీద మక్కువ కలుగుతుంది. ఆమె కూడా తన మేన బావనే వివాహమాడాలని ఉవ్విళ్లూరుతుంది. కాని తల్లి మొండి పట్టుదల వల్ల సైదులు అన్న ఇంకొక వ్యక్తిని వివాహం చేసుకుంటుంది. గజ్జెలు కూడా చిట్టచివరికి మరనాగళ్ల మెకానిక్ రామనాథం కుమార్తె సీతను పెళ్లి చేసుకుంటాడు. ఆ సూచనతో నవల ముగిసిపోతుంది.

తెలంగాణా గ్రామీణ ప్రజ బాస, వారి ఆచార వ్యవహారాలు మొదలయినవన్నీ రచయిత చాలా ఆత్మీయంగా స్వభావ సరళంగా రూపొందించారీ రచనలో. ఈ నవల చదువుతూంటే మనం ఏదో తెలంగాణా మారుమూల పల్లెలో ప్రవేశించామన్న అనుభూతి కలుగుతుంది. కథాకథనంలో కాని ఆయా వ్యక్తుల చిత్రణలో కాని మన కెక్కడా కృత్రిమత్వంగాని, అసహజత్వంగాని స్ఫురించవు. పైపాటు ఎమెస్కోవారు ప్రచురించిన మంచి నవలల కోవలో చేరిన రచన.

— శాస్త్రి

నీలి : ఐదు పెద్ద కథలు

రచయిత పురాణ సుబ్రహ్మణ్యశర్మ. ప్రతులకు ఎం. శేషాచలం అండ్ కో, మచిలీపట్నం, మద్రాసు, సికిందరాబాదు. వెల : రెండు రూపాయలు.

కలకానిది

రచయిత పురాణం సుబ్రహ్మణ్యశర్మ ప్రతులకు : విజయ బుక్స్, మొగల్రాజపురం, విజయవాడ—2. వెల : మూడు రూపాయలు.

వెనక న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ పత్రిక నిర్వహించిన రెండవ ప్రపంచ కథానికల పోటీలో మొదటి సంపుటిలో మొదటి కథ 'నీలి'కి తెలుగు కథానికలలో మొదటి బహుమతి లభించింది. అప్పటినించి శ్రీ పురాణ సుబ్రహ్మణ్య శర్మగారు ఒక మంచి కథకులుగా స్థిరపడ్డారు.

ఈ సంపుటిలో మిగిలిన నాలుగు కథలు—కోతి, సంసారం, సీత జడ, ఇల్లు జాగ్రత్త— భారతి ప్రచురించింది. ఈ కథ లన్నిటిలోను శ్రీ శర్మగారి నిశితమయిన సాంఘిక దృక్పథం కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. ఈ సంపుటిలో 'కోతి' కూ నీలితో సరిపోల్చదగ్గదే. దీనిలో శాస్త్రి అన్న వ్యక్తి ఒక కోతిని చేరదీసి, తన మీద కోపగించి పుట్టింటికి వెళ్ళిన భార్య పేరు దానికి పెడతాడు. ఇటువంటి విచిత్ర వ్యక్తులు శ్రీ శర్మగారి కథలలో అక్కడక్కడ తారసపడుతూంటారు.

ఈ కథలన్నిటిలోను అచ్చమయిన మానవతా సానుభూతి వ్యక్తమవుతుంది. ఈ అయిదు కథల లోను చిట్టచివరిది తప్ప మిగిలినవన్నీ ఒక పుష్కరం క్రితం వ్రాసినవని శ్రీ శర్మగారు తెలియజేశారు. అయినా ఈ అయిదు కథలు శర్మగారి సాంఘిక దృక్పథానికే కాక, కథనశక్తికి కూడా చక్కని

ఈ మధ్యం రత ఎన్నికలో బొంబాయిలోని అగ్రతారలంతా కలసి కొత్త కాంగ్రెస్ విజయం కోసం విరివిగా ప్రచారం చేశారు. వీరంతా పేరు మోసిన ఆడ, మగ, తారలు. ఇందులో సగం మంది ఇన్‌కంటాక్సు సరిగా కట్టడం లేదని మనం అనేకసార్లు విన్నాం. మొన్నటివరకూ వింటూనే ఉన్నాం. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక మళ్లీ వారి పేర్లు ఇన్‌కంటాక్స్ చెల్లించని వారుగా మనం పేపర్లలో చూసినా ఆశ్చర్యపడక్కరలేదు.

సినిమా నటీనటులే కాదు. ప్రముఖ రాజకీయ నాయకులు [మంత్రులయిన వారు] కూడా పన్నులు ఎగవేస్తున్నారనేది వింటున్నాం. రాజకీయ నాయకులకి ప్రజలతో అనునిత్యం సంబంధాలుంటాయి గనుక వెలుగులోకి వచ్చినప్పుడల్లా కట్టేస్తూ, ఆతరువాత మళ్లీ మానేస్తూ ఉంటారని, సినిమా వాళ్ళయితే నెమ్మదిగా నిదానంగా ప్రభుత్వపు నోటీసు అందుకుని, మళ్లీ వాళ్ళూ ఒక నోటీసు తయారుచేసి పంపిస్తూ ఉంటారని యీ మధ్య ఒక మిత్రుడు జోక్ వేశాడు.

* * *

వైజయంతిమాల అయ్యంగార్ కుటుంబములో పుట్టింది. జనసంఘానికి చెందిన పంజాబీ వ్యక్తి డా బాలీని వివాహం చేసు

తారలా రాజకీయాలా!

కున్నది. ఈ మధ్య [illegible] ఒక మరాఠీ చిత్ర నిర్మాణానికి పూనుకున్నది. తాను దక్షిణాదికి చెందింది గనుక [illegible] ఏమంటే అభ్యంతరాలు [illegible] ఉండేందుకుగాను శివసేనని మంచి [illegible] శివసేన ఆమెను ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకుంది.

* * *

మొదట బ్రాహ్మణ వ్యతిరేక పక్షం అయిన శివసేన ఇప్పుడు ఆ వ్యతిరేకతను దక్షిణాదివారికి కూడా విస్తరించుకున్నది. మహారాష్ట్రలో శివసేనకు ఎంతో పలుకుబడి ప్రజల అండ ఉంది. అమకొన్ని వారందరూ ఉత్తర, దక్షిణ, బొంబాయిలో శివసేన బలపరచిన నవాల్ టాటా, శాంతిభాయ్ పటేల్, ఓడిపోవటం ద్వారా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోగలిగారు. చిత్రపట సభ పేరుతో బొంబాయి చలనచిత్ర రంగంలో ప్రవేశించిన శివసేనని చూసి భయపడి, తెచ్చి పెట్టుకున్న చిరునవ్వులు వెదజల్లుతూ మర్యాద చేస్తున్న వారందరికీ— ఇపుడు సంతోషాన్ని కలిగించగలదని కొందరంటున్నారు.

* * *

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు చెందిన నట ప్రముఖులు వచ్చే రాష్ట్ర శాసన సభ ఎన్నికలో కమ్యూనిస్టు [కుడి] తరఫున, కాంగ్రెస్ తరఫున పోటీ చేయగలరని తెలుస్తున్నది.

— మోహన్ కుమార్

పుస్తకాలు

తారాకాలు

'కలకావిది' అన్న కథల సంపుటిలో మొత్తం 7 కథలున్నాయి. వీటిలో చిట్టచివరి చ'ప్రాసే' మంచి కథ అయితే 'నీలి' సంపుటి కథలతో సరి పోలిస్తే ఈ సంపుటి కథలలో అంతటి బిగి కాని బిగికాని కనబడవు. నిజానికి ఈ సంపుటి కథలన్నిటిలోను వ్యథా మయ జీవితాలు కొన్ని అడుగడుగునా తారసపడుతూంటాయి. కాని కథలు చెప్పే తీరులోనే అంతగా చాకచక్యం కానరాదు.

కథ ఒక ఖండ కవిత వంటిదని, కవితలో లాగే కథలో కూడా ప్రతిసంఘటనకు, వాక్యానికి, పదానికి ప్రత్యేకంగా కథా లక్ష్యంతో సన్నిహితమయిన సమ్మేళన ఏర్పడాలని నేననుకుంటాను

ఈ దృష్టితో చూస్తే శర్మగారి కథా కథనంలో కొంత నిగ్రహము, సంక్షిప్తత అవసరమనిపిస్తుంది తీవ్రమయిన సాంఘిక దృక్పథంతో బాటు చిక్కని కథక శక్తి కూడా మేళవించినప్పుడే అది ఎన్నదగిన కథగా మూర్తీభవిస్తుంది

—శాస్త్రి

సాగర సంగమము

108 పేజీలు రూ. 2.

తీరని వెతలే తీయని గాథలు

80 పేజీలు రూ. 1.75.

జాహ్నవీ హైమవతులు

115 పేజీలు రూ. 2.50.

శ్రీమతి సి. ఆనందారామం రచనలు, ప్రచురణ. బాలసరస్వతీ బుక్ డిపో, కర్నూలు, మద్రాసు—1.

బావ ఇలాంటి పని చేస్తాడని కలలో కూడా అనుకోలేదు తాను ఒక పంచమ కులజను పెళ్ళి చేసుకుంటాట్ట — ఇలా పరిపరి విధాల పోయింది, మానస మనస్సు.

నిజానికి, ఆమె ప్రేమిస్తున్న సుధాకర్ మాత్రం పంచముడు కాదూ?— తెలియక ప్రేమలో పడింది, తెలిసి మూర్ఛపోయింది.

మానస పుట్టుపూర్వోత్తరాలు ఆమె పెంపుడు తల్లి అన్నపూర్ణమ్మకు తెలుసు. ఆ గాథ తెలుసుకున్నాక గాని మానస కుదుటపడలేదు తను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్న సుధాకర్‌ను పెళ్ళాడటానికి అంగీకరించింది— ఇది మానస సుధాకర్‌ల గాథ

దీనికితోడు— మానస బావ ధర్మారావు గాథ కలిసి, మనకీ సందేశాన్నిస్తున్నాయి కులతత్వాలు మంచు తెరల వంటివి ఒకనాడు ఇవి సంఘక్షేమానికి ఆవశ్యకమయినా, ఈనాటి వాతావరణంలో నానమాత్రావశిష్టాలే జీవన విధానాన్ని సాంఘిక వాతావరణానికి అనుగుణంగా ఉన్నతంగా మలచుకోవటం, భావనలో పలుకులో ప్రవర్తనలో సంకుచితత్వాన్ని విడిచిపెట్టడం, విశాల దృక్పథాన్ని అలవరచుకోవటం అవసరం.

ఈ నవలలో అన్నపూర్ణమ్మ పాత్ర చిత్రణ అద్భుతంగా ఉంది.

* * *

శ్రీమతి రంగనాయకమ్మ నవల రచయిత్రి పాఠకులకు లోగడ పరిచితమే ఇప్పుడు ఇంకో రచయిత్రిని మరొక బాణీలో పరిచయం చేస్తున్నారు శ్రీమతి ఆనందరామం.

ఆ రచయిత్రిలో నాయకుడు మోహన్ మానసికంగా ఎంత బలహీనుడో, ఈ రచయిత్రి కూడా అంత బలహీనురాలు.

రచయిత్రి కావటమే సరళ జీవితానికి సుఖం లేకుండా పోవటానికి కారణం. ఆమె అసూయతో అశాంతితో మగ్గిపోయింది. భర్త అయిన సుదర్శన్‌ను అర్థం చేసుకోలేక పోయింది. రావు విమర్శలను సహృదయంతో స్వీకరించ లేకపోయింది. భర్తని తప్పుగా అంచనా వేయటమే ఆమె కష్టాలకు ప్రారంభం.

రచనా వ్యాసంగంతో రచయిత్రుల మనస్సులు మరింత వికసించాలే గాని, సంకుచిత మవుతాయఏ? నిత్య జీవితానికీ ఈ నవలలో పాత్రల స్వభావానికీ ఎంతో వార కనబడుతుంది.

* * *

అప్పయ్యా!— నువ్విలా ప్రవర్తిస్తావని కలలో కూడా అనుకోలేదు. మనోరమకు నీ మీద ఎంత ప్రేమో, నువ్వామెను ఎంతగా ప్రేమించావో నాకు బాగా తెలుసు అలాంటప్పుడు నీరజ నెందుకు చేసుకుంటున్నావు?— ఎక్కువ కట్నం ఇస్తారని కదూ? కట్నం కోసం జీవితాన్ని మంట గలుపుకుంటావా?— అంతగా డబ్బుకోసం కొట్టుకు పోవానికి మనం లేనివాళ్ళమా?— ఇది రాజాకి చెల్లెలు రాసిన ఉత్తరం.

రాజా, మనోరమా ఒకరి నొకరు ప్రేమించుకున్నారు. అయితే, పెళ్ళి స్థిరపడింది రాజా నీరజలకి

ఇది జాహ్నవి చేసిన పని.

పుట్టడం జాహ్నవి కడుపున పుట్టినా, నీరజ పెద్దమ్మ హైమవతిదగ్గరే పెరిగింది. కాగా— మనోరమ మనస్సు గ్రహించ గలిగింది.

మన అమ్మలు చేసుకున్నట్టుగానే మనమూ ఒకడినే చేసుకుందామా? అనే నీరజ మాటలు ఎంతయినా సమంజసంగా వున్నాయి.

జాహ్నవి హైమవతులు కొంత అప్పచెల్లెళ్ళే అయినా, ఒక్కర్నే పెళ్ళాడినా, వాళ్ళ మధ్యని ఎన్నో అగాథాలు నీరజ మనోరమలు అక్కాచెల్లెళ్ళ పిల్లలయినా, ఒకళ్ళనొకళ్ళు సవ్యంగా అర్థం చేసుకున్నారు.

చెల్లెలు మనసూనీ రాజానీ ఒకటిగా కలపడంలో ఎంతో చాకచక్యం చూపింది, నీరజ. ఇదే ఆమె గొప్పదనం.

ఈ నవలలో హుందాగా నడిచిన పాత్ర హైమవతి. సంఘటనలు మటుకి అంత సహజంగా లేవు.

—శివకుమారి

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor; S. Sambhu Prasad.



రతి అఘున.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

